


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:69:- శుక్రవారం 24 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు21:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




మరో వందేళ్లయినా

# జంగల్‌రాజ్‌ను మర్చిపోరు

## బీహార్ బీజేపీ కార్యకర్తలతో ప్రధాని మోడీ



బిహార్‌అక్టోబర్ 23(మనసులో మాట)

ఆర్జేడీ 'జంగల్ రాజ్' (ఆటవిక పాలన)పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగఠ్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ (నేరస్థుల కూటమి)' అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించార

మిగతా 2

# స్పీకర్‌కు బుద్ధిలేదా..!

▶▶ తాగి వచ్చిన వ్యక్తిని అసెంబ్లీ లో ఎలా మాట్లాడనిచ్చారు..? ▶▶ చంద్రబాబు క్రెడిట్ చోరీలో పీక్ - పెర్ఫార్మెన్స్ లో వీక్ ▶▶ వైసీపీ ప్రభుత్వంలో వేసిన బీజమే డేటా సెంటర్ ▶▶ 2023లోనే డాటా సెంటర్‌కు శంకుస్థాపన చేశాం ▶▶ వ్యవస్థీకృత పద్ధతిలో నకిలీ మద్యం విక్రయాలు ▶▶ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అసెంబ్లీలోకి బాలకృష్ణ తాగి వచ్చి మాట్లాడారని.. తాగి వచ్చిన వ్యక్తిని అసెంబ్లీలోకి ఎలా అనుమతించారని వైఎస్ జగన్ నిలదీశారు. బాలకృష్ణ అలా మాట్లాడేందుకు అనుమతించినందుకు స్పీకర్‌కు బుద్ధి లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బాలకృష్ణ మానసిక స్థితి ఏంటో అక్కడే అర్థమవుతోందని.. అలా మాట్లాడినందుకు సైకలాజికల్ ఆరోగ్యం ఎలా ఉందో ఆయనే ప్రశ్నించుకోవాలని ఈ సందర్భంగా వైఎస్ జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు









## కూటమిలో

# అంతర్మథనం

▶▶ డిప్యూటి సిఎం ఒకలా.. డిప్యూటి స్పీకర్ మరోలా

▶▶ భీమవరం డిఎస్‌పిపై భిన్న స్వరాలు

▶▶ హెూంశాఖ కేంద్రబిందువు అవుతుందా..?

▶▶ జరుగుతోన్న పరిణామాలతో కూటమి నేతల్లో గుబులు

▶▶ బిజేపి, జనసేన, టిడిపి శ్రేణుల్లో కొరవడుతున్న సమన్వయం

▶▶ చాప కింద నీరులా విస్తరిస్తోన్న అసంతృప్తి

అమరావతి,అక్టోబర్ 23(మనసులో మాట)

కూటమి నేతల్లో సమన్వయం కొరవడుతోంది. ఒక అవునంటే..మరొకరు కాదంటున్నారు. ఇప్పటికీ హెూంశాఖను కేంద్రబిందువుగా చేసి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. తాజాగా భీమవరం డిఎస్పీపై వస్తున్న ఆరోపణలను సైతం పవన్ కళ్యాణ్ సీరియస్‌గా తీసుకున్నారు. సంబంధిత డీఎస్‌పిపై సమగ్రంగా విచారించి నివేదిక ఇవ్వాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఒక వైపు హెూంశాఖలో జరుగుతోన్న పరిణామాలపై చర్చ తీవ్రమైన నేపధ్యంలో డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మరో బాంబు పేల్చారు. భీమవరం డిఎస్‌పి జయసూర్య మంచివాడని కితాబు ఇచ్చారు. ఎవరో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కు రాంగ్ మెసేజ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఒక వైపు పవన్ కళ్యాణ్ డిఎస్‌పీ పై నివేదికలు కోరితే మరోకరు మంచివాడని కితాబు ఇవ్వటంతో ఇటు నేతలలో అటు కార్యకర్తలలో అయోమయం నెలకొంది. అంటే పవన్ కళ్యాణ్‌కు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు అబద్ధమన్నట్లు డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజు వ్యాఖ్యలు ఉన్నాయి. దీంతో జనసేన నేతల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. కూటమి ప్రభుత్వంలో బలంగా ఉన్నామన్న భరోసా కల్పించాలన్న భావనతో జనసేన అధిపతి ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో రఘురామ వ్యాఖ్యలను జనసేన తప్పుపడుతోంది. కాగా, రాష్ట్రంలో జరుగుతోన్న పరిణామాలను పరిశీలిస్తున్న రాజకీయ విశ్లేషకులలో కూటమికి బీటలు వారుతున్నాయా..? అన్న అనుమానం కలుగుతుంది. మరో 15 ఏళ్ళు కూటమి అధికారంలో ఉంటుందని చెపుతోన్న టిడిపి, జనసేన, బిజెపి నేతలకు జరుగతోన్న పరిణామాలు కూటమికి విఘాతం కలుతాయోమోనన్న భావన వ్యక్తమవుతోంది. ఇదిలావుండగా జనసేన నేతలకు ప్రభుత్వంలో పనులు సక్రమంగా కావడంలేదని వస్తున్న ఆరోపణలకు అధినేత ప్రత్యామ్నాయం చూపారు. నియోజవకర్గాలలో జనవాణి కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన వినతులను అధికారుల దగ్గరకు తీసుకెళ్ళి అవి పరిష్కారం అయ్యే విధంగా

మిగతా 2

# మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం అక్టోబర్ 23(మనసులో మాట) బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి ప్రవేశించి అక్కడి నేవీ అధికారులకు చిక్కిన విజయ నగరం జిల్లా భోగాపు రానికి చెందిన ఎనిమిది మంది మత్స్యకారులను క్షేమంగా స్వస్థలాలకు తీసుకొస్తామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌తో చర్చించినట్లు ఆయన చెప్పారు

# నేడు మరో అల్పపీడనం



▶▶ ఉత్తర తమిళనాడుపై ఉన్న అల్పపీడనం క్రమంగా బలహీనం

▶▶ రాయలసీమ, దక్షిణ కోస్తాలో విస్తారంగా వర్షాలు

▶▶ పకాశం, నెల్లూరు, తిరుపతి సహా పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు

▶▶ రేపు ఏర్పడనున్న కొత్త అల్పపీడనం మరింత బలపడే అవకాశం

▶▶ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచన

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక..

# ఎర్రవల్లిలో కేసీఆర్ కీలక సమావేశం

హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు ఈ ఎన్నిక ఒక పరీక్ష అని వ్యాఖ్య


ఈ ఫలితం జీహెచ్‌ఎంసీ ఎన్నికలపై ప్రభావం చూపుతుందని జోస్యం

2



కేశినేని, కొలికపూడి వ్యవహారంపై సీఎం చంద్రబాబు

# సీరియస్



అమరావతి,అక్టోబర్ 23(మనసులో మాట) విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు వ్యవహారాన్ని

మిగతా 2

## జనవరి నుంచి క్వాంటం కంప్యూటింగ్ సేవలు: సీఎం చంద్రబాబు

▶▶ యూఏఈ పర్యటనలో సీఎం చంద్రబాబు

▶▶ వరుస భేటీలతో ఫుల్ బిజీ

▶▶ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం

▶▶ ఏపీలో చాక్లెట్ పరిశ్రమ ఏర్పాటుపై అగ్తియా గ్రూపుకు సూచన

▶▶ విశాఖ పెట్టుబడుల సదస్సుకు రావాలని గల్ఫ్ వ్యాపారవేత్తలకు పిలుపు

▶▶ గ్రీన్ ఎనర్జీ, బ్యాటరీ స్టోరేజ్‌పై ప్రముఖ సంస్థలతో చర్చలు

అమరావతి అక్టోబర్ 23(మనసులో మాట) యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు అబుదాబీలో

మిగతా 2



గ్రామ పంచాయతీ టైం స్కేల్

## ఉద్యోగులకు జీతాల జీవో విడుదల

2 -అయిదేళ్లుగా ఎదురు చూపులు

నేరానికి

# శిక్ష మరణం !

**తునిలో కలకలం రేపిన నిందితుడి ఆత్మహత్య**
**పోక్సో కేసులో అరెస్టయిన టీడీపీ నేత నారాయణ రావు**
**మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు**
**తరలిస్తుండగా చెరువులో దూకి బలవన్మరణం !**



తుని అక్టోబర్ 23(మనసులో మాట)

పోక్సో కేసులో అరెస్టయిన టీడీపీ నేత కోర్టు ఎస్కార్ట్ లో ఉండగా అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నాడు. కాకినాడ జిల్లా తునిలో సంచలనం సృష్టించిన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు నారాయణ రావు ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. పోలీసుకు తెలిపిన సమాచారం మేరకు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు తీసుకెళ్తున్న నారాయణ రావు వాష్‌రూమ్ వెళ్లాలన్నాడు. దీంతో పోలీసులు జీపు ఆపారు. ఈ సమయంలో పోలీసుల కళ్లు గప్పి కోమటి చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడడం రాష్ట్రవ్యాప్తంగా

మిగతా 2

# బుపా సీఓఓతో మంత్రి లోకేశ్ భేటీ

▶▶ ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల అభివృద్ధికి టాస్మానియా వర్సిటీతో చర్చలు ▶▶ గ్రామీణ ఆరోగ్యం, తాగునీటిపై ఉమ్మడి పరిశోధనలకు ప్రతిపాదన ▶▶ ఏపీ విద్యార్థులకు ఆస్ట్రేలియాలో ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక స్కిల్ ప్రోగ్రామ్ ▶▶ విశాఖలో గ్లోబల్ సెంటర్ ఏర్పాటు చేయాలని బుపా సంస్థకు లోకేశ్ ఆహ్వానం ▶▶ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బుపా యాజమాన్యం



మెల్‌బోర్న్,అక్టోబర్ 23(మనసులో మాట) బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్ అండ్ ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి (హెడ్, ఎంటర్ ప్రైజ్ ఇంటిలిజెన్స్)లతో మంత్రి నారా లోకేశ్ మెల్‌బోర్న్‌లో భేటీ

మిగతా 2



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# బుపా సీఓఓతో మంత్రి లోకేశ్ భేటీ

**మొదటి పేజీ తరువాయి**

అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో శరవేగంగా విస్తరి స్తున్న విశాఖలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో కలిసి పనిచేయాలని ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంద జై శంకర్ తెలిపారని చెప్పారు బంగ్లాదేశ్‌లో ఉన్న ఇండియా మిషన్, కోస్టుగార్డులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

## జనవరి నుంచి క్వాంటం కంప్యూటింగ్ సేవలు: సీఎం చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి చంద్రబాబు .. అబుదాబీ ఛాంబర్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈవో మాన్సూరీతో సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని చెప్పారరాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయన్న సీఎం.. అమరావతి కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఉంటుందని వివరించారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో త్వరలో పర్యటిస్తామని, పెట్టుబడులపై ఆలోచన చేస్తామని ప్రతినిధులు చెప్పారు. అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ) ప్రతినిధులతోనూ సీఎం భేటీ అయ్యారు. భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు ఏడీఎన్ఓసీ ఆసక్తి చూపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం వివరించారు. దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన వ్యూహాత్మక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. పెట్రో కెమికల్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించేందుకు అవకాశం ఉందని వివరించారు. అబుదాబీలోని పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం నెట్‌వర్క్ లంచ్‌లో పాల్గొంది.

# స్పీకర్ కు బుద్దిలేదా..!

అమరావతి ( మనసులో మాట) :

వైసీపీ వేసిన బీజానికి కొనసాగింపే విశాఖ గూగుల్ డేటా సెంటర్. వైసీపీ ప్రభుత్వం, అదానీ, కేంద్ర ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వాల సమిష్టి కృషి ఇది. 2023లోనే డాటా సెంటర్‌కు శంకుస్థాపన కూడా చేశాం. క్రెడిట్ చోరీలో చంద్రబాబు పీక్... పర్ఫార్మెన్స్ వీక్ అని వైసీపీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రాన్ని చంద్రబాబు యాడ్ ఏజెన్సీలా నడిపిస్తున్నారన్నారు. గురువారం తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం ఆయన మాట్లాడారు. నకిలీ మద్యం తయారీ, విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు, ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయం, వలంటీర్లకు చేసిన మోసం%ా%. ఇలా అనేక అంశాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కూటమి సర్కార్ పై ఆరోపణలు గుప్పించారు. రాష్ట్రంలో వ్యవస్థీకృత పద్ధతిలో నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వైఎస్ జగన్ ఆరోపించారు. చేసిన తప్పును అవతలి వాళ్ల మీదకు నెట్టేయడం సీఎం చంద్రబాబుకి, ఆయన తనయుడు నారా లోకేష్ అలవాటైన పనేనన్నారు. ఈ రకమైన మాఫియా ప్రపంచ చరిత్రలో ఎక్కడా చూసి ఉండమని అన్నారు. ఏకంగా నకిలీ మద్యం చిన్నపాటి ఫ్యాక్టరీలే రాష్ట్ర వ్యాప్తంగా కనిపిస్తున్నాయన్నారు. మద్యాన్ని వాళ్లే తయారు చేస్తున్నారు. ఈ ప్రైవేట్ మాఫియా షాపుల ద్వారానే మద్యాన్ని వాళ్లే అమ్ముతున్నారు. గ్రామాల్లో ఏకంగా ఆక్షన్ వేసి బెల్ట్ షాపులు పెట్టి, వాటికి పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చి మద్యం అమ్మేందుకు ఈ మాఫియా శ్రీకారం చుట్టిందని విమర్శించారు. ఆ బెల్ట్ షాపుల ద్వారా నకిలీ మద్యం అమ్ముతున్నారు. ఏకంగా ఇల్లీగల్ పర్మిట్ రూమ్ ల ద్వారా కూడా కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రభుత్వ ఖాజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతూ, వీళ్ల సొంత జేబులు నింపుకునేందుకు ఏ స్థాయికైనా దిగజారిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారుఅదేవిధంగా గ్రామస్థాయిలో పాలనను చంద్రబాబు గాలికొదిలేశారని, గ్రామ సచివాలయం, వలంటీర్ల లాంటి వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. పొలిటికల్ గవర్నరెన్స్ వల్లే రాష్ట్రం అతలాకుతలం అవుతోంది. ఏపీలో ఇప్పటికీ డీఏపీ, యూరియా దొరకని పరిస్థితి నెలకొంది. పంట బీమా సంగతి పట్టించుకోవడం లేదు.

వర్షాలకు పంట నష్టం జరిగితే కనీసం రైతులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి అంచనా వేయలేదు. సబ్సిడీ విత్తనాలు లేవ్.. ఉల్లి రైతులను గాలికి వదిలేశారు అని జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

**చంద్రబాబు బిల్డప్ ఇస్తుంటాడు..**

హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధం లేదని ఆరోపించారు. అసలు చంద్రబాబుకి 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో సంబంధమే లేదని విమర్శించారు. అయినా అభివృద్ధి ఆయనదేనంటూ బిల్డప్ ఇస్తుంటారని ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని తెలిపారు. ఈ విషయాన్ని గణాంకాలే చెబుతున్నాయని అన్నారు. ఆ తర్వాత కేసీఆర్ రెండుసార్లు సీఎంగా చేశారని... అప్పుడూ కూడా అభివృద్ధి జరిగిందని తెలిపారు.

**స్పీకర్ కు బుద్ది ఉండాలిగా...**

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కొద్ది రోజుల క్రితం అసెంబ్లీలో చేసిన కామెంట్స్‌పై జగన్ స్పందించారు. బాలకృష్ణ తాగి అసెంబ్లీ వచ్చాడని ఆరోపించారు. తాగి వచ్చిన వ్యక్తిని అసెంబ్లీలో మాట్లాడించారంటే స్పీకర్‌కు బుద్ది లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాగినోడు ఆమాదిరిగా మాట్లాడుతున్నాడంటే ఆయన సైకలాజికల్ హెల్త్ ఎట్లుందో? ఆయనను ఆయన క్వశ్చన్ చేసుకోవాలి" అని జగన్ అన్నారు

## కేశినేని, కొలికపూడి వ్యవహారంపై సీఎం చంద్రబాబు సీరియస్

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా పరిగణించారు. కొందరు నేతల వైఖరి, సోషల్ మీడియాలో రచ్చపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. బహిరంగ విమర్శలు, వివాదాలు సృష్టించే వ్యాఖ్యలపై సీరియస్ అయ్యారు. ఈమేరకు దుబాయ్ నుంచి తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారుఇద్దరు నేతలను పిలిచి మాట్లాడుతానని చంద్రబాబుకు పల్లా శ్రీనివాసరావు చెప్పగా.. వారితో మాట్లాడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసినట్టు తెలిసింది. యూఏఈ నుంచి వచ్చాక తానే దృష్టి పెడతానని చెప్పినట్టు సమాచారం. కొందరు నేతలు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం.. ఎవరైనా క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఏమైనా సమస్యలుంటే పార్టీ అంతర్గత వేదికలపై చర్చించాలని సూచించారు. దుబాయ్ నుంచి సీఎం ఇచ్చిన ఆదేశాలతో శుక్రవారం జరపాల్సిన తిరువూరు పంచాయితీ, ఉమ్మడి కృష్ణా జిల్లా నేతల సమావేశాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు రద్దు చేశారు.

# మరో వందేళ్లయినా జంగల్‌రాజ్‌ను మర్చిపోరు

**మొదటి పేజీ తరువాయి**

బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్) సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారువికాసానికి, వినాశనానికి మధ్య పోరు: జేపీ నడా"ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# నేరానికి శిక్ష మరణం !

**మొదటి పేజీ తరువాయి**

చర్చనీయాంశమైంది. తుని పట్టణ పరిధిలో నివాసముంటున్న మైనర్ బాలికపై నారాయణ రావు పలుమార్లు దాడికి పాల్పడ్డాడు. గురుకుల పాఠశాలలో చదువుతున్న ఆ బాలికను తరచుగా స్కూల్ నుంచి బయటకు తీసుకెళ్లేవాడు నారాయణ రావు. ఆ బాలిక కూడా తనకు తాతయ్య అవుతారని చెప్పడంతో స్కూల్ ప్రిన్సిపల్ కూడా పర్మిషన్ ఇచ్చేవారు. ఇటీవల బాలికను బయటకు తీసుకెళ్లిన నారాయణ రావును ఓ తోటలో స్థానికులు పట్టుకున్నారు. వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అది వైరల్ అయింది. నారాయణ రావును బాలిక బంధువులు పట్టుకుని చితకబాదారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం కలిగించింది. పోలీసులు వెంటనే స్పందించి నిందితుడిపై కేసు నమోదు చేశారు.పోలీసులు నిందితుడు నారాయణ రావును అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అత్యాచారం వంటి తీవ్రమైన నేరం కావడంతో, ఈ కేసు తుని ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ప్రజలు, మహిళా సంఘాలు నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారు. దీంతో కేసు దర్యాప్తు వేగవంతమైంది. కేసు నమోదు, అరెస్ట్ అనంతరం, నిందితుడు నారాయణ రావును స్థానిక మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. అతడిని బుధవారం కోర్టుకు తరలిస్తున్నప్పుడు, దారి మధ్యలో నిందితుడు మరుగుదొడ్డికి వెళ్లాలని పోలీసులను కోరాడు. పోలీసులు అతడిని తుని పట్టణం శివారులోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న కోమటి చెరువు కట్ట వద్ద వాహనాన్ని ఆపి, వాష్రూమ్ కోసం అనుమతించారు. ఆ సమయంలో నారాయణ రావు పోలీసుల కళ్లుగప్పి ఒక్కసారిగా అక్కడి చెరువులోకి దూకేశాడు. ఈ పరిణామాన్ని ఊహించని పోలీసులు అప్రమత్తమై వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, అప్పటికే నారాయణ రావు నీటిలో మునిగిపోయాడు. రాత్రి గాలింపుకు ఆటంకం ఏర్పడింది. గురువారం ఉదయం నిందితుడి మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి. పోలీసుల అదుపులో నిందితుడు ఇలా ఆత్మహత్య చేసుకోవడంపై స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. నిందితుడు తన నేరాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని, మరికొందరు పోలీసుల నిర్లక్ష్యంపై కొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఘటనపై కాకినాడ జిల్లా పోలీసులు దృష్టిసారించారు. నిందితుడు ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులు, పోలీసు సిబ్బంది నిర్లక్ష్యం ఉందా అనే కోణంలో విచారణకు హాజరు కావాల్సి ఉంది. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# నేడు మరో అల్పపీడనం

బంగళాఖాతంలో వరుస అల్పపీడనాలు హడలెత్తిస్తున్నాయి. ఇప్పటికే కొనసాగుతోన్న అల్పపీడన ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే, బంగాళాఖాతంలో శుక్రవారం మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. రెండు అల్పపీడనాల కారణంగా రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఉత్తర తమిళనాడు, దక్షిణ అంతర్గత కర్ణాటక పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం క్రమంగా బలహీనపడుతోంది. ఇది రాగల 24 గంటల్లో క్రమంగా దక్షిణ అంతర్గత కర్ణాటక వైపు ప్రయాణించి మరింత బలహీనపడతుందని పేర్కొన్నారు. అయితే, దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారతీరం వెంబడి గంటకు 30– 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలకు దూరంగా ఉండాలని సూచించింది.

మరోవైపు, బంగాళాఖాతంలో మరో వాతావరణ మార్పు చోటుచేసుకుంది. దక్షిణ అండమాన్ సముద్రం, దాన్ని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి సగటు 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. దీని ప్రభావంతో అక్టోబరు 24న (శుక్రవారం) ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఇంకో అల్పపీడనం ఏర్పడుతుందని ఆ సంస్థ పేర్కొంది. అల్పపీడనం ఏర్పడిన తర్వాత 24 గంటల్లో పశ్చిమ–వాయవ్య దిశగా పయనించి మరింత బలపడే అవకాశం ఉందని అంచనా వేసింది. అల్పపీడనాలతో విస్తృతంగా వర్షాలు పడుతుందన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిందిరాష్ట్రంలో వర్షాలపై దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్ష ప్రభావిత జిల్లాలైన నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతిలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని తెలిపారు. రెవెన్యూ, విపత్తు నిర్వహణ, పోలీస్, నీటిపారుదల, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సీఎం నిర్దేశించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

జూబ్లీహిల్స్: ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న తరుణంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీ షీటర్‌కు టికెట్ ఇచ్చిందని తీవ్రంగా ఆరోపించిన ఆయన, విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు అతడిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నిక హైదరాబాద్ నగర ప్రజల తెలివితేటలకు, విజ్ఞతకు ఒక కఠిన పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. "కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం గుల్లగా మారింది. శాంతిభద్రతలకు మారుపేరైన హైదరాబాద్‌లో ప్రశాంత వాతావరణం కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. మా పదేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ కాంగ్రెస్ వచ్చాక కనుమరుగయ్యాయి" అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలన గురించి ప్రజలకు మరింతగా వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ ఉప ఎన్నిక ఫలితం రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతుందని కేసీఆర్ జోస్యం చెప్పారు. "జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే, ఆ గెలుపు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగుతుంది. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారనే సంకేతాలు వెళతాయి. ఈ ఉప ఎన్నికలో మన విజయం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు

# కూటమిలో అంతర్మధనం.!

**మొదటి పేజీ తరువాయి**

చూడాలని సూచించారు. అవి కాని పక్షంలో నా దృష్టికి తీసుకురావాలని పవన్ కార్యకర్తలకు ఉద్భోధ చేశారు. కాగా, జరుగతోన్న పరిణామాలను కూటమిలోని బీజేపి పెద్దలు నిశితంగా పరిశీలన పరిశీలిస్తున్నారు. ఎక్కడ ఏం జరిగినా నోట్ చేసుకుని అవి మళ్ళీ పునరావృత్తం కాకుండా చూసుకోవాలని బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఎప్పటికప్పుడు కార్యకర్తలకు చెపుతూనే ఉన్నారు. బిజేపి పదాదికారుల సమావేశంలో సైతం కూటమికి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలను రూపొందించాలని నేతలను కోరారు. ప్రభుత్వంలో ఎంతో కొంత లోటుపాట్లు సహజం దానిని బూతద్దంలో చూపించి విమర్శలు చేయడం మంచిది కాదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తుందని అదే విధంగా కార్యకర్తలు కూడా కూటమి ప్రభుత్వానికి సహకరించాలని సూచిస్తున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉంటే జనసేనతో మాత్రమే అసంతీప్తి వస్తుంది. అసలు హెూం శాఖపై ఎందుకు అరోపణలు వస్తున్నాయి. అవి కూడా పవన్ కళ్యాణ్ కు మాత్రమే ఫిర్యాదులు ఎందుకు అందుతున్నాయన్న కోణంలో హెూంశాఖ యోచిస్తున్నట్లు సమాచారం అందుతోంది. కూటమిలో ఒక వైపు అనేక అంశాలపై చర్చ జరుగతోన్న నేపధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దుబాయి పర్యటనలో ఉండగా, పెట్టుబడులను ఆకర్శించేందుకు పార్టీ జాతీయ కార్యదర్శి, విద్య, ఐటి, పెట్టుబడుల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. హెూం శాఖ కేంద్రంగా జరుగుతోన్న రాజకీయ పరంపరలు, డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణం రాజు భీమవరం డిఎస్పీ జయసూర్యకు క్లీన్ చీట్ ఇవ్వటం లాంటి సంఘటనలు ఇప్పటికే అధినేత చంద్రబాబుకు చేరినట్లు సమాచారం. దీనిపై తాను వచ్చిన తరువాత మాట్లాడుతానని ఎవ్వరు కాంట్రవర్సీకి వెళ్ళవద్దంటూ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వరంలో మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో రాఘురామ వ్యాఖ్యలు మరింత రెచ్చకొట్టే విధంగా ఉన్నాయన్న భావన వ్యక్తమవుతోంది. వీటిని అధినేత చెక్ పెట్టకపోతే కూటమికి బీటలు వారటమేకాకుండా భారీ మూల్యం చెల్లించుకునే అవకాశం ఉంటుందన్న భావనను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు

## గ్రామ పంచాయతీ టైం స్కేల్ ఉద్యోగులకు జీతాల జీవో విడుదల

అమరావతి (మనసులో మాట), అక్టోబరు 23:

అయిదేళ్ళుగా జీతాలు లేక సతమతమవుతున్న గ్రామ పంచాయతీ టైం స్కేల్ ఉద్యోగుల జీతాల సమస్య పరిష్కారమైంది. ప్రభుత్వం 020 పద్దు ద్వారా జీతాలు చెల్లింపునకు పంచాయతీ రాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్ జీవో 805 విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ టైం స్కేల్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.1993 సెప్టెంబరు 25 నాటికి సర్వీస్ లో ఉన్న ఫుల్ టైం, పార్ట్ టైం, కంటెంజెంట్, ఎన్ఎమ్ఆర్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను మినిమమ్ టైం స్కేల్ ఇస్తూ 142 జీవోను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే అన్ని శాఖలో పనిచేసే వారందరూ ఈ టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తింపు పొందినప్పటికీ గ్రామ పంచాయతీలో పని చేసే వారికి న్యాయం జరగలేదు. అప్పటి నుంచి పోరాడుతుండగా 2020 మార్చి 6న పంచాయతీ రాజ్ కమిషనర్ గ్రామ పంచాయతీ ఉద్యోగులకు ఈ జీవో వర్తించే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు ఆయా జిల్లా స్థాయి కమిటీల ఆమోదం పొందిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 612 మందికి టైం స్కేల్ గుర్తింపు ఇస్తూ వారిని గ్రామ పంచాయతీ అటెండర్లు వంటి కేటగిరీలలో వారి విద్యార్హతను బట్టి నియమించారు. అలాగే కమిషనర్ ఉత్తర్వులు మేరకు 010 పద్దు ద్వారా జీతాలు తీసుకునే విధంగా నియమక ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఈ పద్దు ద్వారా జీతాలు చెల్లించడానికి ట్రెజరీ అధికారులు నిరాకరించారు. టైం స్కేల్ ఉద్యోగులకు 020 పద్దు ద్వారానే జీతాలు వస్తాయని, అందుకు కూడా పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు కావాల్సి ఉందని స్పష్టం చేశారు. దీంతో ఐదు సంవత్సరాలుగా ఈ ఉత్తర్వులు కోసం ఉద్యోగస్తులు పడరాని పాట్లు పడ్డారు. జీతాలు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కమిషనర్ కు మొర పెట్టుకుంటే జీవో ఇవ్వలేదు సరికదా గ్రామ పంచాయతీల నుంచి తాత్కాలంగా తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అయితే చాలా చోట్ల సర్పంచులు పంచాయతీ నుంచి జీతాలు ఇవ్వడానికి అంగీకరించలేదు. గత ప్రభుత్వంలో ఈ జీతాలు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంత మంది పాల కులను ఉద్యోగులు వేడుకున్నా ప్రయోజనం లేకపోయింది. అప్పటి నుంచి ఈ జీవో కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. చివరకు కూటమి ప్రభుత్వంలో వారికి న్యాయం జరిగింది. నియామక పత్రాలు అందుకున్న 612 మందిలో మృతి చెందిన, పదవీ విరమణ చెందిన వారు పోను మిగిలిన 458 మందికి జీవో ఎంతో దోహదప డనుంది. జీతాల సమస్యకు శాశ్వత పరిష్కారం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు, పంచాయతీ రాజ్ ప్రధాన కార్యదర్శి శశి భూషన్ కుమార్ కు, పవన్ కళ్యాణ్ ఓఎస్డీ వెంకటకృష్ణ కు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణకు రాష్ట్ర గ్రామ పంచాయతీ టైం స్కేల్ ఉద్యోగుల సంఘ నాయకులు వై రామస్వామి, ఐ వెంకటేశ్వరరావు, సీహెచ్ సత్యనారాయణమూర్తి, కే మల్లికార్జునరావు, నాగూరు మీరా, కే పున్నారావు, కే శ్రీనివాస్, నాగబాబు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

రూ. 79 వేల కోట్ల

## ఆయుధాల సేకరణకు ఓకే



న్యూఢిల్లీ: మోడీ ప్రభుత్వం తాజాగా మరిన్ని ఆయుధాల కొనుగోలుకు అనుమతించింది. ఈ ఆయుధాల కొనుగోలు అమెరికా సహా బడా కంపెనీల లబ్ది కోసమేనని రక్షణశాఖ ఉద్యోగ సంఘాలు విమర్శిస్తున్నాయి. సైన్యం పోరాట సామర్థ్యాలను పెంచడానికి నాగ్ క్షిపణులు, ఉభయచర యుద్ధ నౌకలు, ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్, నిఘా వ్యవస్థలతో సహా రూ. 79 వేల కోట్ల విలువైన ఆయుధాలు, సైనిక హార్డ్‌వేర్‌ను సేకరించడానికి ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ సముపార్జన మండలి (డిఎసి) సమావేశంలో సేకరణ ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆయుధాల సేకరణపై ఇది రెండవ ప్రధాన నిర్ణయం కావటం గమనార్హం. ఆగస్టు 5న రూ.67వేల కోట్ల విలువైన సేకరణకు ఆమోదం లభించింది. మూడు నెలల వ్యవధిలో మరోసారి తాజా ప్రతిపాదనలకు మోడీ సర్కార్ అనుమతించింది. భారత నావికాదళం కోసం, ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్ (ఎల్‌పీడీ), 30–ఎంఎం నావల్ సర్ఫేస్ గన్స్ (ఎన్ఎస్‌జీ), అడ్వాన్స్‌డ్ లైట్ వెయిట్ టార్పెడోలు (ఏఎల్‌డబ్ల్యూటీ), ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రా–రెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ సిస్టమ్ ,76–ఎంఎం సూపర్ రాపిడ్ గన్ మౌంట్ కోసం స్మార్ట్ మందుగుండు సామగ్రి కొనుగోలుకు ఆమోదం లభించిందిఎల్‌పిడి సేకరణ వల్ల సైన్యం, వైమానిక దళంతో పాటు ఉభయచర కార్యకలాపాలను చేపట్టడంలో సహాయపడుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## ఢిల్లీ ఎన్‌కౌంటర్.. మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లు హతం

న్యూఢిల్లీ: ఢిల్లీలో గురువారం తెల్లవారుజామున జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌లో బీహార్‌కు చెందిన నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లు హతమయ్యారు. వారు కుంభకోణం సిగ్మా గ్యాంగ్‌కు చెందినవారు. రోహిణిలోని డాక్టర్ అంబేద్కర్ చౌక్ నుండి పన్నాలి చౌక్ వరకు ఉన్న బహదూర్ షా మార్గ్‌లో తెల్లవారుజామున 2.20 గంటలకు గ్యాంగ్‌స్టర్లకు, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, బీహార్ పోలీసుల బృందాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఢిల్లీ పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, పోలీసులు ముఠా సభ్యులను అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఎన్‌కౌంటర్‌జరిగింది. తప్పించుకునే ప్రయత్నంలో వారు కాల్పులు జరిపారు. ప్రతీకార కాల్పుల్లో నలుగురు నిందితులకు తుపాకీ గాయాలయ్యాయి. వారిని రోహిణిలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.ఆ గ్యాంగ్‌స్టర్లు ఎవరు?ఆ గ్యాంగ్‌స్టర్లను రంజన్ పాఠక్ (25 ఏళ్లు), బిమ్లేష్ మహతో (25 ఏళ్లు), మనీష్ పాఠక్ (33 ఏళ్లు), అమన్ ఠాకూర్ (21 ఏళ్లు)గా గుర్తించారు. రంజన్ పాఠక్ వారి నాయకుడు. సంవత్సరాలుగా, సిగ్మా గ్యాంగ్ బీహార్ అంతటా దోపిడీ, కాంట్రాక్ట్ హత్యలలో పాల్గొనే విస్తారమైన నెట్‌వర్క్‌ను నిర్మించింది. ఈ నలుగురు వ్యక్తులు బీహార్‌లో హత్య, దోపిడీ, వ్యవస్థీకృత నేర కార్యకలాపాలతో సహా అనేక దారుణమైన నేరాలకు పాల్పడుతున్నారని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపారు. పాఠక్‌ను అరెస్టు చేస్తే అతనికి రూ.25,000 రివార్డు ఉంది. బీహార్‌లోని సీతామర్హి, పరిసర జిల్లాల్లో జరిగిన ఐదు హై ప్రొఫైల్ హత్యలు సహా ఎనిమిది క్రిమినల్ కేసుల్లో అతను వాంటెడ్‌గా .పోలీసులకు రంజన్ పాఠక్ సవాల్ పాఠక్ సోషల్ మీడియా, ఆడియో సందేశాల ద్వారా పోలీసులను బహిరంగంగా సవాలు చేస్తున్నాడని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి.

## జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఎన్‌సి, బిజెపి సభ్యుల వాగ్యుద్ధం

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రారంభం రోజునే నేషనల్ కాన్ఫరెన్స్, ప్రతిపక్ష బిజెపి సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగింది. 2019లో 370వ అధికరణను రద్దు చేయడంలో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ పాత్రపై ఇరు పక్షాల మధ్య వాడిగా వేడిగా చర్చ సాగింది. మాలిక్ కొన్ని రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేశారని, వాటిని చరిత్రలో లిఖించాల్సి వుందంటూ కొంతమంది ఎన్‌సి ఎంఎల్‌ఎలు అనడంతో బిజెపి సభ్యులు నిరసన తెలిపారు. మాలిక్‌తో సహా ఈ మధ్యకాలంలో మరణించిన వారి గౌరవార్ధం సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. ఆ సందర్భంగా ఈ చర్చ జరిగింది.పూర్వపు జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర 10వ, చివరి గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఈ ఏడాది ఆగస్టులో మరణించారు. 370వ అధికరణ రద్దులో ఆయన పాత్ర వివాదాస్పదమంటూ నేషనల్ కాన్ఫరెన్స్ ఎంఎల్‌ఎ బషీర్ వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగించాలని బిజెపి సభ్యుడు శామ్‌లాల్ శర్మ అన్నారు. చనిపోయిన వారిని గౌరవించాలంటూ సూచించిన స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్%ా% ఎన్‌సి సభ్యుడి వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగించడానికి ఆమోదించలేదు.

# హెచ్-1బీ వీసాపై లక్ష డాలర్ల ఫీజు తొలగించండి..

## అమెరికా చట్టసభ సభ్యుల లేఖ




**అమెరికా అక్టోబర్ 23,(మనసులోమాట):** హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై సొంత దేశంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. తాజాగా ఈ ఫీజు నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ అమెరికా చట్టసభ సభ్యులు ట్రంప్, వాణిజ్య మంత్రి లుట్నిక్‌కు లేఖ రాశాడెమోక్రట్లు, రిపబ్లికన్ పార్టీలకు చెందిన ఏడుగురు చట్టసభ సభ్యులు ఈ లేఖ రాశారు. హెచ్-1బీ వీసా ఫీజును పెంచడం వల్ల ఆ వీసా దుర్వినియోగం ఏమాత్రం ఆగదని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి బదులుగా అమెరికాలోని స్టార్టప్ కంపెనీలపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఆవిష్కరణలు తగ్గిపోతాయని పేర్కొన్నారు. దీని కారణంగా భారత్‌తో సహా అనేక దేశాల నుంచి వచ్చిన నైపుణ్యం కలిగిన వ్యక్తులను కోల్పోవాల్సి ఉంటుందన్నారు. హెచ్-1బీ వీసా దుర్వినియోగం కాకుండా మార్పులు అవసరమని తాము కూడా భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, ఫీజు పెంచడం అనేది సరైన చర్య కాదన్నారు. ఇది ప్రతికూలమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. పెద్ద కంపెనీలు ఈ మొత్తాన్ని భరించగలిగినప్పటికీ.. చిన్న కంపెనీలు ఆ వీసా అభ్యర్థుల నియామకాలను నిలిపివేసుకోవాల్సి వస్తోందన్నారుఇదే క్రమంలో ప్రాజెక్టులు కూడా విదేశాలకు తరలిపోతాయన్నారు. అధిక నైపుణ్యం కలిగిన వలసదారులు చరిత్రాత్మకంగా అమెరికాకు బలమని వ్యాఖ్యానించారు. అమెరికన్ల స్థానంలో తక్కువ జీతంతో విదేశీయులను నియమించుకునే అవుట్‌సోర్సింగ్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అధిక నైపుణ్యం కలిగిన వలసదారులు మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో సహా అమెరికా పౌరులకు అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వ్యవస్థను ఆధునికీకరించేందుకు అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలని అభ్యర్థించారు. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, హెచ్-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు అని వైట్‌హౌస్ ఆ తర్వాత స్పష్టతనిచ్చింది. ఇక, వీసా ఫీజు పెంపుపై అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ న్యాయస్థానాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో.. ట్రంప్ సర్కారు మార్గదర్శకాలు జారీ చేసింది. దాని ప్రకారం.. విదేశాల నుంచి నేరుగా హెచ్1బీ వీసాలకు దరఖాస్తు చేసుకునేవారు మాత్రమే లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

# పాక్ ఆర్మీ చీఫ్ తీరుతో వ్యవస్థలు నాశనం - ఇమ్రాన్ ఖాన్



**పాకిస్థాన్ అక్టోబర్ 23,(మనసులోమాట):**ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌పై ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మరోసారి విరుచుకుపడ్డారు. సైనిక బలంతో వ్యవస్థలన్నీ నాశనం చేస్తున్నాడని మండిపడ్డారు. జైల్లో తనతోనూ దారుణంగా వ్యవహరిస్తున్నారని విమర్శించాడు. తనను ఒంటరిగా ఉంచారని, కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదని వాపోయారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పాక్ ఆర్మీ చీఫ్‌పై మాజీ ప్రధాని నిప్పులు చెరిగారు."బలమైన దేశం అంటే రాజ్యాంగ విలువలు, చట్టబద్ధ పాలన, న్యాయం, ప్రజాస్వామ్య స్వేచ్ఛ వర్ధిల్లడం. కానీ, ఆసిం మునీర్ దృష్టిలో మాత్రం.. సొంత చట్టాన్ని అమలు చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ నాశనం చేయడమే" అని ఇమ్రాన్ ఖాన్ పేర్కొన్నారు. ప్రజల మద్దతు, వారి అంగీకారం లేకుండా ఏ దేశం కూడా బలోపేతం కాదన్నారు. ఆసిం చట్టం పేరుతో అకృత్యాలకు పాల్పడుతూ.. ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరుస్తున్నారని విమర్శించారఒంటరిగా ఉంచారు."జైల్లో నన్ను పూర్తిగా ఒంటరిగా ఉంచారు. ఇలా రాజకీయ బాధితులను చేయడం పాక్ చరిత్రలో ఎన్నడూ లేదు. జైలు నిబంధనల ప్రకారం కనీసం వసతులు కూడా కల్పించడం లేదు. కుమారులతోనూ కొన్ని నిమిషాలే మాట్లాడనిస్తున్నారు. రాజకీయ సహచరులతోనూ భేటీ కానివ్వడం లేదు. ప్రస్తుత పాలకుల తీరుతో సరిహద్దులో పరిస్థితులు దిగజారుతున్నాయి. అఫ్గాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి" అని ఇమ్రాన్ వాపోయారమరోవైపు ఇమ్రాన్ సన్నిహితుడు జుల్ఫీ బొఖారీ స్పందిస్తూ.. జైలు అధికారులు అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డాడు. బుష్రా బీబీని ఆరు గంటలకుపైగా జైలు బయట వేచి ఉండేలా చేశారని, ఇమ్రాన్‌తో భేటీ కాకుండా చూస్తున్నారని విమర్శించాడు.


# 'ఆ ఆంక్షలు బెడిసికొడతాయి'.. అమెరికాకు రష్యా హెచ్చరిక



**రష్యా అక్టోబర్ 23,(మనసులోమాట)** ఉక్రెయిన్- రష్యా యుద్ధాన్ని తెరదించేందుకుగానూ మాస్కోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తన ఒత్తిడిని తీవ్రతరం చేశారు. ఈ క్రమంలోనే రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు కంపెనీలు రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే.. రష్యా దీన్ని తీవ్రంగా ఖండించింది. ఈ ఆంక్షలు బెడిసికొడతాయని రష్యా విదేశాంగశాఖ ప్రతినిధి మరియా జఖరోవా హెచ్చరించారు. చర్చలు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు"రష్యా చమురు సంస్థలపై అమెరికా విధించిన ఆంక్షలు మాస్కో కన్నా.. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థనే ఎక్కువగా దెబ్బతీస్తాయి. జాతీయ ప్రయోజనాల విషయంలో రష్యా ను రాజీ పడేలా చేయడంలో ఇటువంటి చర్యలు సఫలీకృతం కావు. పాశ్చాత్య ఆంక్షలను తట్టుకుని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకున్నాం. ఆర్థిక, ఇంధన రంగాల్లో మరింత బలపడతాం. శాంతి చర్చలను కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో పెద్ద అడ్డంకులేమీ లేవు. మీడియా లీక్‌లు, రాజకీయ దురుద్దేశంతో కూడిన ప్రకటనల కన్నా.. దౌత్యమార్గాల ద్వారా ఇవి జరగాలి. పరస్పర గౌరవం, వాస్తవికతతోకూడి ఉండాలి" అని జఖరోవా చెప్పాం'దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కో'.. పాక్ ఆర్మీ చీఫ్‌కు హెచ్చరికలఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు వ్యవహారం, శాంతి ప్రక్రియపై మాస్కోకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు అమెరికా అంతకుముందు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. ఇవి అపారమైన ఆంక్షలని ట్రంప్ సైతం పేర్కొన్నారు. ఈ చర్యలకు ఇదే సరైన సమయమని చెప్పారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హెచ్-1బీ ఫీజు ఎఫెక్ట్.. వలసల కోసం కెనడా కొత్త ప్లాన్

**అమెరికా అక్టోబర్ 23,(మనసులోమాట)** హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. దాంతో ఈ వీసా అభ్యర్థులను నియమించుకునే విషయంలో అమెరికా కంపెనీలు వెనకడుగు వేస్తున్నాయి. ఈ తరుణంలో కెనడా కొత్త ప్రతిపాదన చేసిందిఈ ఫీజు పెంపుతో ప్రభావితమైన వారిని ఆకర్షించేందుకు ఇమిగ్రేషన్ విధానంలో మార్పులు చేయనున్నట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నీ వెల్లడించారు. రానున్న బడ్జెట్‌లో దానికి సంబంధించిన కొత్త ప్రణాళికను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. దేశ సామాజిక, ఆర్థిక అవసరాలకు తగినట్లు వలసలను అనుమతిస్తామని వెల్లడించారు. హెచ్-1బీ వీసా ద్వారా అమెరికా వెళ్లాలని కలలు కనే సాంకేతిక నిపుణులను కెనడా వైపు ఆకర్షించడమే ఈ కొత్త ప్రణాళిక లక్ష్యం. మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో విధించిన వలస ఆంక్షలనే ఆ దేశం కొనసాగిస్తోంది. తాజా ప్లాన్ ద్వారా దేశ అవసరాలు, ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకొని తన వలస విధానంలో సవరణలు చేయనున్నట్లు తెలుస్తోందికాగా.. అమెరికా ప్రకటించిన లక్ష డాలర్ల ఫీజు పెంపు టెక్ సంస్థల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. అమెరికాలో చదువుకొని, ఉద్యోగాల కోసం హెచ్-1బీ వీసాం దరఖాస్తు చేసుకొనే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదంటూ మినహాయింపు ఇచ్చింది. ఈ భారీ మొత్తం ఫీజుతో అదనపు భారం పడనున్న నేపథ్యంలో.. పూర్తిస్థాయి స్పష్టత కోసం చూస్తున్న సంస్థలు హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాన్ని నిలిపివేస్తున్నాయి.




అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ అమెరికాలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న టీసీఎస్ ఆ తరహా ప్రకటనలే చేసిన సంగతి తెలిసిందే.

# ఆధునిక బానిసత్వానికి చెల్లుచీటీ

**కేరళ,అక్టోబర్ 23,(మనసులోమాట)** కేరళకు చెందిన మైథిలి ఇంట్లో కష్టాలన్నీ గట్టెక్కుతాయన్న నమ్మకంతో 2017లో ఎన్నో కలలతో సౌదీ అరేబియా చేరుకుంది. అక్కడ అడుగుపెట్టగానే పాస్‌పోర్టును యజమాని లాగేసుకున్నాడు. రాత్రింబవళ్లు గొడ్డు చాకిరీ. ఆహారం సరిగ్గా పెట్టేవాడు కాదు. రాన్రాను చిత్రహింసలూ ఎక్కువయ్యాయి. ఇంటికి వద్దామంటే పాస్‌పోర్టు లేదు. పోలీసులకు ఫిర్యాదు చేద్దామంటే.. ఆ హక్కూ లేదు. యజమాని కరుణించి విముక్తి కల్పిస్తే తప్ప.. ఆ చెర నుంచి వీడ్డానికి మార్గం లేదు. ఇది ఒక్క మైథిలి కథ మాత్రమే కాదు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కోట్ల మంది కార్మికుల దీనగాథ. ఈ దశాబ్దాల బానిస సంకెళ్లను ఇటీవల సౌదీ అరేబియా తొలగించింది. కార్మికుల హక్కులను కాలరాస్తున్న...కఫాలా వ్యవస్థను రద్దు చేసింది. ఈ నిర్ణయంతో ఒక్క భారతీయులే కాదు, దక్షిణాసియాలోని చాలా మంది కార్మికులకు స్వేచ్ఛ లభించనుంది.

ఏమిటీ కఫాలా...?

కఫాలా అంటే అరబిక్ భాషలో స్పాన్సర్‌షిప్ అని అర్థం. సౌదీ అరేబియాకు చెందిన ఓ వ్యక్తి తన వ్యాపార లేదా గృహ అవసరాల కోసం మరో దేశం నుంచి కార్మికుడిని రప్పించుకుంటే.. వలసదారుపై ఆ వ్యక్తికి (యజమానికి) ఏయే హక్కులు ఉంటాయో వివరించేదే కఫాలా. 1950ల్లో గల్ఫ్ దేశాల్లో చమురును కనుగొన్న సమయంలో తక్కువ జీతాలకు పనిచేసే కార్మికుల కోసం, స్థిరమైన శ్రామిక శక్తిని పెంచుకోవడం కోసం ఈ వ్యవస్థ ఏర్పాటైంది. దీని ప్రకారం...కార్మికులు తమ ఉద్యోగాలను మార్చుకోడానికి, దేశం విడిచి వెళ్లడానికి వీల్లేదు. యజమాని దగ్గరే పాస్‌పోర్టు ఉంటుంది. ఆయన అనుమతితోనే ఎక్కడికైనా వెళ్లాలి. ఇంట్లో వారికి అనారోగ్యంగా ఉన్నా, మృతిచెందినా, యజమాని అనుమతి లేనిదే కదలడానికి వీల్లేదు. రాన్రాను ఇది కార్మికులను చిత్రహింసలు పెట్టే వ్యవస్థగా మారింది. భారతీయులు సహా లక్షల మంది వలస కార్మికులకు 'కఫాలా' ఓ పీడకలగా మారింది.

40 శాతం వలసదారులే...

సౌదీ అరేబియాలో దాదాపు 1.34 కోట్ల మంది వలసకార్మికులు ఉన్నారు. మొత్తం జనాభాలో వీరిది దాదాపు 40 శాతం. కఫాలా సాధారణంగా తక్కువ వేతనం ఉన్న ఉద్యోగాలకే వర్తిస్తుంది. నిర్మాణ రంగ కార్మికులు, పనిమనుషులు, పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు, క్లీనర్లు ఈ జాబితాలో ఉన్నారు. వీరంతా సాధారణంగా భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, నేపాల్, ఇథియోపియా నుంచి వలస వచ్చినవారే. ఈ కఫాలా వ్యవస్థను సౌదీ పూర్తిగా రద్దు చేసినప్పటికీ యూఏఈ, కువైట్, బహ్రెయిన్, ఒమన్ వంటి దేశాల్లో ఇంకా అమల్లో ఉంది. లెబనాన్, జోర్డాన్‌లలో కొంతమేర నిబంధనలను సడలించారు. 2022 ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌నకు ఆతిథ్యం ఇచ్చిన తర్వాత నుంచి కార్మికులు తమ ఉద్యోగాలను మార్చుకోవచ్చునే నిబంధనను



ఖతార్ తీసుకువచ్చింది. గల్ఫ్ దేశాల్లో ప్రస్తుతం 24 కోట్ల మంది కార్మికులు ఉన్నారు. వీరిలో 75లక్షల మంది భారతీయులే.

ఇప్పుడు ఎందుకు రద్దు చేసినట్లు?

కఫాలా వ్యవస్థపై కొన్ని సంవత్సరాల నుంచి అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ఈ వ్యవస్థను రద్దు చేయాలంటూ భారత్ సహా పలు దేశాలు, అంతర్జాతీయ సంస్థలు సౌదీపై ఒత్తిడి తీసుకువచ్చాయి కూడా. ఎట్టకేలకు ఇటీవల దీనిని రద్దు చేశారు. అయితే దీని వెనుక బలమైన కారణాలు లేకపోలేదు. చమురుపై ఆధారపడటాన్ని సౌదీ తగ్గించాలనుకుంటోంది. భారీగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని భావిస్తోంది. ఇది జరగాలంటే తమ దేశంలోని కార్మిక వ్యవస్థపై ఉన్న మరకను చెరిపేయాలి. సౌదీ యువరాజు, ప్రధానమంత్రి మహమ్మద్ బిన్ సల్మాన్ 2030 విజన్‌లో ఈ కఫాలా వ్యవస్థ రద్దు కూడా ఉంది. తమ దేశం ప్రగతి మార్గంలో పయనిస్తుందన్న భావనను కల్పించడం, సంస్కరణలకు అగ్రపీఠం వేస్తామన్న సందేశం పంపడం కూడా ఈ వ్యవస్థ రద్దు వెనక కీలక కారణాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సేల్స్‌మ్యాన్ నుంచి డిప్యూటీ సీఎం అభ్యర్థిగా.. ఎవరీ 'వీఐపీ' సహనీ?

**బిహార్ అక్టోబర్ 23(మనసులోమాట):** సీట్ల సర్దుబాటుపై మల్లగుల్లాలు పడిన విపక్ష ఇండియా కూటమి ఎట్టకేలకు ఓ నిర్ణయానికి వచ్చింది. సీఎం, డిప్యూటీ సీఎం అభ్యర్థులనూ ప్రకటించింది. ఈ క్రమంలో వెనుకబడిన వర్గానికి చెందిన ఓ యువ నేతను డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఆ సామాజిక వర్గాన్ని తమవైపు ఆకర్షించే ప్రయత్నం చేసింది. ఆయనే వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీవ్యవ స్థాపకుడు 'ముకేశ్ సహనీ'. కొన్నేళ్ల క్రితం రాష్ట్ర రాజకీయాల్లో దూకుడుగా వ్యవహరించిన ఆయన . విపక్షం తరపున మరోసారి కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమయ్యాంఎవరీ సహనీ..ముకేశ్ సహనీ దర్భంగాలో ఓ మత్స్యకారుల కుటుంబంలో 1981లో జన్మించారు. 19వ ఏట ముంబయికి వెళ్లి సేల్స్‌మ్యాన్‌గా పనిచేసిన ఆయన.. కొంతకాలానికి స్టేజ్ డిజైనర్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ముకేశ్ సినీవరల్డ్ పేరుతో ఓ చిన్న కంపెనీని స్థాపించి సినీ పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకున్నారు. నిషాద్ (పడవలు నడిపే, జాలర్లు) సామాజిక వర్గంలోని మల్లా ఉప కులానికి చెందిన ఆయన.. పట్నా, దర్భంగాలలో పలు సేవా కార్యక్రమాలు మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే 'మల్లా కుమారుడు' గా పేరు పొందారు. రాష్ట్రంలో నిషాద్‌ల జనాభా 9.6శాతంగా



ఉండగా.. వారిలో సహనీకి చెందిన మల్లాలు 2.6 శాతంగా ఉన్నట్లు అంచనకాషాయ ఆగ్రహానికి గురైప్రధాని మోదీ చొరవతో 2015 అసెంబ్లీ ఎన్నికల సమయంలో భాజపాకు మద్దతుగా ప్రచారం చేసిన సహనీ.. తదనంతరం నిషాద్ వర్గ నాయకుడిగా ఎదిగారు. అయితే, తమ వర్గానికి ఎస్సీ హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో కాషాయ పార్టీకి దూరమయ్యారు. అదే ఏడాది నిషాద్ వికాస్ సంఘ్ పేరుతో తన సామాజిక వర్గాన్ని ఏకీకృతం చేసే ప్రయత్నం చేశారు. 2018లో వికాస్‌శీల్ ఇన్సాన్ పారీని స్థాపించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌లో చేరి పోటీ చేసినప్పటికీ ఖాతా తెరవలేద2020 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ఎన్డీయే కూటమి తరఫున పోటీ చేయగా.. వీఐపీ తరఫున నలుగురు అభ్యర్థులు విజయం సాధించారు. ఎన్నికల్లో ఓడిపోయిన సహనీకి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన భాజపా.. పశుసంవర్ధక, మత్స్యశాఖ అప్పగించింది. అయితే, ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే మరణించడం, మరో ముగ్గురు 2022లో భాజపాలో చేరిపోవడంతో పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. సహనీ ఎమ్మెల్సీ పదవి కూడా ముగియడం, మరోసారి భాజపా అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన మంత్రి పదవికి దూరమయ్యారఅదే వ్యూహం.. మహాగఠ్‌బంధన్‌లో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు సీట్ల పంపకాల కోసం కుస్తీ పడ్డాయి. చివరకు ఈ వ్యవహారం కొలిక్కి వచ్చింది. ఈ క్రమంలోనే నిషాద్ వర్గానికి మరింత చేరువయ్యేందుకు ప్రయత్నించిన విపక్ష కూటమి.. వీఐపీని తమ వైపు ఆకర్షించేందుకు వ్యూహాలు రచించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి పదవి హామీ ఇవ్వడం ద్వారా.. గతంలో ఎన్డీయే వైపు మొగ్గు చూపిన ఈ వర్గం ఓటర్లు ఈసారి తమకు మద్దతుగా నిలుస్తారని ఆశిస్తోంది.

# 21ఏళ్ల న్యాయ పోరాటంలో నెగ్గినా వితంతువుకు చేరని పరిహారం



**దిల్లీ,అక్టోబర్ 23,(మనసులోమాట)** రైలు ప్రమాదంలో భర్తను కోల్పోయిన మహిళ తనకు రావాల్సిన పరిహారం కోసం 21ఏళ్ల పాటు న్యాయపోరాటం చేసి చివరకు విజయం సాధించారు. అయితే, ఆ సమాచారం ఆమెకు చేరకపోవడం, కోర్టు వద్ద ఉన్న చిరునామాలో నివసించకపోవడంతో రైల్వే శాఖ బాధిత మహిళకు పరిహారం మొత్తాన్ని అందజేయలేకపోయింది. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టుకు తెలుపగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం జారీ చేసిన ప్రత్యేక ఆదేశాలతో పోలీసులు, రైల్వే అధికారులు ఆమె జాడ కోసం జల్లెడపట్టి ఎట్టకేలకు ప్రస్తుత చిరునామా కనుగొన్నారు. గ్రామ సర్పంచి ద్వారా నిర్ధారించుకుని త్వరలోనే బాధితురాలికి పరిహారం అందజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బిహార్‌కు చెందిన సంయుక్తా దేవి భర్త విజయ్‌సింగ్ 2002 మార్చి 21న భఖ్తియార్‌పుర్ స్టేషన్‌లో భగల్‌పుర్-దానాపుర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కే క్రమంలో తొక్కిసలాట వల్ల కిందపడి మృతి చెందారు. పరిహారం చెల్లించాలన్న బాధితురాలి అభ్యర్థనను తొలుత రైల్వే క్లెయిమ్స్ ట్రైబ్యునల్, ఆ తర్వాత పట్నా హైకోర్టు తిరస్కరించాయి. విజయ్ సింగ్ మానసిక స్థితి సరిగాలేదన్న సాకును చూపాయి. మతిస్థిమితం లేకపోతే టికెట్ కొనుగోలుతో పాటు గమ్యస్థానానికి వెళ్లాల్సిన రైలు వద్దకు రావడం వరకు ఎలా సాధ్యమైందని సుప్రీంకోర్టు ప్రశ్నించిందిబాధితురాలికి రూ.4లక్షల పరిహారాన్ని పిటిషన్ వేసిన తేదీ నుంచి ఏడాదికి 6శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని రైల్వేశాఖను 2023 ఫిబ్రవరి 2న ఆదేశించింది. సంయుక్తా దేవి తరఫు న్యాయవాది మృతి చెందడంతో ఈ తీర్పు విషయం ఆమెకు చేరలేదు. పరిహారం చెల్లించేందుకు ఎంతగా ప్రయత్నించినా ఆమె నుంచి స్పందన లేకపోవడంతో సుప్రీంకోర్టుకు రైల్వే శాఖ నివేదించింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం చొరవ తీసుకుని ఆమె ఆచూకీ కోసం పోలీసులు, రైల్వే అధికారులను ఆదేశించింది. రెండేళ్ల అన్వేషణ తర్వాత... ప్రస్తుతం ఆమె నివసిస్తోన్న గ్రామం వివరాలు తమకు అందాయని పోలీసు ఉన్నతాధికారులు సర్వోన్నత న్యాయస్థానానికి వివరించారు. బాధితురాలి బ్యాంకు ఖాతాలో పరిహారం మొత్తం జమ అయ్యేలా చూడాలని రైల్వే శాఖకు ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను నవంబరు 24న చేపట్టనున్నట్లు పేర్కొంది.

# కూతురి కల..తండ్రి సంకల్పం: ఆ నాణేల వెనక మనసును హత్తుకునే కథ

**దిల్లీ, అక్టోబర్ 23,(మనసులోమాట):** అడక్క అడక్క కూతురు ఒక కోరిక కోరిందని.. అది తీర్చడం తన వల్ల అయ్యే పని కాదని తెలిసినా ఆ తండ్రి నిరాశపడలేదు. తన స్థాయికి అది భారమే అయినా దానిని తీర్చేందుకు ఆరు నెలలు ఒక్కో అడుగు వేశాడు పేదరికం వెక్కిరింతను లెక్కచేయకుండా తన బిడ్డ కలను నెరవేర్చాడు. మనసుకు హత్తుకునే ఈ ఘట్టానికి ఛత్తీస్‌గఢ్‌లోని జశ్‌పుర్ జిల్లాలోని షోరూమ్ వేదికైంది. ఇంతకీ విషయం ఏంటంటే..?ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బజరంగ్ రామ్ ఒక రైతు. ఆరుగాలం కష్టపడితే కుటుంబ సభ్యులకు పట్టెడన్నం పెట్టే పరిస్థితి ఆయనది. అయితే ఆయనకు కూతురు చంపా భగత్ అంటే మాత్రం వల్లమాలిన ప్రేమ. తనకొక స్కూటర్ కావాలని ఓసారి తండ్రి ముందు తన ఇష్టాన్ని వెల్లడించింది. అది కొనాలంటే లక్ష రూపాయలు కావాలి. చేతిలో చూస్తే కొన్ని చిల్లర పైసలు తప్ప వేలకువేలు బజరంగ్ వద్ద లేవు. కానీ ఆయన మాత్రం తన కుమార్తె ఇష్టాన్ని తీర్చాలని నిశ్చయించుకున్నారు. ఇక అప్పటి నుంచి అదే తన లక్ష్యమైంది. అందుకోసం సంపాదించిన దాంట్లో రోజూ కొన్ని నాణేలను ఒక బ్యాగ్‌లో వేయడం ప్రారంభించారు ఆరు నెలల పాటు దాచిన సొమ్మును తీసుకొని ధన్‌తేరస్ రోజున జశ్‌పుర్‌లోని షోరూమ్‌కు వెళ్లారతన బ్యాగ్‌లోని నాణేలను సిబ్బంది ముందు పోసి , తాను స్కూటర్ కొనాలనుకుంటున్నట్లు చెప్పారు. ఆ నాణేల మూటను చూసి అక్కడివారంతా ఆశ్చర్యపోయారు. ఆయన వాటిని ఎందుకు తెచ్చాడా.. అని షోరూమ్ డైరెక్టర్ ఆనంద్ గుప్తా ఆరా తీయగా ఈ తండ్రీకుమార్తె స్టోరీ తెలిసింది. కూతురు కల.. తండ్రి సంకల్పం తెలుసుకున్న వెంటనే ఆ నాణేలను లెక్కించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆ కుటుంబ సభ్యులను ఆహ్వానించి వారికి టీ ఇచ్చారు. "ఇదంతా డబ్బు గురించి కాదు. ఆ నిబద్ధత మనందరికీ స్ఫూర్తిదాయకం" అని గుప్తా పేర్కొన్నారుఇక లెక్కించిన నాణేలు రూ.40వేలు అయ్యాయి. మిగతా మొత్తం కోసం లోన్ తీసుకుంటామని బజరంగ్ చెప్పడంతో షోరూమ్ సిబ్బంది ఆ ప్రక్రియ అంతా పూర్తిచేశారు. తర్వాత హోండా యాక్టివా తాళం చెవిని



చంపాకు అందజేశారు. వాటిని తీసుకోగానే ఆమె ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయింది. ఇది నా జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజని కన్నీళ్లు కార్చేసింది. ఇక పండగ సందర్భంగా షోరూమ్ పెట్టిన ఆఫర్‌లో ఈ కుటుంబం ఒక మిక్సర్ గ్రైండర్‌ను కూడా దక్కించుకోవడం విశేషం. ఈ అద్భుతమైన ప్రయాణంలో అది వారికి దక్కిన

# స్నేహం అంటే అత్యాచారానికి లైసెన్స్ కాదు..

**దిల్లీ అక్టోబర్ 23,(మనసులోమాట)**పోక్సో కేసు విచారణలో భాగంగా దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. స్నేహం అంటే అత్యాచారం చేయడానికి లైసెన్స్ కాదని పేర్కొంది. తామిద్దరం స్నేహితులమని పేర్కొంటూ.. నిందితుడు ముందస్తు బెయిల్ కోరిన నేపథ్యంలో కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసిందిమైనర్ అయిన బాధితురాలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. కొన్నేళ్లుగా నిందితుడితో ఆమెకు పరిచయం ఉంది. ఆమెను అతడు తన స్నేహితుడి ఇంట్లో బంధించి, కొట్టి, లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. అయితే తామిద్దరం ఇష్టపూర్వకంగా ఆ బంధాన్ని కొనసాగించామని, ఎఫ్ఐఆర్ నమోదులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని నిందితుడు కోర్టును ఆశ్రయించాడు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఈ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారుగతంలోనూ నాలుగుసార్లు ఈ అభ్యర్థనను కోర్టు తిరస్కరించినప్పటికీ.. అతడు విచారణలో భాగం కాకపోవడాన్ని ప్రశ్నించారు. "బాధితురాలు, నిందితుడు స్నేహితులే అయినప్పటికీ.. బాధితురాలిపై పదేపదే అత్యాచారం చేయడానికి, స్నేహితుడి ఇంట్లో బంధించేందుకు, కనికరం లేకుండా కొట్టేందుకు స్నేహం ఎలాంటి లైసెన్స్ ఇవ్వదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఎఫ్ఐఆర్ నమోదు అలస్యమైందంటూ నిందితుడు చేసిన వ్యాఖ్యను తోసిపుచ్చింది. "భయం, తన మనసుకు తగిలిన గాయం కారణంగా ఈ ఘటన గురించి తల్లిదండ్రులకు చెప్పడానికి బాధితురాలు సంకోచించడం సహజమే" అని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణల తీవ్రత దృష్ట్యా బెయిల్ అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## ముందెవరి నెదిరించాలి?

అన్యాయంగా ప్రవర్తించే బలవంతుడైన శత్రువు, న్యాయంగా ప్రవర్తించే దుర్బలుడైన శత్రువుల్లో ఎవరి పైకి ముందుగా యుద్ధానికి వెళ్లాలన్నప్పుడు.. సాధారణం గా బలహీనుడిపై దాడి చేయాలని చాలా మంది అనుకుంటారు. దానికి కారణాలు గా.. వారిపై గెలుపు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, బలవంతుల సమూహంలోని వారిలో ఆత్మస్థైర్యాన్ని తగ్గించి.. స మూహంలో చీలికలు తెస్తుందని, బలహీనులపై యుద్ధంలో వనరుల వినియోగం తక్కువగా ఉంటుందని పలు కారణాలను చెపుతారుకానీ ఆచార్య చాణక్య, అన్యాయంగా పవర్తించే బలవంతునిపైకే ముం దుగా వెళ్యాలని చెపుతున్నాడు, దానికి కారణం.. అన్యాయంగా ప్రవర్తించే శత్రువును ఎదుర్కొనేందుకు ప్రకృతులు అంటే ప్రజలు సహాయపడతారు.. దేశ ప్రజలే కా దు.. బలవంతుడైన వానిచే భంగపడిన వా రంతా సహాయంగా నిలుస్తారు.బీ అదే బలహీనుడు, న్యాయవర్తనుడైన వేళ, ఆ రాజ్య ప్రజలు రాజుని ప్రేమిస్తారు. అతన్ని రక్షించడానికి బలంగా అడ్డుకుంటారు. ధర్మా త్మునిపై దండెత్తడానికి దేశ ప్రజలు కూడా సాయపడరు. అంతేకాదు, బలవంతుడైన వానిని ఓడిస్తే.. బలహీనుడు తానే ఓటమిని ఒప్పుకొని సంధికై చేయిచాస్తాడు. అయితే నాయకుడు నిబద్ధతతో నిలవాలి.. చివరిదాకా పోరాడగలననే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలి, అంటారాయన'ది ఆర్ట్ ఆఫ్ వార్'జీవితంలోనైనా, రాజకీయాల్లోనైనా, వ్యాపారంలోనైనా, యుద్ధాలలోనైనా.. రం గమేదైనా చాణక్య ఆలోచనా విధానం పరిస్థితిని స్పష్టంగా అంచనా వేసుకునేందుకు సహాయపడుతుంది. పోరాటంలో అడుగుపెట్టే ముందే నిజాయితీగా తన శక్తి యుక్తు లను, బలాబలాలను, ఎదురవబోయే అ డ్డంకులను విస్తృతంగా ఆలోచించడమే కా క శత్రువు బలా బలాలను అంచనా వేసుకోవాలి. నిజానికదే.. విజయ సాధనలో మొదటిమెట్టు. విజయ సా ధనలో.. మంచి స్నేహితు లు, సాధనా సంపత్తి, వ్యవహార దక్షత, రాజనీతి కుశల త ముఖ్యమైన సాధనాలు గా భారతం చెబుతుంది. అయితే నిర్ణయం తీసుకోవడంలో అహంకారం.. అప జయానికి మార్గం చూపుతుంది. ఈనాడు ఏ దేశ మూ స్వతంత్రంగా నిలదొక్కుకోలేదు. పరస్పరాధా రి తమే ప్రయోజనకరం. వ్యక్తి ఎదుగుదల లేదా దేశాభ్యుదయాన్ని చూచి ఇతరులు ఈర్ష్యాసూయలు చెందడం సాధారణవేఎదుగుదల నిష్పత్తిలో శత్రువులూ పెరుగుతారు. శత్రువు వ్యూహాలపై సరైన అవగాహన పెంచుకునే నాయకులు ఏనా డూ అపజయాన్ని పొందరు. బలవంతుడైన శత్రువు మనపై దండెత్తేందుకు అవకా శం కొరకు ఎదురు చూస్తుంటాడు.. అతనికా అవకాశం ఇవ్వకుండా ముందు గా దండెత్తుతేనే విజయావకాశాలు మెరు గ్గా ఉంటాయని 'ది ఆర్ట్ ఆఫ్ వార్' పుస్తక రచయిత.. యుద్ధవ్యూహ నిపుణుడు సన్ ట్జు చెపుతారు. వ్యాపారంలో, పరిశ్రమలో వ చ్చే మార్పులపై, పోటీదారుల కదలికలపై దృష్టి కేంద్రీకరించి మొదటగా స్పందించిన వారే విజయాన్ని సాధిస్తారు. వ్యాపారంలో లేదా రాజకీయాల్లో సమాన మనస్కులతో సంఘటించి బలీయమైన కూటమిగా ఏర్పడడం వల్ల పెద్ద శత్రువును ఎదుర్కోవడం సులువవుతుంది. అలాగే బలీయమైన శత్రువుకు సహాయపడే మి త్రులను సామదానభేద దండోపాయాలను ఉపయోగించి అతని నుంచి విడదీ యడం వల్ల శత్రువు బలహీనుడౌతాడుకుట్రలను తిప్పికొడుతభారతదేశం ఆర్థికంగా, వైజ్ఞానికంగా, నైపుణ్యాలపరంగా, శక్తి సామర్థ్యాల పరం గా వికసిస్తున్న సమయంలో భారతదేశ ప్రగతిని, చూచి సహించలేని దేశాలు భారతదేశానికి ఎన్నో ప్రతిబంధకాలను కల్పిస్తు న్నాయి. బాహిరంగా కొన్ని దేశాలు డబ్బులిచ్చి ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్స హించడం, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయి. అంతర్గతంగా దేశంలోని కొన్ని స్వార్థపర శక్తులు దేశద్రోహానికి పాలుపడుతూ.. అస్థిరతను సృష్టి స్తూ అశాంతికి ఆజ్యం పోస్తున్నాయి. అయి నా ఆ కుట్రలను తిప్పికొడుతూ భారత్.. సమున్నతస్థానాన్ని నిలుపుకుంటున్నది. దానికి కారణం.. దేశప్రయోజనాలు మాత్ర మే ముఖ్యమనుకునేబీ నిబద్ధత కలిగిన నాయకత్వమే. సౌకర్యవంతమైన వలయం లో ప్రశాంతంగా ఉండే నాయకుడు విజ య సాధకుడు కాలేడు. ప్రమాదమని తెలి సీ దానికి ఎదురీదగలిగిన నాయకుడే చరి త్ర సృష్టిస్తాడు. అతనినే అన్ని వర్గాల ప్రజ లు ఆదరిస్తారు. ప్రజాదరణ పొందేందుకు అనునిత్యం ప్రజలతో మమేకం కావాలి. భావవ్యక్తీకరణ నైపుణ్యాన్ని ప్రయత్న పూర్వకంగానైనా సంతరించుకోవాలి.నిరంతర కార్యాచరణశీలి యై తన బృందాన్ని ఉత్సాహం గా ముందుకు నడిపించాలి. అ త్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకో వడంలో ముందుం డాలి.బీ అందుబాటులో ఉన్న సమాచారాన్ని ప్రభావవంతంగా ఉపయోగించుకోవడం తెలిసి ఉండాలి. నిజానికి బాహ్య జగత్తులో సాధించే ఏ విజయమైనా అంతర్జగత్తులో నుంచి మాత్రమే వస్తుంది. నీవేం చేస్తున్నావో అది నీ వృత్తి.. ఎలా చేస్తున్నావనేది నీ ప్రవర్తన.. ఎందుకు చేస్తున్నావనేది అందులో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. దీనిని తెలుసుకున్న నాయకుడు ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించడమే కాక జీవన ప్రయోజనాన్ని గుర్తించిన వాడవుతాడు. ప్రతి ఆలోచన, ప్రతిచర్య, అంతి మ లక్ష్యం వైపు సాగితే విజయంతో కూడిన ఆనందం స్వంతమౌతుంది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ఇక మాకు 'చిట్టి'నే స్నేహితుడు.. కుటుంబ సభ్యుడు

2035.. బీజింగ్.. వాంగ్ తన ఇంటిలో ఒంటరిగా ఉన్నాడు. అయితే రెండు రోబోలు సహాయంగా ఉన్నాయి.. అతనికి కావాల్సిన అన్ని పనులు చేసిపెడుతున్నాయి.. కాఫీ కూడా తయారు చేసి ఇచ్చాయి. భోజనం కూడా తెచ్చాయి. వాటితో పిచ్చాపాటీ మాట్లాడాడు.. అనంతరం నిద్ర వస్తుందని చెప్పడంతో లైట్ ఆఫ్ చేసి తమ ప్రదేశానికి వెళ్లాయి.. ఇదంతా ఏదో సినిమా అనుకుంటున్నారా.. కాదు అచ్చంగా ఇలానే భవిష్యత్‌లో చైనా ఉండనుంది. ఈ ఏడాది ఆగస్టులో చైనా అధికారవర్గాలు %ూ×%ం అన్న విధానాన్ని విడుదల చేశాయి. ఇప్పటికే పలు రంగాల్లో అభివృద్ధి సాధించిన చైనా కృత్రిమమేధ రంగంలోనూ పైచేయి సాధించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగానే 2035 కల్లా ఈ రంగంలో ఎలా అభివృద్ధి చెందాలన్న అంశంపై విధానపత్రాన్ని విడుదల చేసిఅన్నీ రంగాల్లోరోబోలకు



సంబంధించి చైనాలోనే ఎక్కువగా పరిశోధనలు జరుగుతున్నాయి. కేవలం పారిశ్రామిక రంగంలోనే కాకుండా రోజువారీ జీవితాల్లోనూ వీటిని తీసుకువచ్చేందుకు పరిశోధనలు ఊపందుకున్నాయి. పరిశ్రమలు, గృహాలు, ప్రభుత్వ కార్యకలాపాల్లో చేయూత, పిల్లలకు స్నేహితుడు, ఆర్థిక వ్యవహారాలు, శాస్త్ర, సాంకేతిక రంగాలు.. తదితర వాటిల్లో రోబోలతో పాటు కృత్రిమమేధను విరివిగా వినియోగించనున్నారుఎందుకు రోబోలకు ప్రాముఖ్యం పెరిగిందంటే. చైనాలో విద్యార్థులపై పాఠ్యాంశాల ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎక్కువమంది ఆటలు ఆడలేకపోతున్నారు. ఈ ఒంటరితనం నుంచి బయటపడేందుకు రోబోలను ఆశ్రయిస్తున్నారు. అలాగే తల్లిదండ్రులు కూడా ఉద్యోగాల్లో తలమునకలుగా ఉండటంతో పిల్లలతో గడిపే సమయం తగ్గిపోయింది. ప్రపంచానికి ఉత్పత్తుల కేంద్రంగా మారిన చైనాలో తగిన కార్మికులు దొరకడం లేదు. ఇతర దేశాల నుంచి నియమించుకునేందుకు చట్టాలు ఒప్పుకోవు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కర్మాగారాల్లో పనిచేసే రోబోలను ఎక్కువగా తయారు చేస్తున్నార ఇళ్లలో పనిచేసే రోబోల తయారీకీ ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయి.

# అమెరికాలో 'నో కింగ్స్' నిరసనలు.. ఎందుకీ పరిస్థితి?

రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత దూకుడుగా వ్యవహరిస్తున్న డొనాల్డ్ ట్రంప్ సంస్కరణల పేరుతో ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. వందలాది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లతో విరుచుకుపడుతున్నారు. ఆయన పాల నాతీరు, విధానాలపై అనేక దేశాలతోపాటు స్థానికంగానూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ట్రంప్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గతంలో నిరసనలు చేపట్టిన అమెరికన్లు.. 'నో కింగ్స్ పేరుతో అక్టోబర్ 18న మరోసారి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చారు. యాభై రాష్ట్రాల్లో దాదాపు 2500లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు చేపట్టనుండగా.. పలు ఐరోపా దేశాల్లోనూ వీరికి మద్దతుగా నిరసన కార్యక్రమాలు జరిగాయినో కింగ్స్.పాలనా సంస్కరణల నెపంతో ఎలాన్ మస్క్ నేతృత్వంలో డోజ్‌ను ఏర్పాటు చేసిన ట్రంప్.. వేలాది మంది ఉద్యోగులను తొలగించారు. జన్మతః పౌరసత్వం, ట్రాన్స్‌జెండర్ల రక్షణ, అక్రమ వలసలు తదితర అంశాల్లో కీలక మార్పులు చేశారు. ఈ క్రమంలో వలసదారులపై అధికారుల సోదాలు వివాదాస్పదంగా మారింది. దీనిపై స్థానికంగా నిరసనలు చేస్తున్న వారిని అడ్డుకునేందుకు అనేక రాష్ట్రాల్లో జాతీయ బలగాలను ట్రంప్ యంత్రాంగం మోహరించడం ఆందోళనలకు మరింత ఆజ్యం పోసింది. మొత్తంగా ట్రంప్ విధానాలు నిరంకుశంగా ఉన్నాయని ఆరోపిస్తున్న అమెరికన్లు.. అధ్యక్షుడికి వ్యతిరేకంగా 'నో కింగ్స్' పేరుతో నిరసనలు మొదలుపెట్టారు. అమెరికాలో రాజులు లేరని, అవినీతి క్రూరత్వానికి వ్యతిరేక పోరాటంలో వెనక్కి తగ్గమంటూ ప్రత్యేక వెబ్‌సైట్‌లో నిరసనల నిర్వాహకులు పేర్కొన్నారలక్షలాది మంది వీధుల్లో..అధ్యక్షుడు ట్రంప్ ఈ జూన్‌లో మిలిటరీ పరేడ్‌కు హాజరైన వేళ దేశవ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగాయి. లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి ట్రంప్ అజెండాకు వ్యతిరేకంగా గళమెత్తారు. సెనెట్ నేత చక్




షుమెర్, మరో చట్టసభ సభ్యుడు బెర్నీ సాండెర్స్ కూడా ఆ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది. మూడు వారాలుగా అనేక సేవలు నిలిచిపోవడం, లక్షల మంది ఉద్యోగులపై షట్‌డౌన్ ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితులన్నీ అమెరికన్లలో మరింత ఆగ్రహానికి కారణమవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ట్రంప్‌నకు వ్యతిరేకంగా మరోసారి దేశవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమయ్యారరాజును కాదు..ఈ నిరసనలను వైట్‌హౌస్‌తో పాటు రిపబ్లికన్లు తోసిపుచ్చారు. ఈ ర్యాలీల్లో పాల్గొనేవారంతా అమెరికా రాజకీయాలకు దూరంగా ఉండేవారేనని.. ఇవి 'హేట్ అమెరికా' నిరసనలని అన్నారు. తాజా ఆందోళనలపై ఇటీవల ట్రంప్ ఓ కార్యక్రమంలో స్పందిస్తూ.. వాళ్లు చెబుతున్నట్లుగా తాను రాజును కాదన్నారు. మరోవైపు తాజా నిరసనల నేపథ్యంలో ఆయా రాష్ట్ర గవర్నర్లు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యగా జాతీయ బలగాలను రంగంలోకి దించారు.

# విమర్శలు సహజమే.. ఎదుర్కోవడం నేర్చుకోవాలి



: ప్రస్తుత యువత సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, ఏదైనా చిన్న విమర్శ వచ్చినా తట్టుకోలేకపోతోంది. చాలామంది నెట్టింట్లోనే కాదు.. స్కూల్, కాలేజీ, ఆఫీసు ఇలా ఎక్కడైనా తమపై విమర్శలు వస్తే బాధపడుతూ కుంగిపోతున్నారు. వాటి గురించే ఆలోచిస్తూ మానసికంగా ఇబ్బందిపడుతున్నారు. దీనివల్ల ఆత్మస్థైర్యం తగ్గిపోయి.. చేయాలనుకున్న పనులు కూడా చేయలేక వెనకపడిపోతారు. అలా బాధపడుతూ కూర్చుంటే ఏ ఫలితమూ ఉండదు కదా! జీవితంలో ఎదగాలంటే విమర్శలను అధిగమించి ముందుకుసాగాల్సిందే. మరి వాటిని ఎదుర్కోవడం ఎలా అంటారా? ఈ టిప్స్‌ను పాటించి చూడండసానుకూలంగా.విమర్శలు రాగానే బాధపడొద్దు.. వాటిని సానుకూల దృక్పథంలో చూడటం అలవాటు చేసుకోవాలి. అప్పుడే విమర్శల నుంచి పాఠాలు నేర్చుకొని మరింత ఎదిగే అవకాశం లభిస్తుంది. ఏ విషయంలో విమర్శించారు. ఎందుకు విమర్శించారు? మరోసారి అలాంటివి రాకుండా ఏం చేయాలి? వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని వాటిని మెరుగుపర్చుకొనే ప్రయత్నం చేయాలిభావోద్వేగానికి గురికావొదుఎవరికి నచ్చినట్లు వారు విమర్శలు చేస్తుంటారు. వాటిని కేవలం విమర్శగానే చూడాలి. మనసుకు తీసుకుంటే బాధేస్తుంది. భావోద్వేగాలు దెబ్బతిని, మానసిక క్షోభ అనుభవించాల్సి ఉంటుంది. కాబట్టి.. విమర్శలకు, భావోద్వేగాలకు ముడిపెట్టకూడదు. అవి మీ సామర్థ్యాన్ని, ప్రతిభను నిర్ణయించవనే విషయం గుర్తుంచుకోవాస్పందించే ముందు.ఎవరైనా చెడుగా విమర్శిస్తే కోపం రావడం సహజమే. వెంటనే స్పందిస్తే విమర్శ నచ్చక మీకు మీరే వారితో గొడవకు దిగినట్లుగా ఉంటుంది. అందుకే, వెంటనే స్పందించొద్దు. కొంతసేపు ధ్యానం చేయండి. అంకెలు లెక్కపెట్టి చూడండి. మనసు నిర్మలమైతే.. ఆ విమర్శలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టవఅలా వదిలేయగొప్ప వ్యక్తులు.. మీ మంచి కోరుకునేవారు చేసేవి సద్విమర్శలే. వాటిని స్వీకరించి అభివృద్ధికి ఉపయోగపడేలా మలుచుకోవాలి. మీరంటే గిట్టనివాళ్లు చేసే విమర్శల గురించి అసలు పట్టించుకోవద్దు. వాటిని అలా వదిలేయండి. అప్పుడే మనసు ప్రశాంతంగా.. దృష్టి భవిష్యత్తు కార్యాచరణపై ఉంటాయిప్రశ్నించుకోండమీపై అనేక విమర్శలు వస్తుండొచ్చు. వాటిలో వేటికి స్పందించాలి? వేటికి స్పందించొద్దనే విషయాలపై మీకు మీరే ప్రశ్నించుకోండి. కొన్నిసార్లు తీవ్రమైన విమర్శలపై స్పందించాల్సి రావొచ్చు. వాటికి వివరణ ఇవ్వాల్సి ఉండొచ్చు. ఇక తెలియని వారు చేసే అనవసరమైన విమర్శలను అసలు పట్టించుకోవాల్సిన అవసరం లేదుచెడు విమర్శలు మంచివిమర్శలు వచ్చాయంటే.. మీరు తప్పు చేసినట్లు కాదు. మీ ప్రతిభపై, కంటెంట్‌పై కాకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తుంటారు. అవికూడా ఓ రకంగా మంచివే. వాటిలో మీ పనితీరు, వ్యక్తిత్వం, ప్రవర్తన గురించి తెలుస్తాయి

# ఇదేనా మన భారతం..!?లి


నిస్సహాయను నిలువునా కూల్చేసే నరరూపరాక్షసుడి
జుగుప్సాకర ప్రతాపం..!
ఏం జరుగుతోంది మన సమాజంలో..
రోజుకో కోణంలో
కనిపిస్తుందేమిటి
మనిషి నైజం
ఏదో రూపంలో
ఆడకూతురుపై దౌర్జన్యమేనా..
మనం నేర్చిన చదువు..
గురువులు చెప్పిన బుద్దులు..
పెద్దలు బోధించిన సుద్దులు..
చిన్నతనంలో అమ్మానాన్న
నేర్పిన పాఠాలు..
తాతలు బామ్మలు
చూపిన బాటలు..
జీవితంలో అనుభవాలు నేర్పిన గుణపాఠాలు...
సంస్కృతి నేర్పిన సంస్కారం..
రామాయణం
చూపిన మార్గం..
ఏమైపోయాయి ఇవన్నీ..!?

అసలు ఏమిటీ విపరీతం..
ఏమైపోయింది
మనిషిలోని ఇంగితం..
అమ్మ,అక్క,చెల్లి,వదిన,
భార్య..కూతురు..
ఎవరూ గుర్తు రారా..
మనవరాలి వయసున్న పిల్ల..
మనవరాలే అని చెప్పి
అంతటి దుర్మార్గమా..?

అసలు అడిగేవాడే లేడనా..
నీలో మానవతే లేదనా..
ఎప్పుడో రాక్షసులు
ఇలా చేశారని..
రాతి యుగంలో
సంస్కారం ఎరగని
మనుషులు అలా ప్రవర్తించేవారని విన్నాం..
ఛీ అనుకున్నాం..
ఇప్పుడు చూస్తున్నాం..
ఛీదరించుకుంటున్నాం..
ఛీత్కరించుకుంటున్నాం..!
ఓ మనిషి
పశువుగా మారి..
చిన్నారిని..
ఇంత కర్కశంగా..
మంచి మరచి..
విజ్ఞత విడిచి..
విచక్షణ విస్మరించి..
మానవతను మంటగలిపి..
దానవతను కలగలిపి..
దౌర్జన్యం చేయడం..
నీచం.. హేయం..
(అతడు ఆత్మహత్య చేసుకుని
ఉండవచ్చు గాక)
అయితే ఇలాంటి అకృత్యాలు
ఇప్పుడే మొదలు కాదు..
కాని తుది కావాలి..
ఇలాంటి పైశాచికాలకు
ఇక చరమగీతం పలకాలి..
ప్రభుత్వాలు కదలాలి
న్యాయస్థానాలు స్పందించాలి..
ఇలాంటి నేరాలలో
ముష్కరులను
సత్వరమే శిక్షించాలి..
రేపు మరో రాక్షసుడు లేవకుండా..
ఎల్లుండి ఇంకో అకృత్యానికి
తావు లేకుండా..
కఠిన దండన..
వచ్చినా రాకున్నా..
కర్కోటకులలో పరివర్తన..
అది రేపటి
మరో కంటకులకు
కావాలి హెచ్చరిక..
ఇదే..ఇదే..
ఈ వేదభూమిలో
ప్రతి తల్లి పొలికేక..!

# సొంత కరెన్సీ లేదు.. కానీ, ఆ దేశం భూతల స్వర్గం

ఆ దేశానికి సొంత కరెన్సీ లేదు. దేశం మొత్తం వెతికినా ఒక్క విమానాశ్రయం కనిపించదు. కనీసం సొంత భాష కూడా లేదు. కానీ, ప్రపంచంలోని ధనిక దేశాల్లో ఒకటి. బ్రిటన్ కంటే ముందు వరుసలో ఉంది. ఇదంతా వింటుంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. నిజమే.. స్విట్జర్లాండ్, ఆస్ట్రియాల మధ్య ఆ దేశం ఓ రత్నంలా వెలుగులీనుతోంది. అదే లిక్టన్‌స్టైన్ ఐరోపా వండర్ ల్యాండ్‌గా ఖ్యాతి గడించింది. అభివృద్ధి చెందేందుకు దేశ పరిమాణం, సొంత నియమాలు అవసరం లేదని నిరూపించిం మధ్యయుగం నాటి కట్టడాలకు ప్రసిమధ్యయుగం నాటి కట్టడాలకు లిక్టన్‌స్టైన్ ప్రసిద్ధి. ఆస్ట్రియా– స్విట్జర్లాండ్ మధ్య 160 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంటుంది. పర్వత సానువుల మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో అందర్నీ ఆకట్టుకుంటోంది. వాడుజ్ కేంద్రంగా పాలన సాగుతుంది. సెమీ డెమొక్రటిక్ దేశం. జనాభా దాదాపు 30 వేలు. చాలా మందికి ఈ దేశం ఉన్నట్లే తెలియదు. ఇక్కడి ప్రజలకు ప్రత్యేకంగా భాష ఏమీ లేదు. జర్మన్ భాషనే మాట్లాడతారు. వేరే దేశాలకు వెళ్లాలన్నా విమాన సదుపాయం ఉండదు.సిట్జర్లాండ్ కరెన్సీ ఫ్రాంక్‌నే ఇక్కడ కూడా ఉపయోగిస్తారు. అయినప్పటికీ.. ఈ ప్రపంచంలోనే ధనికమైన, సురక్షితమైన దేశాల్లో ఒకటిగా లిక్టన్‌స్టైన్ నిలుస్తోంది. జీవితాంతం పని చేయకపోయినా.. సుఖంగా బతికేంత డబ్బు అందరి దగ్గరా ఉంటుంది. అందుకే తమ అభిరుచులకు అనుగుణంగా నచ్చిన వ్యాపకాలు పెట్టుకుంటూ ఇక్కడి ప్రజలు సంతోషంగా జీవిస్తుంటారు. ప్రధానంగా పర్యాటకం, ఐటీ, తయారీ రంగాల ద్వారా ఆదాయం సమకూరుతుంది. పన్నులు కూడా నామమాత్రమే100 మంది పోలీసులే..చాలా మంది తమ సంపద



గురించి అందరికీ చెప్పాలని ఆరాటపడుతుంటారు. కానీ, అక్కడి ప్రజలు దానిని చిన్నతనంగా భావిస్తారు. పరస్పరం గౌరవిం చుకుంటూ జీవనం సాగిస్తారు. అంతేకాకుండా నేరాల రేటు చాలా తక్కువ. దేశం మొత్తం మీద కేవలం ఏడుగురు మాత్రమే జైల్లో ఉన్నారంటే అక్కడి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా అక్కడి శాంతిభద్రతలను కాపాడేందుకు ఉండేది కేవలం 100 మంది పోలీసులే. రాత్రి పూట ఇంటికి తాళాలు కూడా వేయరట. ఇవన్నీ వింటుంటే కనీసం ఒక్కసారైనా అక్కడికి వెళ్లాలనిపిస్తోందా..!

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శుక్రవారం 24 అక్టోబర్ 2025


# ప్రకృతి అందాలుతో పర్యాటకులును పరవశింప చేస్తున్న రేవుపోలవరం

**పోలవరం తీరానికి పెరుగుతున్న సందర్శకులు**

**పర్యాటక అభివృద్ధికి స్థానికులు డిమాండ్**



**ఎస్. రాయవరం, అక్టోబరు23,(మనసు లో మాట)**:ప్రశాంత మైన వాతావరణం, చుట్టూ ప్రకృతి సిద్దమైన అందాలు, విశాలమైన సాగరతీరం, ఉవ్వెత్తిన ఎగిసి పడేసముద్రపు అలలు, సముద్ర మధ్యలో నిర్మించిన జెట్టీ తో పర్యాటకులును విశేషంగా ఆకర్షిస్తుందీ అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలంలోని రేవుపోలవరం సాగరతీరం. ప్రతిఏటా కార్తీక మాసంలోనే కాకుండా ఏడాది పోడుగునా ఇక్కడ సేద తీరేందుకు గాను పలుజిల్లాలు నుండి పర్యాటకులు తరలివస్తుంటారు. పెద్దగా అటుపోట్లు లేని సముద్రతీరంగా పేరుండటంతో ఇక్కడ బీచ్ పర్యాటకంగానే కాకుండా పిక్నిక్ స్పాట్ గా జిల్లా ప్రజలుకు గుర్తింపు పొందింది.చుట్టూ కొబ్బరితోటలు అందాలుతో ఆహ్వానిస్తుంది రేవుపోలవరం.కనులు ముందు ఉప్పొంగే కడలిఅందాలను చూసి మనస్సు బడలిక తీరుతుంది.సముద్రం లో సుమారు రెండువందలమీటర్లు లోఉన్న జెట్టీ వంతెన పై నిలబడితే సముద్రంమధ్యలో ఉన్న అనుభూతి లభిస్తుంది.చుట్టుపక్కల జిల్లాలు నుండివచ్చే సందర్శకులుతో తీరం కళకళలాడుతుంది.తీరంలోని అందాలను అస్వాదించేందుకు వేలాది మంది పర్యాటకులు ఇక్కడకు తరలివస్తున్నారు.సముద్ర తీరంలో ఏర్పాటు చేసిన శివపార్వతులు విగ్రహాలు విశాఖ కైలాసగిరి మాదిరిగా ఆకట్టుకుంటున్నాయి.సముద్రపు అలలు కొండను ఢీకొన్నప్పుడు ఏర్పడే ఆకృతులు, తీరంలో ఉన్న పూరాతన రాధమాధవస్వామి ఆలయం, తీరంలో ఉన్న జెట్టీ సందర్శకులుకు కనువిందు చేస్తున్నాయి.ఇక్కడకు విహార యాత్రకు వచ్చేవారీలో ఎక్కువ మంది ఇక్కడే వంటలు వండుకుని వనసమారాధనచేస్తుంటారు. రేవుపోలవరం తీరం పిక్నిక్ స్పాట్ గానే కాకుండా ఫోటో గ్రఫీ కి అనువైన కేంద్రంగా గుర్తింపు పొందింది.ఈ సుందర సముద్రంతీరంలో ఎన్నో సినిమాలు షూటింగు జరుపుకున్నాయి. నాటి సింహాద్రి





నుండి గీతగోవిందం వరుకు ఎన్నోసినిమాలు తోపాటు పలు సిరియల్స్, షార్టు ఫిల్మ్స్ షూటింగ్ లు ఈతీరంలో జరిగాయి.ఉదయాన్నే వచ్చి సాయంత్రంవరుకు ఉత్సాహం గా గడిపి సంతోషంగా తిరుగుప్రయాణం అవుతుంటారు. పర్యాటకులు వింత అనుభూతులును కల్పిస్తున్న ఈ పర్యాటక కేంద్రం పర్యాటక శాఖ గుర్తింపు కునోచుకోక సదుపాయాలు కరువయ్యాయి. తీరంలో రెస్టారెంట్, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లువంటి సదుపాయాలు లేక పర్యాటకులు కు ఇబ్బందులు తప్పటంలేదు. ఏటా సముద్రపు రాకాసి అలలుకు పదుల సంఖ్యలో పర్యాటకులు ప్రాణాలు పొగొట్టుకుంటున్నారు. తీరంలో పర్యాటకులు తినిపడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు, చూపరులుకు ఇబ్బంది కల్గిస్తుంది. రేవుపోలవరం తీరానికి చేరుకునేందుకుపర్యాటకులు అడ్డురోడ్డ జాతీయ రహదారినుండి 9కిలో మీటర్లు ప్రయాణించాలి.తీరానికి బస్సుసదుపాయంలేక పోవటంతోఆటోలలో చేరుకోవాలి.సుమారు 12 కిలో మీటర్లుదూరంలో ఉన్న నర్సీపట్నంరైల్వేస్టేషన్ లో దిగి ఆటోలలో రేవుపోలవరం చెరుకోవచ్చు.

## ఎమ్మెల్యే కొణతాల చొరవతో ఎన్టీఆర్ హస్పెటల్ కు రెండు ఆటోమేటిక్ వాషింగ్ మిషన్లు



**అనకాపల్లి, అక్టోబర్ 23 (మనసులో మాట)**:అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చొరవతో సి ఎస్ ఆర్ నిధులు నుంచి రెండు ఆటోమేటిక్ వాషింగ్ మిషన్లు ఎన్టీఆర్ హస్పెటల్ కు సమకూరాయి. పరవాడ ఎస్ఎన్ఆఫ్ ఇండియా సంస్థ సహకారంతో గురువారం హాస్పటల్ సూపరింటేడెంట్ డాక్టర్ కృష్ణారావు కు రెండు ఆటోమేటిక్ వాషింగ్ మిషిన్ లు అందజేయడం జరిగింది. ఈ వాషింగ్ మిషన్ లు వల్ల హస్పెటల్ లోని డ్రెస్సులు, బెడ్ షీట్లు తదితర వస్తువులు శుభ్రం చేయడానికి ఆస్కారం ఉంటుందని ఎన్టీఆర్ హస్పెటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ళ రామచంద్రరావు అన్నారు. 5 లక్షల రూపాయలు విలువైన వీటిని అందుబాటులో తీసుకురావడానికి ఎమ్మెల్యే రామకృష్ణ కృషి కి రామచంద్రరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గొర్ల శేఖర్, తాడి శాంతి రామకృష్ణ, పుల్లంగుల రమేష్, డాక్టర్ డి.డి నాయుడు, ఆస్పత్రి సిబ్బంది దత్తు దివాకర్ తదితరులు

### హరిపురం గ్రామంలో 100 అడుగుల రోడ్డు కోసం గ్రామసభ



**అచ్యుతాపురం, (మనసులో మాట)హరిపురం,** రాంబిల్లి మండలం: హరిపురం నుండి మార్టూరు మీదుగా పూడిమడక రోడ్డు నకు నిర్మించనున్న 100 అడుగుల రోడ్డుకు సంబంధించి గ్రామసభ నిర్వహించబడింది. ఈ సమావేశంలో సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు. రోడ్ సర్వేకు ముందుగా రైతులకి పూర్తి వివరాలు తెలియజేయడం జరిగినది. భూములు కోల్పోయే రైతులకు తగిన టి డి ఆర్ బాండ్లు ఇచ్చే విధంగా భూసేకరణ చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. సభలో తహసీల్దార్ సత్యనారాయణ , ప్రాజెక్ట్ ఆఫీసర్ రోహిణి, సర్వేయర్ మాధవ్ , డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ , గ్రామ రెవెన్యూ అధికారి శశి పాల్గొని రైతులతో మాట్లాడారు. రోడ్డు అభివృద్ధి ప్రాజెక్టు ద్వారా గ్రామానికి మెరుగైన రవాణా సదుపాయాలు ఏర్పడతాయని అధికారులు తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆందోళనలు

**ఈనెల 28న నియోజక వర్గాల పరిధిలో, నవంబర్ 12న అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు**

వైయస్సార్సీపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను




**విజయనగరం:(మనసులో మాట):అక్టోబర్ 23:**మాజీ సీఎం వైయస్ జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వైయస్సార్సీపీ పోరాడుతుందని, కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,మేధావులతో కలిసి ఉద్యమిస్తామని వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను తెలిపారు. గురువారం విజయనగరం ధరంపురి తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం"పోస్టర్ ను ఆవిష్కరించారు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రస్తుతం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణతోపాటు ఈనెల 28న విజయనగరం జిల్లాలో 7 నియోజకవర్గాల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వివరించారు. నవంబర్ 24 నాటికి సంతకాల సేకరణ పూర్తవుతుందని, ఆ సంతకాల ప్రతులను మాజీ సీఎం వైయస్ జగన్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రాష్ట్ర గవర్నర్‌కి అందజేస్తారని తెలియజేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు అప్పజెబుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, మాజీ సీఎం వైయస్ జగన్ నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలనే డిమాండ్ పై ప్రజల్లోనూ చైతన్యం తీసుకురావాలని వైయస్సార్సీపీ సంకల్పించింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆందోళనను ప్రజల అభిప్రాయంగా కోటి సంతకాల రూపంలో రాష్ట్ర గవర్నర్‌కి సమర్పించడం జరుగుతుంది. ఈ కోటి సంతకాల సేకరణలో భాగంగా విద్యార్థులు, ఉద్యోగులు, మేథావులు, ప్రజల మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించనున్నాం. ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా భవిష్యత్తు తరాలు ఏవిధంగా నష్టపోతున్నాయో తెలియజేస్తాం. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కోటి సంతకాల ఉద్యమం మొదలవగా, ప్రజలంతా స్వఛ్ఛందంగా ముందుకొచ్చి మద్దతు ప్రకటిస్తున్నారు.. అన్ని ప్రజా సంఘాలు, మేథావులు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇది రాజకీయాలకు సంబంధించిన విషయం కాదు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకి సంబంధించిన అంశం. అందరూ చేయిచేయి కలపాల్సిన అవసరం ఉంది. అన్ని వర్గాల ప్రజలను, అన్ని రాజకీయ పార్టీలను, అన్ని ప్రజా సంఘాలను, ఉద్యమ నాయకులను ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాం..ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శులు కెవివి సూర్యనారాయణ రాజు ,నేక్కల నాయుడు బాబు ,జిల్లా ఉప అధ్యక్షులు అచ్చం నాయుడు ,ముకల కస్తూరి , ప్రధాన కార్యదర్శులు నరసింహ మూర్తి ,రవి , ఇప్పలి అనంత, జిల్లా అధికారి ప్రతినిధి కనకల రఘురామారావు , సోషల్ మీడియా అధ్యక్షులు వాసు నాయుడు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రముఖ శిల్పి పరమేశ్వరరావు షష్టిపూర్తి మహోత్సవం



**అనకాపల్లి, అక్టోబర్ 23 (మనసులో మాట)**:అనకాపల్లి అమ్మ ఫంక్షన్ హాల్ లో గురువారం ప్రముఖ శిల్ప కళాకారులు విల్లూరి వెంకట పరమేశ్వరరావు షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది పరమేశ్వరరావు దంపతులకు పలువురు ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్,శ్రీ నూకంబిక దేవస్థాన మాజీ చైర్మన్ కొణతాల వెంకటరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, విశాఖ శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ, శ్రీ భోగలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పలకా రాము, పీవీ జగన్ మోహన్రావు, పలకా సత్యనారాయణ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎల్లపు చంద్రమోహన్, రోటరీ క్లబ్ ప్రతినిధి బుద్ధ రమణాజీ తదితరులు పరమేశ్వరరావు దంపతులకు శాలువా లతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దిబ్బవీధి శ్రీ సీతారామ దేవస్థానం సభ్యులు, విజయరామరాజుపేట గ్రామ కమిటీ సభ్యులు, శిల్పులు కళాకారుల సంక్షేమ సంఘ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పరమేశ్వరరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యశ్రీ నిధులు వెంటనే విడుదల చేయాలి



**(మనసులో మాట అక్టోబర్ 23 పరవాడ):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలు సెప్టెంబర్ 24 నుండి ఓపి అక్టోబర్ 10 నుండి ఎమర్జెన్సీ సేవలు, నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన పరవాడలో సిఐటియు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నెట్వర్క్ ఆసుపత్రిలో ఆరోగ్య సేవలు బంద్ కావడంతో పేదలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అత్యవసర సేవలు నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ రాష్ట్రవ్యాప్తంగా 2700 కోట్లు బకాయి పెట్టిందన్నారు. యాక్సిడెంట్ కేసులు, గర్భిణీలు సొంత ఖర్చులతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గని శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రైవేటీకరణ విధానాలను ఇప్పటికైనా మానుకోవాలని ప్రభుత్వాన్ని గనిశెట్టి హెచ్చరించారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య సేవలను మెడికల్ కాలేజీలను ప్రభుత్వ రంగంలోనే నడిపించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కర్రీ పోతి నాయుడు, పి చిన్నారావు, దూళి దేముడు, వై వెంకటరమణ, ఎస్.అప్పలరాజు, కొల్లు రాము తదితరులు పాల్గొన్నారు


### బాక్సింగ్ లో జిల్లాకు నాలుగు రాష్ట్ర స్థాయి మెడల్స్



**విజయనగరం:(మనసులో మాట)అక్టోబర్ 23**:ఇటీవల రాజమండ్రిలో జరిగిన స్కూల్ గేమ్స్ లో జిల్లా నుండి అండర్ 14, అండర్ 17, అండర్ 19 కేతగిరీలలో బాక్సింగ్ పోటీలలో పాల్గొనగా అందులో అండర్ 17 లో పి. దుర్గాప్రసాద్ (46 కేజీలు విభాగంలో), బి సచిన్ (75 కేజీలు విభాగంలో) రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. వీరిద్దరూ ఈనెల 28 నుండి అరుణాచల్ ప్రదేశ్ లో జరగనున్న జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు 24వ తేదీన బయలుదేరి వెళ్లనున్నారు.

# జాతీయస్థాయిలో విజయనగరం కీర్తి

**విజయనగరం:(మనసులో మాట):అక్టోబర్ 23**:సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 2 వరకూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలిలో వీణ అవార్డుల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పౌరాణిక పంచమ పద్య నాటకపోటీల్లో విజయనగరం అక్కినేని సాంస్కృతిక సమాజం తరపున దర్శకుడు గవర సత్తిబాబు బృందం మోహినీ భస్మాసుర నాటకం ప్రదర్శించి నాలుగు బహుమతుల తో పాటు ఉత్తమ ద్వితీయ ప్రదర్శగా నిలిచి విజయం సాధించడం జిల్లా లోనికళాకారులకు,కళాభిమానులకు ఆనందం కలిగిందని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు ఆర్య సోమయాజులు కాశీపతిరావు స్మారక భవనంలో జరిగిన ఆత్మీయ సభలో ఆయన మాట్లాడుతూ విజయనగరం నుండి శ్యామలాంబా ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఆదికవి



నన్నయ్య బట్టు ఉత్తమ ప్రదర్శన సాదించడం గొప్ప విషయమని అన్నారు,పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్ల గోపాలరావు మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రధమ,ద్వితీయ శ్రేణి రెండు బహుమతులు విజయనగరం జిల్లాకు రావడం చాలా ఆనందం కలిగిందని అన్నారు,బహుమతులు పొందిన కళాకారులు గవర సత్తిబాబు, దాసరి తిరుపతి నాయుడు,కంది త్రినాథ్,కె. వి.పద్మలను అతిధులు సత్కరించారు ఈ సమావేశంలో వివిధ రంగాల ప్రముఖులతో పాటు సీనియర్ కళాకారులుచల్లా రాంబాబు,ధవళ సర్వేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, పెద్దింటి అప్పారావు,రౌతు వాసుదేవ రావు,అబ్బులు,తదితరులు పాల్గొన్నారు.

### నేడు చీడికాడ హై స్కూల్ లో విద్యార్థులకు పోటీలు

**చీడికాడ,( మనసులో మాట) అక్టోబర్ 23:**మండల కేంద్రమైన చీడికాడ హైస్కూల్లో మండస్థాయి వివిధ పోటీలు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు తెలిపారు ఆయన గురువారం మాట్లాడుతూ మండలంలో ప్రతి హై స్కూల్లో గురువారం విద్యార్థులకు వ్యాసరచన డిబేట్ క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం చీడికాడ హైస్కూల్లో మండస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు

# కంచర్ల మీడియా కార్యాలయంలో కాకర దివ్య జన్మదినవేడుకలు



**విశాఖపట్నం (మనసులోమాట) అక్టోబరు 23:** కంచర్ల మీడియా సంస్థలో పనిచేస్తున్న కాకర దివ్య జన్మదిన వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. విశాఖపట్నం, ఎంవీపీ కాలనీ, ఉషోదయ కూడలిలో గల కంచర్ల మీడియా ప్రదాన కార్యాలయంలో సీఈఓ శంకరనాయుడు సమక్షంలో దివ్య కేకు కట్ చేయగా తోటి ఉద్యోగులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులను సొంత మనుషులుగా చూసుకునే కంచర్ల మీడియా సంస్థల అదినేత డాక్టర్. కంచర్ల అచ్చుతరావు దివ్యకు నూతన చీర, స్వీట్స్ బహూకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.



# ఐటీ విశ్వనగరంగా విశాఖకు క్యూ కడుతున్న మరిన్ని ఐటి కంపెనీల



**గాజువాక (మనసులోమాట)అక్టోబర్23:** గాజువాక తెలుగుయువత ఆధ్వర్యంలో విద్యార్థులకు గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం చారిత్రాత్మకం పై అవగాహన కార్యక్రమం గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు , ఎక్సైజ్ మినిస్టర్ కొల్లు రవీంద్ర , ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు , విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి,హాజరయ్యారు.ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టు తెచ్చిన ఘనత చంద్రబాబు, లోకేష్ లదే అని యువతకు 1.88 లక్షల ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఇకనుండి రాష్ట్రంలో ఉండే యువత వేరే రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వెళ్ళనవసరం లేదని, మన రాష్ట్రంలోనే ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అని తెలిపారు. విద్యావంతులైన యువకులు దీనిని అర్థం చేసుకోవాలని కూటమి ప్రభుత్వానికి సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు.మరొక ముఖ్య అతిథి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు.ఐటీ శాఖ మంత్రి లోకేష్ కృషితో, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర ప్రభుత్వం సహకారంతో, ఐటీలో విశాఖను విశ్వనగరంగా మారబోతోందని, 30 ఏళ్లలో హైదరాబాద్ ఐటీ సాధించిన అభివృద్ధిని విశాఖ 10 ఏళ్లలోనే అందుకోబోతోందని కొనియాడారు.టీసీఎస్.కాగ్నిజెంట్. యాక్సెంచర్.సిఫీ.వంటి ఐటీ కంపెనీలను తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు లోకేష్ కే దక్కుతుంది. రాబోయే 20 ఏళ్లలో విశాఖను ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ రీజియన్ గా చేయాలని వీరిద్దరూ కృత నిశ్చయంతో ఉన్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్,ఏపీ గ్రీనింగ్ ఎండ్ బ్యూటీఫికేషన్స్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, గాజువాక కూటమి కార్పొరేటర్లు బోండా జగన్, రౌతు శ్రీనివాస్, లేళ్ళ కోటేశ్వరరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, కూటమి సీనియర్ నాయకులు, తెలుగుయువత అధ్యక్షులు మానపురం గణపతి,ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, భార్గవ్, అప్పలరాజు, సాయి, టేకేటి అప్పలరాజు, సుధీర్ రెడ్డి, దాసరి గణేష్, గంతకోరు శీను, కాలేజీ విద్యార్థులు, తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న మత్స్యకారులకు హామీ

**విజయనగరం మాట):అక్టోబర్ 23**:విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం కొండరాజుపాలెం గ్రామానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు,పూసపాటిరేగ, తిప్పలవలస గ్రామానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు మొత్తం ఎనిమిది మంది కుటుంబ సభ్యులతో కలిసి విశాఖపట్నంలో ఉంటూ జీవనోపాధి నిమిత్తం కొద్ది రోజుల క్రితం బోటింగ్ ద్వారా చేపల వేటకు సముద్ర జలాల్లోకి వెళ్లి తెలియక బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి వెళ్లిపోవడంతో అక్కడ గస్తీ పోలీసులకు చిక్కి బందీలయ్యారు. వారితోపాటు చేపల వేటకు వెళ్ళిన మత్స్యకారుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు సదరు విషయాన్నిపార్లమెంట్ విజయనగరం సభ్యులుఎంపీ కి, ఎమ్మెల్యేఅధితి గజపతికి తెలియజేయగా, ఎంపీ ,ఎమ్మెల్యే లోకం నాగ మాధవి , ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు , విజయనగరం ఆర్డీవో తో కలిసి గురువారం విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ కు చేరుకున్నారు. సముద్ర జలాల్లో చిక్కుకున్న ఎనిమిది మంది మత్స్యకారుల



కుటుంబాలను కలిసి వారితో మాట్లాడి ధైర్యం చెప్పి, అలాగే విదేశాలలో ఉన్న ముఖ్యమంత్రికి విషయం తెలిపారు. ఈ విషయంపై స్పందించి కేంద్రంతో సంప్రదింపులు జరిపి మాకు, అధికారులకు సూచనలు ఇచ్చారు. వీలైనంత త్వరగా బందీగా ఉన్న ఎనిమిది మంది మత్స్యకారులను తిరిగి తీసుకొస్తామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

# జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోటవురట్ల(మనసులో మాట) అక్టోబర్ 23:** నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు సూచించారు.కోటవురట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెూంమంత్రి వంగలపూడి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఏడాది ఇప్పటివరకు మూడు జాబ్ మేళాలు నిర్వహించినట్లు తెలిపారు. డిసెంబర్ లో మరో మెగా జాబ్ మేళా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇక్కడ నిర్వహించిన జాబ్ మేళాలో 1740 ఖాళీలను భర్తీ చేయడానికి 18 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు స్పందన కరువు కోటవురట్లలో నిర్వహించిన జాబ్ మేళాకు స్పందన కరువైంది. 500 మంది అభ్యర్థులు కూడా రాలేదు. వర్షంతో పాటు సరైన ప్రచారం లేకపోవడం వల్లే అభ్యర్థులు రాలేదు. కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, పాయకరావుపేట నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడు, స్థానిక ఎంపీటీసీ పీవీ సూర్యారావు, టిడిపి నాయకులు జానకి శ్రీను, జానకి హరి, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# వైభవంగా పైడితల్లిఅమ్మవారి ఉత్సవాలు పరిసమాప్తి

**విజయనగరం(మనసులో మాట)అక్టోబర్ 23:** గతనల భ్కరోజులుగా పట్టణంలో జరుగుతున్న శ్రీపైడితల్లిఅమ్మవారి జాతరమహోత్సవాలు బుధవారంఉదయం రైల్వేస్టేషన్ దరి వనంగుడిలో దేవస్థానం ఆధ్వర్యంలో వేదపండితులు తాతారాజేష్ వర్మ, వి.నరసింహ మూర్తిశర్మ, టిఎవెన్ ప్రసాద్ శర్మలు పుణ్యాహవచనం,కలశారాధన, సూర్యనమస్కారాలు ,చండీపారాయణ ,అమ్మవారికి స్నపనాదికా(ం ్క్రమాలు నిర్వహించారు. ఆలయపూజారి బంటుపల్లివెంకటరావు, అర్చకులు పాల్గొన్నారు. నిర్వహించినచండీహెూమం ,పూర్ణాహుతి తో అత్యంతవైభవంగా ఉత్సవాలు పరిసమాప్తి చెందాయి.ఈకార్యక్రమంలోస్థానిక ఎంఎల్ఏ పూసపాటిఅదితి విజయలక్ష్మీగజపతి,ఎంఎల్ సి గాదెశ్రీనివాసులు నాయుడు దేవస్థానం సహాయకమీషనర్,కార్యనిర్వాహణాధికారిణి కె.శిరీష లు పూరా?హుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.



గతనలభ్కరోజులుగా పైడిమాంబదీక్షలు చేపట్టిన భక్తులు దీక్షవిరమణలు చేసారు.ఉత్సవాలు విజయవంతం కావడంలో సహకరించిన ప్రజలకు ,భక్తులకు,అధికార ,అనధికారులకు ,ధర్మకర్తల మండలి సభ్యులకు ,దేవస్థానం సిబ్బందికీ క్రుతజ్ఞతలు తెలిపుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉంటాయని అభిప్రాయాలు వ్యక్తంచేసారు. ముందురోజు రాత్రి కార్యక్రమాలలోభాగంగా ఉయ్యా -కంబాల ఉత్సవం ఘనంగానిర్వహించారు.ఆలయపూజారి బంటుపల్లి వెంకటరావు,తలయారి రామవరపు చినపైడిరాజు ఊయలపై అమ్మవారి ఉత్సవమూర్తిని ఒడిలో ఉంచుకుని ఉత్సవంలో పాల్గొన్నారు.సిరిమానోత్సవంలో పైడిమాంబను దర్శించుకోలేనిభక్తులు ఆలయానికి విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు చదురుగుడివద్ద ప్రత్యేక ఊయలపై ఉత్సవం నిర్వహించారు. అనంతరం మున మంగళ వాద్యాలతో అమ్మవారిని వనంగుడికిచెర్చారు.ఈఆలయంలి అమ్మవారు కొలువై ఉంటారు. ఈ ఉత్సవాలసంద ఠరేగాచదురు గుడి,వనంగుడివద్ద ప్రతిరోజు సాంస్కృతిక కారక్రమాలతో కళాకారులు భక్తులను ఆపలీలీట్టుకున్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగినమునగపాక



**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 23:**మండల కేంద్రం మునగపాక లో శ్రీ నందీశ్వర కళా ప్రాంగణం ఆవరణలో పెంటకోట మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలలో ధరించిన తరువాత మొట్టమొదటిసారిగా మునగపాకలో అయ్యప్ప స్వామి అంబలం పూజ ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ప్రత్యేకంగా అయ్యప్ప స్వామిని అరటి డొప్పలతో, ప్రత్యేకమైన పూలతో అలంకరించి అయ్యప్ప స్వామి వేదికను తయారు చేశారు. అయ్యప్ప స్వామి పై ప్రత్యేకమైన పాటలతో ఒకరినొకరు పోటీపడి పూర్తిగా సందడి చేశారు. మునగపాక, అచ్యుతాపురం, కసింకోట, అనకాపల్లి, పరవాడ మండలాల నుండి భక్తులు తరలివచ్చి అయ్యప్ప స్వామి పై ప్రత్యేక గీతాలాపనలు చేశారు. శ్రీ కాళేశ్వర భీమేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వెలవలపల్లి కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి అంబలంపూజలు తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

## భూరీ సర్వే పనులు సక్రమంగా జరిగేనా



**ఎస్. రాయవరం, అక్టోబర్ 23,(మనసులోమాట):** ఎస్. రాయవరం మండలంలోని పెనుగొల్లు గ్రామంలో జరుగుతున్న భూరీసర్వే పనులు పట్ల రైతులు పలుఅనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన భూ రీసర్వే పనులు పూర్తిగా తప్పుల తడకగా సాగడంతో రైతులుకు నేటికి ఇబ్బందులు కొనసాగుతున్నాయి. ప్రస్తుత పాలకులు రీసర్వేను కొనసాగిస్తుండటంతో రైతుల్లో అనుమానాలు వ్యక్తం అవుతన్నాయి. మండలంలోని పెనుగొల్లుగ్రామాన్ని రీసర్వేకు ఎంపిక చేయటంతో సర్వే, రివెన్యూసిబ్బందిపనులు జరుపుతున్నారు. గతంలో జరిగిన సర్వేలో రైతులు ఒకరిభూమి మరోకరికి నమోదు చేయటంతో పాటు విస్తీర్ణం తప్పుగా నమోదు చేసారు. మొదటివిడత తప్పులను సరిచేసేందుకు రెండు సార్లు రివెన్యూసదస్సులు నిర్వహించినా పూర్తిస్థాయి లో పొరపాట్లు సరిదిద్దుకో లేదు. తిరిగి రీసర్వే కొనసాగుతుండటంతో రైతుల్లో అందోళన కొనసాగుతుంది.

# కట్టుబోలు వాటర్ ట్యాంకకు భూమి పూజ

**రాంబిల్లి (మనసులో మాట) అక్టోబరు 23 :** మండలం లోని కట్టబోలు గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం ఓవర్ హెడ్ ట్యాంక్ ను నిర్మించేందుకు గ్రామపంచాయతీ పెద్దలు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ విభాగం అధికారులు గ్రామపంచాయతీ సభ్యులు ఈ నిర్మాణ కార్యక్రమానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. రెండు సంవత్సరాల క్రితం జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో 47 లక్షలతో ఇంటింటి కొళాయిలు పథకం చేపట్టారు. అయితే దీనికి పూర్వం గ్రామంలో అండర్ గ్రౌండ్ ట్యాంక్ ద్వారా మంచినీటి సరఫరా జరిగేది. మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలోసరఫరా లేకపోవడంతో ప్రభుత్వం మంజూరు చేసిన జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కొళాయిలతో తమ



మంచినీటి సమస్య పరిష్కారం కాగలదని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి, కూటమి పార్టీ నాయకులు అగ్రహారపు బాబురావు, వి నూక నాయుడు ఎం ప్రకాష్ రావు, డిపి సన్యాసిరావు నక్క నాగేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు సరిపల్లి మజీద్ కు నూతన కమిటీ



**పెందుర్తి(మనసులోమాట) అక్టోబరు 23:** అస్సలామ్ వా లేకుం వరహమతుల్లాహి ఓ బారకాతుహు పేరిట పెందుర్తి మండలం, సరిపల్లి గ్రామంలో గల మజీద్ అహలె ఏ హదీస్ మజీద్ కు నూతన కమిటీ ఏర్పాటైంది. మూడేళ్లు పోరాటం చేసి ఈ కమిటీని స్థానిక ముస్లిం సోదరులు సాధించుకున్నారు. రాబోయే కాలంలో మన తర్వాత తరానికి స్థిరమైన పునాది వేయాలనే సంకల్పంతో ఈ కమిటీని సాదించుకున్నట్లు సభ్యులు వెల్లడించారు. చివరకు ఆధర్మం ఓడి ధర్మం గెలిచి ఈ కమిటీ ఏర్పాటునకు వక్స్ బోర్డ్ అధికారి సరిపల్లి మసీదుకు విచ్చేసి పూర్వా పరాలు పరిశీలించి నూతన కమిటీకి ఆమోదం తెలిపారని చెప్పారు. న్యాయపరమైన రిపోర్టును తయారుచేసి సదరు ఒక్క వాక్ఫ్ అధికారి ఏపీ స్టేట్ వక్స్ బోర్డ్ అధికారికి నివేదిక పంపించారని. సదరు ఏపీ వక్స్ బోర్డ్ అధికారులు రాసి పంపిన రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించి తగు విచారణ చేసి షేక్ మహమ్మద్ సన్నాఫ్ షేక్ దావూద్ ప్రెసిడెంట్ గాను, మరో ఏడుగురు సభ్యులతో కమిటీకి సదరు ఏపీ వక్స్ బోర్డ్ చైర్మన్, సీఈఓ స్వయం సమక్షంలో ఈ నూతన కమిటీకి పగ్గాలు అప్పగించారన్నారు. ఈ విజయానికి దోహద పడిన మజీద్ ఏ అహ్లె హదీస్ జమాత్ సభ్యులకు, వక్స్ బోర్డ్ అధికారులకు పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకుంటూ ఈ సంతోషకరమైన విషయాన్ని తెలియపరుస్తున్నందుకు మిక్కిలి ఆనందంగా ఉందని ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ వెల్లడించారు.

## వర్షాల వల్ల కష్టాల్లో రైతులకు తోడైన యల్లపు రామప్పారావు మానవత్వానికి నిదర్శనం



**అచ్చుతాపురం,( మనసులో మాట) అక్టోబర్ 23,:** హరిపాలెం, మండల పరిధిలోని నాలుగు ఊర్ల రైతులు వర్షాల కారణంగా పొలాలకు వెళ్లే మార్గంలో నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతుల రాకపోకలు కష్టమైన సమయంలో, స్థానిక రైతు యల్లపు రామప్పారావు స్వయంగా నీరు జారీ చేసి మార్గాన్ని సులభతరం చేశారు. ఆయన మానవత్వ దృక్పథంతో తీసుకున్న ఈ చర్యకు గ్రామస్థులు అభినందనలు తెలుపుతున్నారు. కష్టకాలంలో ఇతరుల గురించి ఆలోచించే యల్లపు రామప్పారావు తీరుకు గ్రామ ప్రజలు “మానవత్వానికి మాదిరి” అని ప్రశంసలు కురిపించారు.

## మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన భీమరశెట్టి



**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 23:**మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బీమరశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు తో కలిసి అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి ఎలమంచిలి నియోజవర్గం సమస్యలపై ఆయనతో చర్చించినట్లు తెలిసింది. త్వరలోనే సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# కష్ట కాలంలో ఉన్న కార్యకర్తలకు జనసేన పార్టీ అండ

**క్రీయశీల కార్యకర్త శ్రీను కుటుంబ సభ్యులకు ప్రమాద భీమా చెక్కును పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ అందజేత**

**అనకాపల్లి, అక్టోబర్ 23 (మనసులో మాట):**అనకాపల్లి మండలంలోని రేబాక గ్రామానికి చెందిన జనసేన క్రీయశీల కార్యకర్త గోగడ శ్రీను ప్రమాదవశాత్తు మరణిస్తే, వారి కుటుంబ సభ్యులకు గురువారం ఐదు లక్షలు రూపాయలు పార్టీ ప్రమాదభీమా చెక్కు ను అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన నాడే కష్టకాలం లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలబడాలన్న ఉద్దేశంతో పార్టీ ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని భీమరశెట్టి రాంకీ అన్నారు. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి మండలం, రేబాక గ్రామానికి చెందిన ప్రమాదవశాత్తు మరణించిన క్రియాశీల కార్యకర్త గోగడ శ్రీను కుటుంబానికి జనసేన పార్టీ ప్రమాద బీమా ఐదు లక్షలు రూపాయల చెక్కును



అందజేసినట్లు బీమరశెట్టి రాంకీ తెలియజేశారు. అనంతరం ప్రమాద బీమా చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు కుటుంబ సభ్యులు లేని లోటు, కుటుంబ సభ్యుడి గా అండగా కొణిదల పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చదరం నాగేశ్వరావు, అధికసంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 222 మంది అభ్యర్థులు ఎంపిక



**కోటవురట్ల( మనసులో మాట) అక్టోబర్ 23:** మండల కేంద్రమైన కోటవురట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 222 మంది ఎంపికైనట్లు సంస్థ జిల్లా అధికారి గోవిందరావు తెలిపారు. జాబ్ మేళాకు మొత్తం 425 మంది అభ్యర్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. 18 కంపెనీలకు చెందిన ప్రతినిధులు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి అర్హులైన వారిని ఎంపిక చేసినట్లు వివరించారు.వీరందరికి నియామపత్రాలను అందజేసామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు నైపుణ్యతలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడు,పీఏసీఎస్ అధ్యక్షుడు వేచలపు జనార్ధన్, టిడిపి నాయకులు జానకి శ్రీను, జానకి హరి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షలతో చీడికాడ శివాలయంలో అభివృద్ధి పనులు



చీడికాడ, (మనసులో మాట) అక్టోబర్ 23 మండల కేంద్రమైన చీడికాడ శివాలయంలో ఐదు లక్షలతో అభివృద్ధి పనులు కమిటీ సభ్యులు చేపట్టారు ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ ధర్మకర్త గరిమల్ల ఈశ్వరరావు చర్మ గ్రామ ప్రజల సహకారంతో ఈ పనులు జరుగుతున్నాయి శివాలయం మొత్తం రంగులు వేస్తున్నట్లు కమిటీ సభ్యులు పరువాడ మహేష్ తెలిపారు

## ఎంపీ సి ఎం రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పలకా రవి

**అనకాపల్లి, అక్టోబర్ 23 (మనసులో మాట):**అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ సి ఎం రమేష్ ను భారతీయ జనతా పార్టీ (బిజెపి) అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పలకా రవి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గురువారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కార్యాలయం లో ఆయన ను రవి కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ పార్టీ ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కష్టపడి పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎం.ఎస్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బిజెపి రాష్ట్ర



కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, మండల నాయకులు రాజాబాబు, తాతబాబు, కాలేశ్వరం, శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లిలో సిని నటులు ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు




**అనకాపల్లి, అక్టోబర్ 23 (మనసులో మాట):**అనకాపల్లి వెంకటేశ్వర థియేటర్ ప్రాంగణంలో గురువారం పట్టణ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్వర్యంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభాస్ అభిమానుల కేరింతల నడుమ థియేటర్ అధినేత మళ్ల వెంకట్రావు ప్రభాస్ బర్తడే కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం థియేటర్లో పనిచేసే స్టాప్ కు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు జీ.వీ.ఎల్.ఎన్ రాజు, పట్టణ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్ష కార్యదర్శులు కాంద్రేగుల జోగేంద్ర, కొణతాల అరవింద్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, దంతులూరి కళ్యాణ్ కుమార్, సురేష్, ప్రభాస్ అభిమానులు, ఆళ్ళ ప్రసాద్, యు. అశోక్, భీమరశెట్టి నారి, బుద్ధ శివయ్య, మంగవరపు గణేష్, కార్తీక్, ఎస్. వి నరేష్, కార్తీక్ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల కోసం ర్యాలీ విజయవంతం చేయాలి

**ధర్మశ్రీ రాంబిల్లి (మనసులో మాట) అక్టోబరు 23 :** రాష్ట్రంలోని వైయస్సార్సిపి ప్రభుత్వం హాయములో తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సీఎం వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గాల కేంద్రాల్లో ఈనెల 28న మంగళవారం చేపట్టబోయే ర్యాలీను ప్రజలందరూ విజయవంతం చేయాలని ఎలమంచిలి నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ విజ్ఞప్తి చేశారు. ఆయన స్వగ్రామం మామిడివాడ వచ్చిన సందర్భంగా న్యూస్ విజన్



తో గురువారం మాట్లాడారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి పాలకులు ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి మెడికల్ కాలేజీ లను పి పి పి విధానం ద్వారా కార్

## రోలుగుంట సూరి సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పంచకర్ల



**పెందుర్తి(మనసులోమాట) అక్టోబరు 23:** పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో రోలుగుంట సూరి సినిమాకు సంబంధించిన ట్రేసర్, సినిమా పోస్టర్లను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపస్వి ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై విలేజ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఎమోషనల్ డ్రామాతో తెరకెక్కిస్తున్న సౌమ్య చాందిని పల్లా నిర్మాతగా అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో, హీరో హీరోయిన్లుగా నాగార్జున, ఆద్య రెడ్డి భావన నటించిన రోలుగుంట సూరి సినిమా మంచి విజయం సాధించి మంచి వసూళ్లు రాబట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రోమాల చంద్రశేఖర్, కిల్లి వెంకట సత్యనారాయణ,కోరాడ శ్రీనివాసరావు, కోన సోమేశ్వరరావు, కొల్లి కృష్ణ, తాటిపాముల శేఖర్, పల్లా రమణ, పల్లా సత్యనారాయణ , పల్లా గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నేత శ్రీరామ్మూర్తి జన్మదిన వేడుకలు

**శ్రీరామ్ మూర్తిని అభినందిస్తున్న ప్రగడ నాగేశ్వరరావు**

**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 23 :**మునగపాక క్లస్టర్ ఇన్చార్జ్ పెంటకోట శ్రీరామ్ మూర్తి జన్మదిన వేడుకలు తెలుగుదేశం నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ కార్యక్రమాల్లో నిబద్ధత తో పెంటకోట శ్రీరామ్ మూర్తి సేవలందిస్తున్నారని ఆయనమరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎలమంచిలి నియోజకవర్గం ఇన్చార్జ్, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,



మునగపాకమండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు పలువురు నేతలు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డు పనులు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



అచ్యుతాపురం, ( మనసులో మాట) **అక్టోబర్ 23:** అచ్యుతాపురం ఏపీఐఐసీ కార్యాలయంలో గురువారం రోడ్డు నిర్మాణ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఆర్డీవో అయేషా,మరియు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అచ్యుతాపురం%-%అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆర్డీవో కు సూచించారు. అవసరమైతే మ్యాన్ పవర్ పెంచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగ అధికారులతో రోడ్డుకు సంబంధించిన కల్వర్టు పనుల పురోగతిని తెలుసుకున్నారు.రోడ్డు నిర్మాణానికి సంబంధించిన తదుపరి సమావేశంలో డిజిటల్ రూపంలో పనుల ప్రగతి, ప్రణాళిక వివరాలను టెక్నాలజీ ద్వారా చూపించే విధంగా అధికారులు సిద్ధం కావాలని ఆయన సూచించారు. రోడ్డు పూర్తయ్యే వరకు రోజువారీ పనుల నివేదికలను ముందుగానే సిద్ధం చేయాలని కూడా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయం 18 మెట్ల ఏక శిల ప్రతిష్ఠ



**ఎస్.రాయవరం,**( మనసులో మాట) **అక్టోబర్23** మండల కేంద్రమైన ఎస్. రాయవరంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయంలో 18 మెట్లు నిర్మాణంకు గాను ఏకశిలను గురువారం ప్రతిష్ట చేసారు. ఆలయ నిర్మాణ కమిటీ అధ్వర్యంలో 18 మెట్లును ఒకే శిల తో ఏర్పాటు చేస్తున్నట్లు బోలిశెట్టి గోవిందరావు తెలిపారు. దీనిలో భాగంగా ఏకశిలను దేవాలయం ఎదుట అమర్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీనివాసరావు, సోమిరెడ్డి నూకరాజు,దూళి శ్రీను, ఎడ్ల వరహాలరావు, రాజుతదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యశ్రీ వైద్య సేవలు యథావిధిగా కొనసాగు తున్నాయి

▶ జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టింది

▶ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పీ ప్రియాంక

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** వివిధ పత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తల నేపథ్యంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలందించే క్రమంలో జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన చర్యలు చేపట్టిందని జిల్లా కోఆర్డినేటర్ పీ ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య సిబ్బంది అసోసియేషన్ పిలుపు మేరకు వైద్య సేవల నిలుపుదల సమ్మె కొనసాగుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ.250 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, అలాగే రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్, జీఎస్ఎల్ కాన్సర్ హాస్పిటల్ లలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఉచిత వైద్య సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. సమ్మె ప్రభావం కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవల ద్వారా రోగులను డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవలు కొనసాగిస్తున్న ఆసుపత్రులకు తరలించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందుకోసం వైద్యమిత్రాలు, టీమ్ లీడర్లను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని సూచించారు.

## మైనర్ బాలిక అత్యాచార ఘటనలో

# ముద్దాయిలు అరెస్టు

**- వివరాలు వెల్లడించిన సౌత్ జోన్ డీఎస్పీ ఎస్ భవ్య కిశోర్ -**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** రాజమహేంద్రవరం నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలోని మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సౌత్ జోన్ డీఎస్పీ ఎస్ భవ్య కిశోర్ మీడియాకు తెలిపారు. డీఎస్పీ కథనం ప్రకారం.. "నగరంలోని ఓ హాస్టల్ కు చెందిన మైనర్ విద్యార్థిని దీపావళి సామాన్లు కొనడానికి ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు బయటకు వెళ్ళగా, ఆ బాలికకు ముందుగా పరిచయం ఉన్న పాము అజయ్ అనే వ్యక్తి, అతని స్నేహితుడు అక్కడికి వచ్చి, భాదితురాలితో మాట్లాడి, వారు కుడా దీపావళి సామాన్లు కొనటానికి వెళ్తున్నట్లు మాయమాటలు చెప్పి మోటరు సైకిల్ పై ఎక్కించుకుని, ఆమెను ఆల్కాట్ గార్డెన్స్, రాజమహేంద్రవరం, రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్రీ గురు రెసిడెన్సి (లాడ్జి) కి తీసుకెళ్లారు. వారిలో ఒక వ్యక్తి లాడ్జి క్రింద ఉండగా, రెండవ వ్యక్తి అజయ్ లాడ్జి రూంలోకి తీసుకెళ్లి ఆ మైనర్ బాలిక పై అత్యాచారం చేశాడు. అనంతరం ఆ బాధితురాలిని ఆమె యొక్క వసతి గృహము వద్ద వదిలి వెళ్ళినట్లు, ఆ భాదితురాలి ప్రవర్తన గమనించిన వసతి గృహ నిర్వాహకురాలు, జరిగిన విషయాన్న తెలుసుకుని ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారు కూడా వచ్చి విషయాన్ని ఆమెను అడిగి తెలుసుకున్న తర్వాత పోలీసు స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు ఇచ్చారు. ఈ ఫిర్యాదు మేరకు పోక్సో కేసు స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషన్లో ఇన్‌స్పెక్టర్ పీ శివ గణేష్ కేసు నమోదు చేసి తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ ఉత్తర్వుల మేరకు సౌత్ జోన్ డీఎస్పీ ఎస్ భవ్య కిషోర్ సారథ్యంలో సీఐ పీ శివ గణేష్, ఎస్ఐ టీఎస్వీఎస్ శ్యాం సుందర్, పోలీసు సిబ్బంది సహాయంతో ఈ కేసులో ముద్దాయిలు అయిన ఏ1 పాము అజయ్ (ఆలమూరు మండలం జొన్నాడ అంబేద్కర్ కాలనీ), ఏ2 కాగితపల్లి సత్య స్వామి (రావులపాలెం మండలం రావులపాడు గ్రామం)లను ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో రాజమహేంద్రవరం, రైల్వే పార్సిల్ ఆఫీసు ఎదురుగా అనుమానాస్పదంగా తిరుగుతుండగా అరెస్ట్ చేశారు. 5వ ఏఎజ్జేసీఎం కోర్టులో హాజరు పరిచారు. సదురు కేసులో ముద్దాయిలను కేసు నమోదు చేసిన 24 గంటల లోపు ప్రతిభ కనబరిచి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న సీఐ పీ శివ గణేష్, ఎస్ఐ టీఎస్వీఎస్ శ్యాం సుందర్, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది హెచ్సీ బీఎంవీవీ భానుమూర్తి, పీసీలు ఎస్కే రబ్బాని, పీ మహేష్ కుమార్, యూ నాగబాబు, జే బాల సుబ్రహ్మణ్యంలను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ అభినందించారు" అని సౌత్ జోన్ డీఎస్పీ ఎస్ భవ్య కిశోర్ తెలిపారు. ఈ కేసు నమోదు అయిన వెంటనే పట్టణంలో ఉన్న అన్ని బాలికల వసతి గృహాల నిర్వాహకులకు తగిన సూచనలు ఇవ్వమని సంభందిత అధికారులకు తెలియజేశామన్నారు. శక్తీ టీం లను అన్ని బాలికల వసతి గృహాల వద్దకు పంపి వారికి అవగాహన కల్పించినట్టు తెలిపారు. లాడ్జి ఓనర్ లు అందరికి మైనర్ బాలురు, బాలికలకు రూములు ఇవ్వొద్దని హెచ్చరించామని, సదరు లాడ్జి మీద తగు చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చినట్టు డీఎస్పీ ఎస్ భవ్య కిశోర్ తెలిపారు.

## 25న 'వికాస' జాబ్ మేళా

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** "వికాస" ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని వికాస కార్యాలయం (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ జాబ్ మేళాలో ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుండి రూ.30 వేల వరకు వేతనం, అదనంగా ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సదుపాయాలు ఆయా సంస్థల నియమావళి ప్రకారం అందజేయబడతాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ కాపీలు తీసుకుని తప్పని సరిగా హాజరు కావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే లచ్చారావు సూచించారు. మరిన్ని వివరాల కోసం 7660823903 లేదా www.vikasajobs.com వెబ్‌సైట్‌లో సంప్రదించ వచ్చునని తెలిపారు.

## వర్షాలు.. అంతటా అప్రమత్తం

**తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ తూర్పు గోదావరి సర్కిల్ ఎస్ఈ తిలక్ కుమార్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బందిని పూర్తిగా అప్రమత్తం చేసినట్టు తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ తూర్పు గోదావరి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కే తిలక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం సర్కిల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ తూర్పు గోదావరి, తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, విశాఖపట్నం ఆదేశాల మేరకు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్‌లు 24 గంటల పాటు మూడు షిఫ్టులలో పనిచేసే విధంగా ఏర్పాటు చేశామని ఎస్ఈ తిలక్ కుమార్ తెలిపారు. భారీ వర్షాలు లేదా వరదల కారణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిన పక్షంలో, సమీపంలోని విద్యుత్తు సెక్షన్ కార్యాలయానికి గాని, టోల్‌ఫ్రీ నంబర్ 1912కు గానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి

## తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా

# కూటమి ప్రతిష్ఠ దెబ్బతీయడానికే కుట్ర

▶ జగన్ పాలనలోనే పేదల ప్రాణాలు పోయాయి

▶ మద్యం మాఫియాలో వైసీపీ నేతలే భాగస్వాములు

▶ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజం



**తణుకు (మనసులోమాట) అక్టోబరు 23...** అయిదేళ్ల లిక్కర్ మాఫియా అంశంలో ప్రజల దృష్టి మళ్లించడానికే జగన్‌మోహన్‌రెడ్డి కుట్రలకు ప్రణాళిక చేశారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజమెత్తారు. కల్తీ మద్యం ఫార్ములా తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేసి కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తయారు చేశారని ఆరోపించారు. గురువారం ఎమ్మెల్యే రాధాకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్ననాటి స్నేహితులైన జనార్ధనరావు, జోగిరమేష్‌లు నకిలీ మద్యానికి పక్కా ప్రణాళికలు చేశారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్‌మోహన్‌రెడ్డి తన గుప్పెట్లో పెట్టుకుని జె బ్రాండ్లు మాత్రమే తయారు చేసి దీని ద్వారా 30 వేల మంది ప్రాణాలను తీశారన్నారు. గత అయిదేళ్లలో సరఫరా చేసిన జె బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా లాబొరేటరీలు స్పష్టం చేశాయన్నారు. టాంజానియా, ఐవరీకోస్ట్, ఘనా, జాంబియా, మొజాంబిక్ దేశాల్లో జగన్‌మోహన్‌రెడ్డి సన్నిహితులు మద్యం వ్యాపారం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జంగారెడ్డిగూడెంలో కల్తీ నాటుసారా తాగి 27 మంది పేదల ప్రాణాలు పోతే కనీసం పోస్టుమార్టం చేయలేదని, విచారణ చేయకుండా కేసును పక్కదోవ పట్టించారని ఆరోపించారు. ఇటీవల ఏలూరులో ఒకరు చనిపోతే కూటమి ప్రభుత్వం పోస్టుమార్టం చేయించి విచారణ చేపట్టిందని గుర్తు చేశారు. ఏలూరు సంఘటనకు సంబంధించిన మద్యాన్ని ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ కల్తీ మద్యం కాదని నిర్ధారించిందన్నారు. జగన్ పాలనలో 3 లక్షల బెల్టు షాపులు నిడిస్తే కూటమి ప్రభుత్వం బెల్టు షాపులకు చెక్ పెట్టిందన్నారు. మద్యం ఏ స్థాయిలోనూ కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో ఆకస్మిక తనిఖీలు చేసి శాంపిల్లను సైతం సేకరించి పరీక్షలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు.

## మహిళలకు రక్షణ కల్పించలేని

# టీడీపీ కూటమి ప్రభుత్వం గద్దె దిగాలి

▶ ఈవీఎం ఎమ్మెల్యే చేతకాని తనం వల్ల రాజమండ్రిలో మహిళలపై అత్యాచారాలు

▶ 24 గంటలూ మద్యం విక్రయించి తాగించడం వల్ల మహిళలపై పెరిగిన అత్యాచారాలు

▶ మాజీ ఎంపీ మార్గాని భరత్

▶ జాంపేట బాలికల వసతి గృహం వద్ద జోరు వర్షంలో భరత్ ఆధ్వర్యంలో ధర్నా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** కూటమి ప్రభుత్వ అసమర్థ అరాచక పాలనలో రాష్ట్రంలో నిత్యం మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని మాజీ ఎంపీ, రాజమండ్రి సిటీ వైసీపీ అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ మండిపడ్డారు. మహిళలకు రక్షణ కల్పించలేని టీడీపీ కూటమి ప్రభుత్వం తక్షణం రాజీనామా చేయాలని ఆయన డిమాండు చేశారు. రాజమండ్రి గణేష్ చౌక్ బాలికల వసతి గృహంలోని విద్యార్థినిపై జరిగిన అత్యాచారానికి నిరసన వ్యక్తం చేస్తూ గురువారం వసతి గృహం వద్ద భరత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జోరున వర్షం కురుస్తున్నా వైసీపీ శ్రేణులు ధర్నాచేసి టీడీపీ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మార్గాని భరత్ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం హయాంలో రోజూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని, తెలియకుండా ఇంకా ఎన్నో జరుగుతున్నాయని ఆరోపించారు. 24 గంటలూ మద్యం విక్రయించి తాగించడం వల్ల మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆయన వ్యాఖ్యానించారు. రాజమండ్రి సిటీలో ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతకానితనం వల్ల నియోజకవర్గంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడే ఒక మహిళను ప్రేమ పేరుతో నమ్మించి మోసగించి గర్భవతిని చేసి తర్వాత గర్భంలో పిండాన్ని చిదిమేశారని మార్గాని భరత్ మండిపడ్డారు. ఇప్పుడు బాలికల వసతి గృహంలోని విద్యార్థినిని దీపావళి రోజు బయటకు తీసుకువెళ్ళి అత్యాచారం చేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వసతి గృహంలోని బాలికలకు రక్షణ లేదని, ఇదంతా ఈవీఎం ఎమ్మెల్యే చేతకాని తనం వల్లనే జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ధర్నాకు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా వైసీపీ శ్రేణులు తమ ఆందోళన కొనసాగించాయి.



# కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ

▶▶ కల్తీ మద్యం మాఫియా మూలాలు వైసీపీలో ఉన్నాయి

▶▶ జోగి రమేష్ అడ్డంగా బుక్కయినా ఇంకా కూటమిపై అడ్డగోలు ఆరోపణలు

▶▶ గూగుల్ ఏపీకి రావడంతో తమిళనాడులో రాజకీయ రగడ

▶▶ ఇక్కడ వైసీపీ ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం

▶▶ రాజమండ్రిలో వైసీపీ నేత మార్గాని భరత్ రాజకీయ వ్యభిచారం

▶▶ కూటమిలో చేరడానికి తిరుగుతున్న వైసీపీకి చెందిన దంపతులు

▶▶ భరత్ వారిపై ఎందుకు చర్య తీసుకోలేకపోతున్నాడో

▶▶ భరత్ చూపు కూడా కూటమి వైపే ఉందా?

▶▶ కూటమిలో చేరడానికి అనపర్తి నేత కాళ్ళు పిసుకుతున్నారు

▶▶ అయినా మేం స్వాగతించాలికదా?

▶▶ రాష్టానికి పెట్టుబడులు... పరిశ్రమలు తెస్తున్న మంత్రి లోకేష్ కు అభినందనలు

▶▶ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ అని, అది వారి వారసత్వ సంపద అని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. కల్తీ మద్యం మాఫియా మూలాలు వైసీపీలో ఉన్నాయని ఆయన ధ్వజమెత్తారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ మద్యం అంశంలో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా బుక్కయినా ఇంకా కూటమిపై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో నాసిరకం మద్యం అమ్మకాలు జరపటం వల్ల తాగిన వారిలో ఎంత మంది లివర్ దెబ్బతిని ఆసుపత్రుల పాలయ్యారో రికార్డులు చెబుతున్నాయని ఆయన అన్నారు. జగన్ జమానాలో ఆనాడు జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది ప్రాణాలు కోల్పోయారని, అక్కడికి పరిశీలనకు వెళ్ళిన ప్రతి పక్ష ఎమ్మెల్యేలను రానివ్వకుండా ఎంత ఇబ్బంది పెట్టారో అందరికీ తెలుసని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కల్తీ మద్యంపై స్పెషల్ టాస్క్ ఫోర్సు వేయడంతో వైసీపీ వారి గుండెల్లో దడ మొదలైందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. వారు చేసిన తప్పులకు, పాపాలకు మొన్నటి ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి 11 సీట్లకు పరిమితమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టినా ఇంకా వైసీపీ నాయకులు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. కల్తీ మద్యాన్ని ఉపేక్షించేదిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను ప్రవేశపెట్టారని, ఈ యాప్ వల్ల మద్యం విక్రయాల్లో పారదర్శకత ఉంటుందని ఆయన చెప్పారు. దీపావళి రోజున రాష్ట్రంలో అందరూ సంతోషంగా ఉంటే వైసీపీ నాయకులు ఈసురోమంటూ ఉన్నారని ఆయన విమర్శించారు. పండుగ రోజు కూడా రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అస్ట్రేలియాలో ఉండి పెట్టుబడులు, పరిశ్రమలు కోసం కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కొనియాడారు. ఎనిమిదేళ్ళ క్రితం అస్ట్రేలియాకు నిలిచి పోయిన ఎగుమతులు లోకేష్ చొరవతో మళ్ళీ మొదలయ్యాయని చెప్పారు. ఇప్పటికే గూగుల్ కాగ్నిజెంట్ తదితర సంస్థలు తెచ్చారని, కూటమి అజెండాను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ సహకారంతో ఇది సాధ్యమవుతోందని ఆయన చెప్పారు. రాజమండ్రిలోని వైసీపీ నాయకులు లోకేష్ కృషిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని, వైసీపీ పాలనలో కోడిగడ్ల మంత్రిగా పేరుగాంచిన గుడివాడ అమరనాథ్ అప్పుడు ఏదో ఊడబొడిచినట్లు వారు బిల్డప్ లు ఇస్తున్నారని, వారి రాజకీయ పరిణితి అలా ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. గూగుల్ ఏపీకి రావడంతో తమిళనాడులో రాజకీయ రగడ మొదలైందని, అధికార డీఎంకే ను ప్రతిపక్ష అన్నా డీఎంకే అసెంబ్లీలో విమర్శించిందని ఆయన గుర్తు చేశారు. ఇది చూసైనా అర్థం చేసుకోవాలని.. కానీ ఇక్కడి రాజకీయాల్లో వైసీపీ ఉండటం మన రాష్ట్ర దౌర్భాగ్యమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు. మంచిని స్వాగతించలేక, జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. వైసీపీ రాజకీయాలు చండాలంగా తయారయ్యాయని, ఆ పార్టీ నేతల్లో రాజకీయ వ్యభిచారం పెరిగిపోయిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. రాజమండ్రి సిటీలో కూడా మాజీ ఎంపీ, వైసీపీ నగర అధ్యక్షుడు మార్గాని భరత్ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో టీడీపీలో ఓ కార్పొరేషన్ చైర్మన్ గా చేసిన పాలిక శ్రీను 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోగానే వైసీపీలో భరత్ పక్కన చేరి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ను తిట్టారని, వైసీపీ అధికారం కోల్పోగానే ఇప్పుడు టీడీపీలో చేరడానికి తమ ఇళ్ళ చుట్టూ తిరుగుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే భరత్ పక్కన ఉండి పదవులు పొందిన పుణ్యదంపతులు కూడా ఇప్పుడు కూటమి పార్టీల్లో చేరడానికి తిరుగుతున్నారని కొత్తా బాలమురళీకృష్ణ, విజయ రాజ్యలక్ష్మి దంపతులను ఉద్దేశించి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్న సమయంలో నారా భువనేశ్వరి పూజలు చేయడానికి ఒక దేవాలయానికి వెళితే దర్శనం చేయడానికి ఇబ్బంది పెట్టిన ఆ పుణ్యదంపతులు ఇప్పుడు కూటమి నేతల కాళ్ళు చుట్టూ తిరుగుతున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. వైసీపీ వారు తమ కూటమి పార్టీల్లో చేరడానికి పొర్లుదండాలు పెడుతున్న రాజకీయ సన్నాసులని, అనపర్తి వరకు కారులో కూటమి సీనియర్ నేత కాళ్ళు పిసుకుతూ వెళ్ళాడని, అయినా తాము వారిని స్వాగతించాలి కదా అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. పార్టీ కష్ట కాలంలో ప్రతి పక్షంలో ఉన్న సమయంలో తమ పార్టీ జెండా మోసిన వారిని తాము గౌరవించుకుంటాము కాని వైసీపీ వారిని కాదని ఆయన అన్నారు. వైసీపీ వారు తమ చుట్టూ తిరుగుతున్నా వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే పరిస్థితిలో భరత్ లేదని, బహుశా అతను కూడా కూటమి పార్టీల్లో చేరడానికి చూస్తున్నాడా అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులంతా ఒకే మాట మీద ఉన్నామని ఆయన చెప్పారు. అధికారం అనుభవించడం అలవాటై ప్రతిపక్షంలో ఉండలేక పోతున్నారని, కాని ప్రతిపక్షంలో ఉండి పోరాడితేనే నాయకుడిగా ఎదుగుతారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవులు పొంది ప్రతిపక్షంలో ఉండగా అధికార పక్షంలో చేరడానికి వస్తున్న వారు స్వార్థ రాజకీయ నాయకులని ఆయన విమర్శించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని బాలికలను తలిదండ్రులతోనే పంపించాలని, బయటకు వెళ్ళినప్పుడు ఆ వివరాలు రిజిస్టర్ సక్రమంగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఆకతాయిలు హాస్టళ్ళ వద్ద తిరిగితే సమీప పోలీసు స్టేషన్ లో తెలియచేయాలని సూచించారు. ఆడపిల్లల జోలికి వస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చర్యలు చాలా కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, వై శ్రీను, అడబాల రామకృష్ణారావు, అక్కిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సీఈసీ సభ్యులు పితానికి అభినందనలు

**తాళ్ళరేవు(మనసులో మాట), అక్టోబర్ 23:** సీఈసీ సభ్యులుగా నియమితులైన పితాని బాలకృష్ణను గురువారం పలువురు అభినందించారు. వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇటీవల పితాని బాలకృష్ణ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ) సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండలం ఇంజరం గ్రామ పంచాయతీ వైయస్సార్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ ముద్దన వెంకట శివరాం ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్ కుమారి చంటి, గ్రామ కన్వీనర్ పెయ్యల కొండబాబు, ప్రధాన కార్యదర్శి గంజా శ్రీనివాస రావు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు అమలాపురపు రాజు మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించారు.

## వాడపల్లి ఆలయ నిత్య అన్నదాన పథకానికి లక్ష విరాళం



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 23..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం గురువారం అష్టోత్తర పూజలు, నిత్య కళ్యాణాలు, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల తో శోభిల్లింది. నిత్య అన్నదాన పథకానికి కృష్ణాజిల్లా గన్నవరం నికి చెందిన బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి,వాణి దంపతులు రూ, లక్ష, వెయ్యి, 116 ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు కు అందజేశారు. దాతలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ ఇవో దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ రాణి పరామర్శలు...



**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 23 :** మండపేట పట్టణంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి గురువారం పరామర్శించారు. మాతృవియోగం తో బాధపడుతున్న వైస్ చైర్ పర్సన్ వేగుళ్ళ నారయ్య బాబు ను పరామర్శించారు. వృధాప్యంతో మరణించిన కౌన్సిలర్ మెండు బాపిరాజు 3వ అన్నయ్య మెండు చిన్న సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఇటీవల మరణించిన మండపేట విశ్రాంత ఉద్యోగులు అసోసియేషన్ మాజీ గౌరవ అధ్యక్షులు రెడ్డి జానకి రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.పాటి మీద ఉన్న వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైస్సార్సీపీ నాయకులు సాధనాల శివ భగవాన్,యరమాటి వెంకన్నబాబు,తాడి రామారావు,మేకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**రౌతులపూడి (మనసులో మాట) అక్టోబర్ 23:** పితృవియోగంతో బాధపడుతున్న రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటిమల రాజ్యలక్ష్మి ను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పరామర్శించారు. అనంతరం రాజ్యలక్ష్మి తండ్రి చిత్రపటానికి నివాళులర్పించారు. మృతికి సంబంధించిన వివరాలు రాజ్యలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు, రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, బుచ్చి సీతమ్మ సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టి సూర్య భాస్కరరావు, రౌతులపూడి తెలుగుదేశం నాయకులు పసగొడుగుల వెంకటరమణ పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ వలన అనేక ప్రయోజనాలు కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 23 :** పురపాలక సంఘాల పరిధి లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా అనేక రకాల ప్రయోజనాలు, ఆర్థిక లబ్ధిని పొందవచ్చు నని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు ఏపీ ఈపీడీసీఎల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బ్యాంకు ప్రతినిధులు మున్సిపల్ అధికారులు, ఓస్టిచ్ సోలార్ సిస్టమ్స్, వి ఆర్ ఎం, ఆర్కా సొల్యూషన్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కు సంబంధించిన విధివిధానాలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘాల భవనాలు, వీధి దీపాలు, నీటి పంపులు, శానిటేషన్ ప్లాంట్లు మొదలైనవి ఎక్కువ విద్యుత్ వినియోగించే అవకాశం ఉందని విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా దీర్ఘకాలం పాటు విద్యుత్ బిల్లు ఆదా చేయవచ్చుననీ సూచించారు.సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు పెట్టు బడి వ్యయాన్ని బ్యాంకు ద్వారా రుణం పొంది యూనిట్ స్థాపించుకొని మొదటి ఐదు సంవ త్సరాలలో విద్యుత్ బిల్లులు కట్టే సొమ్ములను బ్యాంకు వాయిదా లకు చెల్లించి పూర్తిగా రుణ విముక్తులు కావచ్చునని మిగిలిన 20 సంవత్సరాలు పురపాలక సంఘానికి నిరంతరాయం గా ఒక పైసా అదనపు ఖర్చు లేకుండా విద్యుత్ బిల్లులు ఆదావుతాయని ఆ నిధులను పట్టణ అభివృద్ధి కి కేటాయిం చుకునే వెసులు బాటు లభిస్తుం దన్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటుతో విద్యుత్ అవసరంలో పూర్తి భాగస్వామిగా ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. కౌన్సిల్ తీర్మానంతో యూనిట్ మంజూరు చేయించు కుని సాంప్రదాయే తర పునరుత్పాదక ఇంధన వనరులు వినియోగం ద్వారా పర్యా వరణహిత మైన నిరంత రాయంగా విద్యుత్ సరఫరాను పొంద వచ్చునన్నారు. ప్రభుత్వానికి చెల్లించే విద్యుత్ బిల్లుల ఖర్చు మిగులుతుంద న్నారు.సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, నిర్వహణ, రిపేర్లకు స్థానిక ప్రజలకు ఉద్యోగాలు లభిస్తా యన్నారు.సోలార్ ఎనర్జీ వల్ల కర్బన ఉద్గారాలు తగ్గుతా యన్నారు, పర్యావరణానికి ఎంతగానో మేలు జరుగు తుందన్నారు. గ్రీన్ మున్సి పాలిటీ"గా గుర్తింపు పొందే అవకాశం లభిస్తుందన్నారు. విద్యుత్ కోతలు ఉండే ప్రాంతాలలో సోలార్ ప్లాంట్లు నిరంతర విద్యుత్ సరఫరాను కల్పి స్తాయన్నారు .సోలార్ విద్యుత్ ప్లాంట్లు పెట్టడం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛమైన, నిరంతర విద్యుత్ ఉత్పత్తి లాంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాలుష్యం తగ్గడం వల్ల శ్వాస సంబంధిత వ్యాధులు తగ్గి శాంతియుతమైన, స్వచ్ఛమైన విద్యుత్ పంపిణీ వలన సమాజానికి దీర్ఘకాల ఆరోగ్యాభివృద్ధి కలుగు తుందన్నారు.సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిని పొందవ చ్చునన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కి ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించి కంపెనీల ప్రతినిధులు అధికారులు సమన్వయం తో నివేదిక అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఈ బి రాజేశ్వరి, ఎల్డిఎం కేశవ వర్మ, ఓస్టిక్ సోలార్ సిస్టమ్స్ ప్రతినిధి రాజేష్ గ్రంధి, వి ఆర్.ఎం, ఆర్కా సొల్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను

# అధికారులు విధిగా తనిఖీ చేయాలి..

### -డీ బ్లాక్ నందు పలు సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** గ్రామాల్లో పారిశుధ్య పనులను అధికారులు విధిగా తనిఖీ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశు ద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం హుకుంపేట పంచాయతీ డీ బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న డ్రెయినేజీ పనులను, పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇప్పటికే రూరల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో రహదారులు, డ్రెయినేజీలు నిర్మించడం జరిగిందని, అభివృద్ధి పనులు జరిగేటప్పుడు ఆక్రమణలు తొలగించడం సహజమని, ఆ క్రమంలో డ్రెయినేజీ నిర్మాణ పనుల్లో జాప్యం అవుతోందని అన్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా మురుగునీరు బయటకు పోయేందుకు వీలు లేక మురుగునీరు నిల్వ ఉండి ఇబ్బందులు పడుతున్నామని స్థానిక మహిళలు సమస్యను తెలుపగా, స్థానిక రైతులతో మాట్లాడి పనులు పూర్తి అయ్యే వరకు మురుగునీరు బయటకు పోయేందుకు సహకరించాలని, నెల రోజుల వ్యవధిలో మొత్తం పనులు పూర్తవుతాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి డ్రెయినేజీ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సర్వే చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని, అధికారులను హెచ్చరించారు. అనంతరం సాటిలైట్ సిటీ సీ బ్లాక్ నందు కల్యాణ మండపం నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ రవికుమార్, ఏఈ సంపత్ కుమార్, వాసిరెడ్డి బాబి, పెండ్యాల రామకృష్ణ, గారపాటి నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, హీరా సింగ్, చామంద్రి నాని, ఏఎంసీ డైరెక్టర్ బైరెత్తి సరోజినీ, నిచ్చినకోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, దారా అన్నవరం, పెంకే కోటేశ్వరరావు, బండారు సత్తిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్య డిగ్రీ కళాశాలలో

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు

### ఆరోగ్యకరమైన అలవాట్లే వ్యాధులను దూరం చేస్తాయి - గైనకాలజిస్ట్ డాక్టర్ అడబాల మాధవి




**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 23..** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు బాలిక ల సాధారణ సమస్యల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. క్యాన్సర్ అవగాహన మాసోత్సవాలలో భాగంగా యుక్తవయస్సులో బాలికలకు రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు మహిళల సాధారణ సమస్యలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నాయుడు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథిగా ఐ డి ఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా ఆత్మీయ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అడబాల మాధవి విచ్చేశారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని, ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై ప్రసంగించారు. ముఖ్య అతిథి డాక్టర్ మాధవి మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ రొమ్ము కణజాలంలో కణాలు అసాధారణంగా మరియు అదుపులేకుండా పెరగడం వలన ఏర్పడే కణితి (గడ్డ) రొమ్ము క్యాన్సర్. ఇది శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు అని వివరించారు వ్యాధి లక్షణాలను తెలియజేశారు. రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ,హార్మోన్ థెరపీ,టార్గెటెడ్ థెరపీ వంటి అంశాలతో పాటు, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు స్త్రీ సంబంధమైన సాధారణ వ్యాధుల గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ , ఐ డి ఏ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ బహుకరణ



రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23: జాతీయ ప్రతిభా పరీక్షలు రాసే విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ ను పందలపాక పెద్ద పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శ్రీనివాసరెడ్డి, అభివృద్ధి కమిటీ చైర్మన్ కే సత్తిరాజు బహుకరించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు బహుకరించిన ఈ మెటీరియల్ ను గురువారం 30 మంది విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ఈ మెటీరియల్ సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విజేతలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ కే వీర్రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగబాబు, వీరభద్రరావు, చిలుకూరి శ్రీనివాసరావు, అంజనీ కుమార్ సూర్యచంద్రరావు తదితరులు ఉన్నారు.



### లాట రైట్ తవ్వకాలను

# వెంటనే నిలుపుదల చేయాలి

- అక్రమ మైనింగ్ పై విచారణ జరపాలని ఉప ముఖ్యమంత్రి కి వినతి..
- మైనింగ్ వల్ల వ్యవసాయ భూములు నాశనమై పంటలు దెబ్బతింటున్నాయంటూ ఆవేదన..

**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 23..** తమ గ్రామాలలో ఎర్ర మట్టి తవ్వకాల కారణంగా పర్యావరణం దెబ్బతిని ప్రజలంతా అనారోగ్యానికి గురవుతున్నారని, అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సుందర కోడు, బబిడికలొద్ది, తోరడా గ్రామస్తులు పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు గ్రామంలో గల జనసేన కార్యాలయంలో తమ గ్రామాలలో లాటిరైట్ తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతున్నట్లు తెలియపరుస్తూ పిఠాపురం జనసేన ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ గిరిజనులైన మేము ప్రకృతిపై కొండపోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తామని 2014 సంవత్సరంలో తోరాడ గ్రామం 2021 వ సంవత్సరంలో భబిడికలొద్ది గ్రామాలలో ఎర్రమట్టి (లాట రైటు) తవ్వకాలు చేసి తరలించారని దీని ఫలితంగా మా భూములకు తోటలకు పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఎర్రమట్టి తవ్వకాలు తరలింపులో గత ప్రభుత్వంలో పెద్దలు అలాగే ఈ ప్రభుత్వంలోని పెద్దలు అన్ని విధాలా దోచుకుని లాభపడుతున్నారని దీనివలన మాకు ఎటువంటి ప్రయోజనం అభివృద్ధి దక్కకపోగా మా వ్యవసాయాలు దెబ్బతింటున్నాయని ఇప్పటికీ లాటిరైట్ తవ్వకాలు యదేచ్ఛగా సాగుతున్నాయని తమ కుటుంబాలు బ్రతుకు వెళ్లదీయాలంటే వ్యవసాయం తప్పనిసరిగా చేయాలని అలాంటి కొండ భూములలో తవ్వకాలు చేపట్టడం వలన సేద్యానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ఆదివాసీల ఆశాజ్యోతి గా పేదల పెన్నిధిగా భావించే ఉప ముఖ్యమంత్రి పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తమ గోడును పట్టించుకుని తక్షణమే ఆయా గ్రామాలలో లాటిరైట్ తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమ మైనింగ్ ను నిలుపుదల చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

### మంచి మనసు చాటుకున్న


# ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**రౌతులపూడి (మనసులో మాట) అక్టోబర్ 23 :** మండలంలోని ఏ మల్లవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు క్రీడా స్థలం అభివృద్ధి కోసం తన సొంత నిధులు సుమారు లక్ష రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమా శ్రీనివాసరావుకు అందజేశారు. ఇటీవల కాలంలో ఈ పాఠశాలలో ఒక కార్యక్రమం నిమిత్తం వరుపుల సత్యప్రభ రాగా అక్కడ ఉన్న పి ఈ టి ఉపాధ్యాయులు పిల్లలు ఆడుకోవడానికి సరైన టెన్నిస్ కోర్టు లేదని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులు కేటాయిస్తానని చెప్పారు. ఆ ఇచ్చిన మాట కు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని సత్య ప్రభ అన్నారు. గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్య చెప్పిన వెంటనే స్పందించి తన సొంత నిధులను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభకు మా పిల్లల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇటీవల కాలంలో ఫ్యాన్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు సుమారు 20 ఫ్యాన్ అంద చేసి తన దాతృత్వం చాటుకున్నారని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పైల సాంబశివరావు, రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, కత్తిపూడి బుచ్చి సీతమ్మసత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, మల్లవరం స్థానిక తెలుగుదేశం నాయకులు లెక్కల రాము, గవిరెడ్డి గురునాథ్, మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్య భాస్కర్ బాబు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వెన్న శివ, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బద్ది రామారావు ప్రతిపాడు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు యాళ్ల జగదీష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకన్న దర్శించిన

# చిర్ల జగ్గిరెడ్డి, జక్కంపూడి విజయలక్ష్మి, పాటి శివకుమార్



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 23..** ఏడు శనివారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ సిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పార్లమెంటు పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి పాటి శివకుమార్ దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆలయ విశిష్టత తెలిపి అనంతరం స్వామివారి చిత్రపటం అందజేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## శ్రీ సత్య రామ తిలక్ ఆశ్రమంలో 'గో తులాభారం'

**బిక్కవోలు (మనసులో మాట), అక్టోబరు 23:** బిక్కవోలు మండలం శివపురం ఇల్లపల్లిలో వేంచేసియున్న 108 స్థంబాల గుడిలో ఈ నెల 29న ఉదయం 10 గంటలకి 'గో తులాభారం', అష్టలక్ష్మి కుంకుమార్చన నిర్వహించనున్నట్టు ఆలయ వ్యవస్థాపకుడు తిలక్ శర్మ తెలిపారు. గోవుని కాటాలో వుంచి, బరువుకు సరిపడా బియ్యం బస్తాలు వేస్తామని, వచ్చిన బియ్యం ప్రతీ రోజు చుట్టు ప్రక్కల ఉన్న వృద్ధులకు భోజన ప్యాకెట్లు పంపడం జరుగుతుందని తిలక్ శర్మ తెలిపారు. భక్తులు తమకు తోచిన విధంగా గో తులాభారానికి బియ్యం తీసుకు రావాలని కోరారు. శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ సత్య రామ లింగేశ్వర స్వామి వారిని, శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ భూగర్భ వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించ వలసినదిగా ఒక ప్రకటనలో ఆలయ ధర్మకర్త కోరారు.

## మండపేట లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు...



**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 23 :** భారీ వర్షాల కారణం తో మండపేట పురపాలక కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు పేర్కొన్నారు. సిబ్బందికి విధులు కేటాయించినట్లు చెప్పారు. పట్టణ పరిధిలో పారిశుధ్య నిర్వహణ , నీరు నిలువ ఉండడం, వీధి దీపాల సమస్యలు పురపాలక సంఘం కు సంబంధించి ఇతర ఫిర్యాదులు ఏమైనా ఉన్న మండపేట పురపాలక సంఘ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ ద్వారా గాని లేదా వాట్సాప్ ద్వారా ఫొటోస్ (లోకేషన్) తో సమాచారం ఇవ్వాలన్నారు. మండపేట పురపాలక సంఘం హెల్ప్ లైన్ నెంబరు 9849906527

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ విస్తృతస్థాయి సమావేశం




తణుకు (మనసులో మాట) అక్టోబర్ 23 వైఎస్ఆర్సిపి రాష్ట్ర స్థాయి ఎస్సీ సెల్ విస్తృత సమావేశంగురువారం విజయవాడ సి ఎస్ ఆర్ రెసిడెన్సీలో జరిగింది. ఈ కార్యక్రానికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ని ప్రైవేటీకరణ నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహాల దగ్గర కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పి పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఎస్సీలంతా ఏకమై వైఎస్ఆర్సిపి నీ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా తణుకు పట్టణానికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు పొట్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకున్న రాష్ట్ర అధ్యక్షుడిని టీజేఆర్ సుధాకర్ బాబు ని కనకారావుని పొట్ల సురేష్ ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 23..** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను ఆపాలని ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తణుకు బార్ అసోసియేషన్ లో గురువారం సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువుల ప్రతిపాదనను సిద్ధం చేయండి



**ఏలూరు, అక్టోబర్ 23(మనసులో మాట)** ఏలూరు జిల్లాలో రూ. 258 కోట్ల రూపాయలతో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ , పునర్నిమాణం (ఆర్ఆర్ఆర్) పనులకు సంబంధించి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిమాణం (ఆర్ఆర్ఆర్) పనులు, భూగర్భ జలాల పెంపు, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1513 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా, వాటిలో మొదటి దశలో 175 చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాల పనులు చేపట్టేందుకు రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. రెండవ దశలో రూ.258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ , పునర్నిమాణం (ఆర్ఆర్ఆర్) పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని, వాటిని నిబంధనల మేరకు పరిశీలించి తుది ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిమాణం పనుల ప్రతిపాదనలపై రూపొందించాల్సిన ప్రతిపాదనలపై ప్రతీ వారం లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. అదేవిధంగా 200 చిన్న తరహా సాగు, త్రాగునీటి చెరువుల ఫిల్లింగ్ నకు సంబంధించి ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేవ ప్రకాష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధరావు, డ్వామా పీడీ సుబ్బారావు, భూగర్భ జల శాఖ డిడి పి . కోదండరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే నేరాలు అదుపు - ఎస్పీ బిందు మాధవ్



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 23..** ప్రజల భాగస్వామ్యంతోనే నేరాలు అదుపు చేయడం సాధ్యమవుతుందని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఉన్నారు. గురువారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ నేరాల అదుపులో ప్రజల భాగస్వాముతోనే సాధ్యమవుతుందని ప్రజలు గ్రామాలలో పటిష్టమైన నిఘా ఏర్పటు తో పాటు ముఖ్యమైన కూడళ్ళలో కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే సాధ్యమైనంత వరకు నేరాలు అదుపు చోరీలు జరగకుండా అవకాశం ఉంటుందన్నారు. నేటి సమాజంలో నేరాల స్వరూపం, వ్యాప్తి, పద్ధతులు వేగంగా మారుతున్నాయనీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో కొత్త రకాల సైబర్ నేరాలు, మోసాలు, మత్తు ద్రవ్యాల వ్యాపారం వంటి సమస్యలు పెరుగుతున్నాయన్నారు ఈ పరిస్థితుల్లో కేవలం పోలీసు శాఖ ఒక్కదానితోనే నేరాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని ప్రజా భాగస్వామ్యం, అంటే ప్రతి పౌరుడి చైతన్యం, సహకారం, అప్రమత్తత ఉంటేనే నేరాల నియంత్రణలో నిజమైన ఫలితాలు సాధ్యమవుతాయనారు అనుమానాస్పద కదలికలు, అనుచిత ప్రవర్తన, తెలియని వ్యక్తుల రాకపోకలు అంశాలను ప్రజలు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే అనేక నేరాలు జరగకముందే నిలిచిపోతాయన్నారు. సీసీ కెమెరాలు, మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వంటి సాధనాలు నేడు పోలీసు-ప్రజా భాగస్వామ్యానికి కొత్త మార్గాలు చూపిస్తున్నాయన్నారు. పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సత్యనారాయణ , కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య , ఎస్సై మోహన్ కుమార్, సిబ్బంది ,సచివాలయం మహిళ పోలీసులు పాల్గొన్నారు.

## బాలికలకు వసతి గృహాల వద్ద రక్షణ కల్పించాలి...

### బాధిత బాలికకు న్యాయం చేయాలి - ఐద్వా డిమాండ్




**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 23..** తుని గవర్నమెంట్ గురుకుల బాలికల పాఠశాలలో బాలికపై జరిగిన అఘాయిత్యాన్ని ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు జి. భూలక్ష్మి, కే వరలక్ష్మి ప్రకటన ద్వార ఖండించారు.హాస్టల్ నుండి బాలికను 65 సంవత్సరాలు వృద్ధుడు బుధవారం బాలిక తాతను అని చెప్పుకుని చెట్లు పొదల్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చిందని హాస్టల్ అధికారులు బాలికను బయటికి ఎలా పంపించారని ప్రశ్నించారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ నిష్పక్షపాతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. పేద,మధ్యతరగతి కుటుంబాల నుండి తమ పిల్లల భవిష్యత్తు కోసం గురుకుల మరియు హాస్టల్స్ లో చేర్పిస్తున్న వారికి ఇటీవల కాలం భయం గుప్పెట్లో తల్లితండ్రులు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కురుపాం హాస్టల్లో ఆహార విషపూరితమై ప్రాణాలు పోయిన సంఘటన మరవక ముందే తుని లో జరిగిన సంఘటన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందని అన్నారు. ప్రభుత్వాల వైఫల్యం వల్లనే ఇటువంటి సంఘటన తరచూ జరుగుచున్నాయని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్ అన్నిట్లో రక్షణ చర్యలు , సీసీ కెమెరాలు ఏర్పాటు, చేయాలనీ మౌలిక సదుపాయాలుప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘటనకు కారకులైన వారందరి పై చర్యలు తీసుకోవాలని బాధిత బాలికకు న్యాయం చేయాలని ఐద్వా జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

## విద్యార్థులతో ఎమ్మెల్సీ రాజశేఖర్ సహా పంక్తి భోజనం



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 23..** రోటరీ చేయూత భవన్ లో దీపావళి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేశారు. తొలుత దీపావళి సామాన్లు మరియు కొత్త బట్టలను విద్యార్థులకు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు నిర్వహించుకుంటూ సమాజ సేవ చేస్తున్న అందరికీ అభినందనలు అని అన్నారు. విరామ సమయంలో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్య వైద్య క్రీడా వ్యవసాయ ఉపాధి వంటి అనేక రంగాలలో చేయూత సభ్యులు అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నిస్వార్ధంగా చేయూత సభ్యులు తమ వంతు సహాయ సహకారాలను సమాజానికి అందిస్తున్నారని అన్నారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ దీపావళి సందర్భంగా ప్రత్యేక పిండి వంటలను రుచికరమైన భోజనాన్ని భార్గవి తయారు చేయించగా ఆ పదార్థాలను విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్సీ రాజశేఖర్ వడ్డించడం జరిగింది. వ్యవస్థాపకులు డాక్టర్ ఎం రవి కుమార్ అంకితభావాన్ని ప్రశంసిస్తూ ఉద్యోగులందరినీ సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడమే కాక కుటుంబంలో జరిగే వివిధ పండుగ కార్యక్రమాలను చేయూత భావనలో నిర్వహించుకుంటూ విద్యార్థులకు తామంతా అండగా ఉన్నామన్న భావన కల్పించడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డా. రవి కుమార్, కార్యదర్శి అలీమ్ ,కాకినాడ జిల్లా అధ్యక్షురాలు సురభి శారద, మహిళా విభాగ చైర్మన్ అంగడ లక్ష్మి, ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి ,సహాధ్యక్షులు భాష, సుబ్బారావు ,శాంతి, సత్య కీర్తి, వాణి ,అంబటి కిషోర్ ,మాధవ్, సత్య ,బాలు, జగదీష్ ,వెంకట్, వెంకన్న, సత్తిబాబు, గణేష్ ,భార్గవ్ జిలాని,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ పరామర్శ





**ఉండ్రాజవరం (మనసులో మాట) అక్టోబర్ 23..** నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. ఉండ్రాజవరం మండలంలోని వడ్లూరు గ్రామం చివటం, కే.సవరం, పాలంగి ,గ్రామాలలోని మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సానుభూతి తెలిపారు. పాలంగి పాలింగి గ్రామానికి చెందిన కేతా కనకదుర్గ మోత గ్రామానికి చెందిన కొప్పుల పూజిత కొనకల్ల శ్రీను సావరం గ్రామంలోని కాకర్ల రవిచంద్ర, చివటం గ్రామ నికి చెందిన వడ్లూరు గ్రామానికి చెందిన వేముల మంద తాతరాజు వీరి కుటుంబ సభ్యులను మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. మంత్రితో పాటుగా మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వీరమల్లు బాలాజీ, కూటమి నాయకులు పలువురు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## త్వరలో అనపర్తి లో జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్

### తన సమర్ధతని మరోసారి చాటి చెప్పిన నల్లమిల్లి




**అనపర్తి ( మనసులో మాట), అక్టోబర్ 23 :** అనపర్తి ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అనపర్తి రైల్వే స్టేషన్ కు జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్, ఇస్తున్నట్లు రైల్వే శాఖ ఒక సర్క్యులర్ రూపంలో తెలియజేశారు. అనపర్తి రైల్వే స్టేషన్ నుండి అటు విశాఖపట్నం గానీ, ఇటు విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు నిత్యం వేలాదిమంది వ్యాపార కార్య కలాపాల కోసం, అనపర్తి రైల్వే స్టేషన్ ద్వారా ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. ఈ జన్మభూమి ట్రైన్ హాల్ట్ తో ఏళ్ల కల నెరవేరిందని త్వరలోనే హాల్ట్ తేదీ రైల్వే శాఖ తెలియజేస్తుందని రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ విషయంలోఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పురందేశ్వరికి, రైల్వే మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైల్వే ప్యాసింజర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగ్గిరెడ్డి, జక్కంపూడి విజయలక్ష్మి, పాటి శివకుమార్‌చే 28వ తేదీన జరగబోవు ర్యాలీ పోస్టర్ లాంచ్



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 23...** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో గురువారం వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా సేకరణ రచ్చబండ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు. మహాలక్ష్మి రాజు కళ్యాణ మండపంలో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవంబర్ 28న జరగబోవు నియోజకవర్గ ర్యాలీ కార్యక్రమం యొక్క పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం జక్కంపూడి విజయలక్ష్మి కోటి సంతకాల సేకరణలో భాగంగా మొదటి సంతకం చేశారు. జగ్గిరెడ్డి సంతకం చేసి అనంతరం అందరి చేత సంతకాలు చేయించారు. అనంతరం మండల కన్వీనర్లకు, మండల, గ్రామ,పరిశీలకులకు, గ్రామ కమిటీలు కోటి సంతకాల సేకరణ పాంప్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల ఉపాధ్యక్షులు పి బంగార్రాజు,జడ్పిటిసి బోనం సాయి బాబా, మండల కన్వీనర్ కనుమూరు శ్రీనివాసరాజు, గొల్లపల్లి డేవిడ్ రాజు, మార్గాన్ని గంగాధర్, కప్పల శ్రీధర్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తణుకు (మనసులోమాట) అక్టోబరు 23..** జిల్లాలో ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య, సెక్యూరిటీ, క్వెస్ట్ కంట్రోల్ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి వేతనబకాయిలు,పి.ఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు,మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుడు కోనాల భీమారావు డిమాండ్ చేసారు. గురువారం తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశానికి భీమారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జిల్లాలో గత 20 ఏళ్ళ క్రితం 30 పడకలగా వున్న అనేక హాస్పిటల్స్ 30 నుంచి 50,100,150 పడకలకు విస్తరించడం జరిగిందని,అనేక నూతన భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. హాస్పిటల్స్ స్థాయి పెరిగిన పడకలు, నూతన భవనాలకనుగుణంగా పారిశుధ్య కార్మికుల పెంపు జరుగలేదన్నారు. దీంతో తీవ్ర పనిభారంతో కార్మికులు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు.కొన్ని హాస్పిటల్స్ లో వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు.సెక్యూరిటీ కార్మికుల వేతనాల చెల్లింపులో కాంటాక్టరు ఒక్కో కార్మికుడు నుంచి ప్రతీ నెలా 2 వేలు రూపాయలు దోపిడీ చేస్తున్నారన్నారు. ఇంకా అనేక సమస్యలతో కాంట్రాక్టు కార్మికులు సతమతమవుతూ విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.వీరి స్థితిగతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని భీమారావు కోరారు.

**ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ గోదావరి జిల్లా నూతన సమితి ఎన్నిక...**

ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ గోదావరి జిల్లా నూతన సమితిని సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షునిగా కోనాల భీమారావు, ప్రధాన కార్యదర్శిగా బందా సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ముదునూరి శ్రీహరి రంగరాజు, కోశాధికారిగా వసంతాడ వీరాస్వామి, ఉపాధ్యక్షులుగా కస్పా లక్ష్మినారాయణ,కె. కృష్ణ కుమారి, సహాయ కార్యదర్శులుగా అడ్డాల వెంకటలక్ష్మి,బి.వెంకటలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులుగామొగలాపు సుధారాణి,టి.శారమ్మ,పి. దానేశ్వరి, ఎలిపే హైమావతి, మెరిపే బేబి, సీహెచ్ రాజశేఖర్, బి. మంగతాయారు, సీహెచ్ కుమారి, బి. శాంతకుమారి, జి. రవిప్రసాద్, పి. రమేష్ బాబు, పేకేటి రవికుమార్, డి. పుష్పలత, పంపన రేణుక, భారతి ఎన్నికయ్యారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# మహిళా దొంగ అరెస్ట్

**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 23..** ద్వారకా తిరుమల ఆర్టీసీ బస్టాండ్ నందు సెప్టెంబర్ 29వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం తాళ్లవలస గ్రామానికి చెందిన గొడుగు సత్యవాణి తన బంధువుల శు భకార్యానికి హాజరై తిరిగి స్వగ్రాహానికి వెళ్లే క్రమంలో బంగారం, వెండి ఆభరణాలు బ్యాగ్ అపహరణకు గురైంది. వెంటనే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై సుదీర్ తన సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏ1 వేములపల్లి దుర్గ, ఏ2 వేములపల్లి శివకుమార్ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 33.5 గ్రాముల బంగారం,117 వెండిని స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఎక్కువగా ఇటువంటి దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు.

## చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కు కీలక పదవి



**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 23...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్ గా చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు గురువారం వెలువడ్డాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిండా ముంచిన వానలు.. లబోదిబో మంటున్న రైతులు



**ఐ పోలవరం మండలం, ( మనసులో మాట ) అక్టోబర్ 23..** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని తాళ్లరేవు, ఐ పోలవరం మండలాలలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో పంట చేలు పూర్తిగా నీట మునిగిపోవడంతో వరి చేలును చూసి రైతులు లబోదిబో మంటున్నారు. ఉన్నదంతా అప్పులు చేసి మరి వ్యవసాయానికి పెట్టుబడి పెడుతున్న రైతులకు పంట చేతికందే సమయానికి ఏదోఒక ప్రకృతి విపత్తుల రూపంలో జరుగుతున్న అపారమైన నష్టంతో కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని మనోవేదన చెందుతున్నారు. తరచూ పంటలు చేతికందే సమయానికి ఇదే పరిస్థితి ఎదురవడంతో రైతాంగం వ్యవసాయం చేయాలంటే నిరాశ వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో వరి చేలు పూర్తిగా పడిపోయి నీటిపాలయ్యాయి. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం తలన పట్టుకుని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# యానాంలో ఎడతెరిపిలేని వర్షం - పల్లపు ప్రాంతాలు జలమయం

## కాలువలను తలపిస్తున్న రహదారులు - స్థంభించిన జనజీవనం
## ముంపు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యటన





**యానాం (మనసులో మాట), అక్టోబరు 23:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. గురువారం ఉదయం నుంచి యానాంలో కుంభవృష్టి కురిసింది. భారీ వర్షాలకు పలు పల్లపు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. దీంతో స్థానికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే విష్ణాలయం వీధి, పిల్లారాయ వీధి, త్యాగరాయ వీధిలు మునిగిపోవడంతో జనజీవనం స్తంభించింది. పిల్లారాయ ఆలయంలోకి వర్షపునీరు ప్రవేశించి నీట మునిగింది. అదేవిధంగా స్థానిక కళాశాలలో సైతం మోకాలులోతు వర్షపునీరు నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**ముంపు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యటన**

యానాం నియోజకవర్గం పరిధిలో ముంపుకు గురైన ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. యానాం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధాన్ని దినేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, కోన సూరి బాబు, కోన జయరాజ్ తదితరులు పర్యటించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ప్రజల పట్ల, వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. యానం పట్టణంలో కూడా వర్షం వచ్చిన ప్రతిసారి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మురుగు కాలువల చింతన ఆక్రమణలతో పాటు, కాలువలను కూడికలు తీయకపోవడంతో పట్టణంలో నీరు నిలిచిపోతుందన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేని వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నకిలీ మద్యాన్ని విక్రయిస్తే ఏమాత్రం ఉద్దేశించేది లేదు

## కాకినాడ పార్లమెంటు టి డి పి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా



**కాకినాడ మనసులో మాట అక్టోబర్ 23..** కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తోంది, నకిలీ మద్యాన్ని విక్రయిస్తే వారిని ఏ మాత్రం ఉపేక్షించేది లేదని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా స్పష్టం చేశారు. తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశములో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక మద్యం విధానాన్ని తీసుకువచ్చి, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ముఖ్యంగా, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టేందుకు, ప్రజలకు తెలుసుకునేందుకు ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్'ను రూపొందించిందని తెలిపారు. మద్యాన్ని కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి, తాము కొనుగోలు చేసేది నకిలీ మ???మా లేక నాణ్యమైనదా అన్న విషయాన్ని తెలుసుకోవచ్చని శ్రీనివాస్ బాబా పేర్కొన్నారు. ఈ యాప్ వినియోగంపై ప్రతి గ్రామంలోనూ ప్రజలకు విధిగా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం 'జే బ్రాండ్స్' మద్యం పాలసీతో ఇష్టానుసారంగా నాసిరకం మద్యం అమ్మకాలు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిందని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, ఎక్కడా డిజిటల్ చెల్లింపులు చేయకుండా, కేవలం నగదు (క్యాష్) రూపంలో మాత్రమే అమ్మకాలు చేసి, ఆ సొమ్మంతా తమ జేబుల్లోకి వేసుకున్నారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన మద్యం వివరాలన్నీ ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ లో ఉంటాయని, మద్యం ఎక్కడ తయారైంది, ఎప్పుడు తయారైంది, ఏ కంపెనీకి చెందినది, ఎంత ధర వంటి అన్ని వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.తమ ప్రభుత్వం నకిలీ మద్యం తయారీ ఎక్కడా జరగకుండా, అలాంటి మద్యం అమ్మకాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని శ్రీనివాస్ బాబా వివరించారు. ఈ సమావేశములో ఇ ఏ నాయుడు, పెంకె సత్యనారాయణ పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగులు సమాజాభివృద్ధికి కృషి చేయాలి



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 23..** విశ్రాంత ఉద్యోగులు కుటుంబ అభివృద్ధితోపాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పెనుమళ్ల సహకార సంఘం అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పెనుమళ్ళ సహకార సంఘ భవనం నందు సీతపోగు పనిచేస్తూ పదవీ విరమణ చేసిన అప్పలరాజు ను ఘనంగా ఈ సందర్భంగా సహకార సంఘ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశ్రాంతి జీవితం అంటే ఉద్యోగ బాధ్యతల నుండి విముక్తి పొందిన సమయమని కానీ అది నిరుపయోగంగా కాలక్షేపం చేసే సమయం కాదని అనుభవం, జ్ఞానం, కృషి పట్ల నిబద్ధత కలిగిన విశ్రాంత ఉద్యోగులు సమాజానికి ఎంతో మేలుచేయగలరని వారి జీవిత అనుభవం సమాజ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.విశ్రాంత ఉద్యోగులు తమ సేవా విరామంలో విద్య, ఆరోగ్యం, పర్యావరణం, యువత అభివృద్ధి వంటి రంగాల్లో చురుకైన పాత్ర పోషించవచ్చని గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, చెట్లు నాటడం, శుభ్రత కార్యక్రమాలు, పాఠశాలల్లో విద్యార్థులకు మార్గదర్శనం చేయడం వంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ద్వారా వారు సమాజంలో చైతన్యం తీసుకురాగలరన్నారు. ఈ కోవకే చెందిన అప్పలరాజు విద్యార్థులకు ఫీజులు కట్టడం తో బాటు పుస్తకాలు అందించడం హాస్టల్ ఫీజు కట్టడం చేసేవారన్నారు రైతులకు ముందుగానే ఇన్సూరెన్స్ చెల్లించి అనంతరం వారి ఖాతాల నుండి తీసుకొని ఎవర్నారు రైతులకి అవసరమైన అలాగే ప్రయోజనాలను రైతులకి వివరించి అవకాశం కల్పించేవారన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేయడంలో ముందుండి వారన్నారు. తమ అనుభవంతో యువతకు జీవిత విలువలు, క్రమశిక్షణ, సేవాభావం వంటి గుణాలను తెలియజేయాలన్నారు. విశ్రాంతి జీవితం అనేది విశ్రాంతి మాత్రమే కాదు ు అది సేవకు మరో అవకాశం. సమాజానికి తిరిగి ఇవ్వాలనే తపనతో వారు కృషి చేస్తే, వారి అనుభవం మరియు జ్ఞానం కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు .అందువల్ల, ప్రతి విశ్రాంత ఉద్యోగి తనలోని సామర్థ్యాన్ని గుర్తించి, సమాజాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలి. అప్పుడు మాత్రమే మన సమాజం సమగ్రంగా ఎదుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం అధ్యక్షులు కలిదిండి సుందర బాలకృష్ణ రాజు , నిరిపురం దిని పేపకాయల నారాయణరావు, సర్పంచులు సూరంపూడి రాముడు, మాజీ సర్పంచ్ వనము వీర బ్రహ్మం, అంధ్రంగి పెనుమళ్ల తమ్ముల్ల ఐతపూడి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని అప్పలరాజును సన్మానించారు.

# మేలైన వ్యవసాయ పద్ధతుల పై రైతులకు అవగాహన

- ఎరువులు పురుగు మందులు వినియోగం తగ్గించాలి
- దేశవాళీ ఆవు పేడ, ఆకుల కషాయాలు పర్యావరణ హితం వ్యవసాయంలో సత్ఫలితాలను ఇస్తాయి





**పిఠాపురం మనసులో మాట అక్టోబర్ 23...** పిఠాపురం మండలం విరవ గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ ప్రస్తుత వర్షపాత వాతావరణంలో రైతులు పురుగు తెగులు మందులును పిచికారి చేయరాదని రసాయన ఎరువులు పురుగు తెగులు మందులను ఎక్కువగా ఉపయోగించడం వలన మానవాళి మనుగడకు పర్యావరణానికి జరిగే నష్టములను రైతులకు చార్టుల ద్వారా వివరించారు.శత్రుమిత్ర పురుగుల జీవిత చక్రములను చార్టు రూపంలో రైతులు చే తయారు చేయించి వారికి స్వయం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా వరి పైరు పై ఆశించే తెగులుకు పురుగులకు రసాయన మందులు వాడకుండా దేశవాళీ ఆవు పేడ, ఆవు మూత్రం మరియు ప్రకృతి సిద్ధమైన ఆకుల నుండి తయారుచేసే కషాయాలను రైతులు వాడటం వలన పర్యావరణానికి మానవాళికి హాని జరగకుండా వ్యవసాయంలో మంచి ఫలితాలను పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఉదయ్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి మూర్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ శ్రీ పెద్ద బాలయోగీశ్వరుల జన్మదినోత్సవ వేడుకలకు హాజరైన

# ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే బుచ్చిబాబు



**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 23:** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో ప్రసిద్ధి చెందిన ఓం భగవాన్ పెద్ద బాలయోగీశ్వరుల వారి 95 వ జన్మదినోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తో కలిసి అమలాపురం ఎంపీ హరీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి తాడి నరసింహారావు, గోలకోటి దొరబాబు, దాట్లబాబు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జన్మభూమి ఎక్స్ప్రెస్ కు హాల్ట్ ఇవ్వాల్సిందే



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 23...** జన్మభూమి ఎక్స్ప్రెస్ కు హాల్ట్ ఇవ్వాల్సిందేనని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. నిడదవోలు అమృత్ భారత రైల్వే స్టేషన్ లో జన్మభూమి, ఎల్. టి .టి.ఎక్స్ప్రెస్ కు హాల్ట్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తూ పట్టణ పేదల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. జన్మభూమి ఎక్స్ప్రెస్ అలాగే ఈ ఎల్ టి టి ఎక్స్ప్రెస్ కు అల్ట్ నిడదవోలు రైల్వే స్టేషన్ లో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. నిడదవోలు కూడా రాజమండ్రి పార్లమెంటు పరిధిలోని ఉంది అనే విషయాన్ని పార్లమెంట్ సభ్యులు గుర్తించాలని పేర్కొన్నారు.

# కల్తీ మద్యం నివారణకు చెక్ చేయండి



**ఏలూరు జిల్లా, పెదపాడు మండలం అక్టోబర్ 23 (మనసులో మాట)...** పెదపాడు గ్రామం లోని మద్యం దుకాణం వద్ద కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సురక్షయాపపై అవగాహన కార్యక్రమాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వంలో 3500 కోట్లు రూపాయలు అక్రమ మద్యంపై సొమ్ము చేసుకున్నారని తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అటువంటి వాటికి తావు లేకుండా అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరూ మద్యం క్వాలిటీని పరీక్షించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ...



**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 23..** ఇటీవల వివిధ అనువత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 25 మందికి రూ.12,79,254/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. చెక్కులను మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఆయా వార్డు, గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన ప్రభుత్వ పాఠశాల రోడ్డు

- రోడ్డు మరమ్మతులకు దిక్కులేదు
- వాటర్ ట్యాంక్ చుట్టూ పిచ్చి మొక్కలు
- పాఠశాల పక్కనే మురికి గుంటలు
- పంచాయతీ కార్యదర్శి కి కనీసం బాధ్యత కూడా లేదని గ్రామస్తులు ఆగ్రహం



**ఎటపాక( మనసులో మాట), అక్టోబరు 23:** అల్లూరి సీతారామ రాజు జిల్లా కూనవరం మండలం పోచవరం పంచాయతీ చిన్న పోలిపాక గ్రామానికి మోక్షం లభించడం లేదు. ఎప్పుడూ అభివృద్ధికి ఆమడ దూరంలోనే గ్రామం ఉంది ఈ గ్రామం . చిన్న పోలిపాక గ్రామంలోని సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. చిన్న పోలిపాక ఎంపీపీ స్కూల్ రోడ్డు మీద ఎద్దు, పశువుల రోడ్డు మీదే కట్టేస్తున్నారని దీని వలన వాహనాల రాకపోకలకు మరియు విద్యార్థులు ఆ రోడ్డు వైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. పాఠశాల పిల్లలకు త్రాగునీటికి వెళ్లే వాటర్ వాటర్ ట్యాంక్ చుట్టూ విపరీతమైన చెట్లతో మూసుకొని ఉంది. కనీసం సచివాలయ సిబ్బంది కానీ పంచాయతీ సెక్రటరీ కానీ ఆ పంచాయతీలో అడుగుపెట్టిన పాపాన పోలేదు. ఆ గ్రామంలో వీధిలైట్లు వెలిగే కరెంటు స్తంభాలు చెట్లు మూల కంపలతో చెట్లు మూల కంపలతోమూసుకొని ఉండటం వలన వీధి లైట్ ఉన్నా కూడా అంధకారంగానే ఉంది.

**అల్లూరి జిల్లా ఆర్థిక కన్వీనర్ దేగల హరినాథ్ ఆగ్రహం...**

పోచవరం పంచాయతీలోని చిన్నపొలిపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు వెళ్లే రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో నీటి గుంతలు పోచవరం పంచాయతీలోని చిన్నపొలిపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు వెళ్లే రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో మురికి కాలువలు మురికి కాలువలు రావు గారికి చుట్టుపక్కల పశువులు ఉండటంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని అల్లూరి జిల్లా ఆర్థిక కన్వీనర్ దేగల హరినాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పాఠశాలకు నాడు -నేడు పనులు వచ్చిన కానీ వాటిని దుర్వినియోగం చేసి కనీసం రహదారి సౌకర్యం కూడా కల్పించలేదనివదేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



# పేదల జీవితాలతో ఆటలా!

- ఆరోగ్య శ్రీ సేవలు తక్షణమే అమలు చెయ్యాలి
- వైస్సార్ పార్టీ సీ ఈ సి సభ్యుడు పితాని బాలకృష్ణ

**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 23 :** చంద్రబాబు అప్పులు చేసి అభూత కల్పనపై ఖర్చు పెడుతున్నారు అంటూ వైయస్ఆర్‌సీపీ సి ఈ సీ సభ్యుడు పితాని బాలకృష్ణ ఘాటు విమర్శలు చేశారు. వైయస్ జగన్ చేసిన పనులను చూసి కాపీ కొట్టడమే చంద్రబాబుకు తెలిసిన విద్య అని ఎద్దేవా చేశారు.
అలాగే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది అంటూ వ్యాఖ్యలు చేశారు.
చంద్రబాబు ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేశాడు . వైయస్ జగన్ ఆరోగ్యశ్రీకి గ్రీన్ చానల్ అని పెట్టి ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లించారు. ఆరోగ్య శ్రీ ఉద్యోగులు రోడ్డుపై నిరసనలకు దిగుతున్నారు. ప్రతి సందర్భంలో వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా కూటమి నేతలు విర్రవీగుతున్నారు.
రాష్ట్రంలోని లక్షలాదిమంది నిరుపేద రోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుంటుందని బాలకృష్ణ ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ పేరిట నిర్వహిస్తున్న పేదల వైద్య సదుపాయాన్ని గత నెల 24 ఓపి, ఈనెల 10 నుండి ఎమర్జెన్సీ సేవలను నిలిపివేయడం దుర్మార్గమని అన్నారు. నెట్వర్క్ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2700 కోట్ల రూపాయల బకాయిల చెల్లింపు చేయలేక దాట వేత ధోరణి అవలభిస్తోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటికే అనేక దఫాలు ఇదేవిధంగా ఆసుపత్రులు వైద్యానికి నిరాకరిస్తున్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడంతో పేద ప్రజలు అల్లాడిపోతున్నారని వైద్య సేవలు నిలిచి దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారని బాలకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు అందక ప్రాణాలు కోల్పోయే రోగుల కుటుంబాలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో మాట్లాడాలని కోరారు. ఆసుపత్రులకు బకాయి పడ్డ మొత్తం సొమ్ములు చెల్లించాలని, తక్షణమే ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవాలని బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై ఆందోళన చేపడుతుందని, పేద ప్రజల పక్షాన న్యాయం జరిగే వరకూ పోరాడుతుందని ఆయన తెలియజేశారు.

# నిండా ముంచిన అల్ప పీడనం

## దుఃఖ సంద్రం లో రైతాంగం




**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 23..** ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అంది వచ్చే సమయంలో బంగాళాఖాతం లో ఏర్పడ్డ అల్ప పీడనం కారణంగా ఏర్పడ్డ భారీ వర్షాలు,ఈదురు గాలులకు మండలం లోని వందల ఎకరాల్లో పంట నీట మునిగి రైతు కంట కన్నీరు మిగిల్చింది.ఎకరాకు 25 వేలు పంట పెట్టుబడులు పెట్టినట్లు పంట నిమిత్తం చేసిన అప్పులు వడ్డీలు కట్టలేని పరిస్థితి దాపురించిందనీ వాపోయారు. ప్రభుత్వం ఆదుకోకపోతే తమ పరిస్థితి దయనీయం గా మారుతుందన్నారు. పెట్టుబడులు, అధికారికం గా 650 ఎకరాలు నీట వరి పంట నానుతున్నట్లు ,ఎకరాకు ఉప్పునీటి ద్రావకం గా పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి రైతులకు సూచించారు.మండలం లో గ్రామాల్లో గడిచిన మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు వల్ల గ్రామాల్లో జన జీవనం స్తంభించింది.లోతట్టు ప్రాంతాల్లో జలమయం కావడంతోనూ ,మురుగు నీరు బయటికి వెళ్ళే మార్గం లేక పోవడం తో కాలనీ వాసులు రెండు రోజులుగా బురదలోనే తిరుగవలసి వస్తోంది. సీజనల్ వ్యాధులు ప్రబలే సమయం కావడం తో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

## తెలుగు విశ్వ విద్యాలయం ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన

# ఆచార్య మునిరత్నం నాయుడు

- తెలుగు భాషా పరిరక్షణకు అంకిత భావంతో కృషి
- స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకితమవుతా
- ఉప కులపతి డీ మునిరత్నం నాయుడు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** రాజమహేంద్రవరం 'శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం'లో ఉప కులపతిగా ఆచార్య డీ మునిరత్నం నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, విశ్వ విద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు. ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆచార్య డీ మునిరత్నం నాయుడు మాట్లాడుతూతెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని, ఈ సందర్భంగా తనకు ఎంతో ప్రేరణనిచ్చిన స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు పునరంకితమవ్వడం తమ అదృష్టం అన్నారు. ఈ విశ్వ విద్యాలయం ఎన్టీఆర్ మానస పుత్రిక అని, ఆయన కలలలోని తెలుగు తల్లి గౌరవం పెంచే ఆవిష్కరణలలో ఒకటని గుర్తు చేశారు. తమిళనాడులో తమిళ విశ్వ విద్యాలయం స్థాపనకు స్ఫూర్తిగా, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మొదట మహిళా విశ్వ విద్యాలయం, అనంతరం తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమానాభివృద్ధి దృష్ట్యా రాజమహేంద్రవరం, శ్రీశైలం, వరంగల్, హైదరాబాద్‌లలో విభిన్న పీఠాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మొదటి ఉప కులపతి ఆచార్య దోణప్ప శత జయంతి ఉత్సవాలు ఈ ఏడాది నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం విశ్వ విద్యాలయం పరిధిలో 22 విభాగాలు ఉన్నాయని, అందులో భాషా పీఠం, చరిత్ర-సంస్కృతి పీఠం ముఖ్యమైనవని అన్నారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని, రాజమహేంద్ర వరం కేంద్రంలో తెలుగు ఎంఏ, శ్రీశైలంలో సంస్కృతి, చరిత్ర విభాగాల్లో ఎంఏ, పీహెచ్‌డీ, అలాగే కూచిపూడి సిద్ధేంద్ర కళా క్షేత్రంలో నృత్యానికి సంబంధించిన సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన అడ్డంకులు అధిగమించి మిగిలిన కోర్సులు కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మానవ వనరుల నియామకాలలో భాగంగా రిజిస్ట్రార్, ఇతర ప్రధాన విభాగాల అధికారులను, ఇతర సిబ్బంది నియామకాలు పూర్తి చేసుకుని, 2026 జనవరి నాటికి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా తెలుగు భాషాభివృద్ధి కోసం పనిచేస్తున్న 400కి పైగా సంఘాల సూచనలు పరిగణనలోకి తీసుకుని, తెలుగు భాషను ప్రోత్సహించేందుకు అంకిత భావంతో కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా నవోదయ పాఠశాలలు, సీబీఎస్ఈ పాఠశాలల్లో మూడవ భాషగా తెలుగు బోధన ప్రవేశపెట్టడం జరుగుతోందని వెల్లడించారు.

**మాతృభాషలో విద్యా బోధనే ఎన్టీఆర్ ఆశయం: గోరంట్ల బుచ్చయ్య చౌదరి..**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మాతృ భాషలో విద్యా బోధన చేయాలనే దృఢమైన సంకల్పమే మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రధాన ఆశయం అన్నారు. ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమైనప్పటికీ, విద్యా బోధన మాత్రం మాతృభాషలో జరగాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. రాష్ట్ర విభజన వలన కొంత కాలం ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నా, ప్రస్తుతం వాటిని అధిగమించి తెలుగు విశ్వ విద్యాలయం పునర్ వైభవం దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ఈ విశ్వ విద్యాలయం అభివృద్ధి కోసం ఆక్రమణలో ఉన్న భూములకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రారంభానికి ముందే బీటీ రోడ్డు పనులు చేయాలని భావించామని చెప్పారు. త్వరలో లైబ్రరీ అభివృద్ధి, ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారి అనుసంధానం, భవన మరమ్మతులు, పెయింటింగ్ వంటి పనులకు చర్యలు చేపడతామని వివరించారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ విశ్వ విద్యాలయాన్ని సందర్శించి, అవసరమైన గ్రాంట్ విడుదల చేయనున్నారని తెలిపారు. ఆ సందర్శనకు ముందు చేపట్టవలసిన పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విశ్వ విద్యాలయ అధికారులను కోరారు.
యూనివర్శిటీ అభివృద్ధి కోసం తన పరిధిలో రూ.30 లక్షల నిధులు సమీకరించినట్లు తెలిపారు. భూములను సర్వే చేయించి, హద్దులు గుర్తించి కాంపౌండ్ వాల్ నిర్మాణం, విజ్ఞాన కేంద్రంగా ప్రాంగణాన్ని మలచడం, ఆక్రమణల తొలగింపు, సిబ్బంది, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.
తన పరిధిలోనే అదనంగా రూ.50 లక్షల నిధులు సమీకరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
రాష్ట్ర విభజనలో తెలుగు విశ్వ విద్యాలయం నష్టపోయిన సంస్థల్లో ఒకటని గుర్తు చేశారు. ఇంగ్లీష్ భాష అనుసంధాన భాషగా ఉపయోగపడవచ్చును గాని, ప్రధాన బోధనా భాష మాత్రం తెలుగు కావాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాలు మాతృ భాషలోనే బోధన వ్యవస్థలు అమలు చేస్తున్నాయని ఉదాహరణగా పేర్కొన్నారు. తెలుగు జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని సంకల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. తెలుగు భాష పరిరక్షణకు ఎన్టీఆర్ ప్రారంభించిన ఉద్యమమే ఈ విశ్వ విద్యాలయ స్థాపనకు మూలమని గుర్తు చేశారు. ఈ సందర్భంలో పీఠాధిపతి శ్రీశైలం ప్రాంగణం డాక్టర్ ముసుగు శ్రీనివాస్ రావు, పారిస్ తెలుగుపై పరిశోధన చేసిన డేనియల్ నెజర్స్, ఓఎస్డీ డాక్టర్ వీ నిరీక్షణ బాబు, తెలుగు విశ్వ విద్యాలయం ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ, ప్రముఖ కూచిపూడి గురువులు దుర్గాప్రసాద్ రావు, ప్రిన్సిపాల్ కూచిపూడి, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, తెలుగు విశ్వ విద్యాలయం మురళి రత్నాల తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులను ప్రోత్సహించండి

## తూర్పు నియోజకవర్గ నూతన కల్చరల్ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (మనసులో మాట) :** రాష్ట్రంలో కళలను అత్యంత ప్రోత్సాహం అంస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం కల్చరల్ నూతన కమిటీని గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కళాకారులకు పుట్టినిల్లని తెలిపారు. కళలను ప్రోత్సహించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ముందుంటారని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కళాకారులకు తాము అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కల్చరల్ కమిటీ నూతన అధ్యక్షుడుగా డీ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గా కె సురేష్, జనరల్ సెక్రటరీలుగా బి బాల సుబ్రహ్మణ్య చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి విజయ కుమారి, డి పూర్ణచంద్ర శాస్త్రి, సెక్రటరీలుగా వై కిషోర్ శర్మ, సిహెచ్ మీనా కుమారి, అఫీషియల్ స్పోకెన్ పర్సన్ గా డి మనోజ్ఞ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా వి మల్లికార్జున చారి నియమితులయ్యారు.

## కార్పొరేషన్ పాఠశాలల ఉపాధ్యాయుల

# పీఎఫ్ సొమ్ము ఇప్పించండి

- కమిషనర్ రాహుల్ మీనా ను కలిసి వినతి పత్రం సమర్పించిన ఏపీటీఎఫ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** ఇటీవల నగర పాలక సంస్థ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రాహుల్ మీనా ను ఏపీటీఎఫ్ కార్యవర్గ సభ్యులు గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. పాఠశాలలు, ఉపాధ్యాయులకు గల పలు అంశాలు, సమస్యలపై చర్చించారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ, ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల పీఎఫ్ లో ఉన్న నగదు 75 శాతం ఉపసంహరణకు, పీఎఫ్ ఖాతాలు రద్దుపరచి వారి సొమ్ము వారికి ఇప్పించాలని, నగర పాలక సంస్థ ఆధీనంలో ఉన్న అన్ని పాఠశాలల్లోను, మేజర్, మైనర్ రిపేర్ లు చేపట్టాలని, పాఠశాలల్లో పని చేస్తున్న "ఆయాల వేతనం ప్రతి నెలా సక్రమంగా వచ్చేటట్లుగా చేసి, వారి జీతం (గౌరవ వేతనం) రూ.4000ల నుండి 6 వేల రూపాయలకు పెంచాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. తమ వినతి పట్ల కమిషనర్ సానుకూలం గా స్పందించినట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ గౌరవాధ్యక్షుడు వీ అప్పయ్య శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి ఏ ఉదయ బ్రహ్మం, జిల్లా అధ్యక్షుడు డేవిడ్ లివింగ్ స్టన్, వైవీ రామారావు పాల్గొన్నారు.



# సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు ( మనసులో మాట)అక్టోబర్ 23...** సినీ హీరో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా తణుకు పట్టణంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. రాబోయే సినిమాలు విజయవంతం కావాలని ఎమ్మెల్యే కోరుతున్నట్లుగా తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా రక్తదానం చేసిన అభిమానులకు ఎమ్మెల్యే జ్ఞాపకలను అందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ ప్రభాస్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు




**ఎటపాక ( మనసులో మాట), అక్టోబరు 23:** ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ 46 వ పుట్టిన రోజు వేడుకలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రెబల్ యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కేక్ కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రముఖులు రంభాల నాగేశ్వరావు ముఖ్య అతిధిగా హాజరైన వేడుక సభలో ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంభాల మాట్లాడుతూ ప్రముఖులకు అభిమానులుగా ఉండటం ఒక ఎత్తైతే వారి ప్రత్యేక రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ వేడుకల్లో రెబల్ యూత్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు రంభాల కార్తీక్, కణితి రాజు, వాసం రాము,జువ్వాల మధు ,జువ్వాల.సతీష్, వెంకీ , పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర వాసులకు కరెంట్ కష్టాలు తప్పవని

# తాగునీటి కష్టాలు వస్తాయన్నా...

- ప్రజలను నమ్మబలికిన మాజీ ముఖ్య మంత్రి జగన్ క్షమాపణ చెప్పాలి
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై జగనన్న ఏం చెబుతారు...?
- బిజెపిరాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్




**కాకినాడ (మనసులోని మాట) అక్టోబర్ 23..** విశాఖలో గూగుల్ డేటా కేంద్రం ఏర్పాటు పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉంటే వైసీపీ నేతలు మాత్రం గడిచిన వారం రోజులుగా విషం చిమ్మటాన్ని ప్రజలు చీ చీ అంటున్నారని గ్రహించిన జగన్మోహన్ రెడ్డి దిద్దుబాటు చర్యలో భాగంగానే ప్లేటు ఫిరాయించి అంతా తన వల్లే జరిగింది అంటూ మరో రకమైన అబద్ధపు ప్రచారానికి శ్రీకారం చుట్టారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతిదీ పెద్దిరెడ్డి రవికిరణ్ గురువారం విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పెట్టిన ప్రెస్ మీట్ కి సమానంగా రవికిరణ్ కాకినాడలో మాట్లాడుతూ వైసిపి నేతలు వాళ్ళ మీడియా సోషల్ మీడియా గడిచిన వారం రోజులుగా గూగుల్ డేటా సెంటర్ అనవసరమని దీనివల్ల ఉత్తరాంధ్ర వాసులకు కరెంటు కష్టాలు తప్పవని త్రాగునీరు కష్టాలు వస్తాయని ఉద్యోగాలు పెద్దగా రావని చేసిన అసత్య అబద్ధ ప్రచారాలకి ముందు జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి అన్నారు. అయితే ప్రజల నుండి వస్తున్న తిరుగుబాటుని గ్రహించిన జగన్ నాలిక మడతపెట్టి ఈ రోజు వాళ్ల పార్టీ నేతలు మాట్లాడుతున్న దానికి భిన్నంగా ఈ డేటా సెంటర్ నా వల్లే వచ్చిందని 2020లోనే నేను ఒప్పందం చేసుకున్నానని అబద్ధాలు చెబుతున్నారు. వాస్తవానికి ఫిబ్రవరి 12, 2019 న జీవో నెంబర్ 9 ద్వారా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదాని డేటా సెంటర్ ఏర్పాటుకి పచ్చజెండా ఊపేరని దాని తర్వాత 15వ తారీఖున విశాఖలో భూమి పూజ కూడా చేశారని రవి కిరణ్ గుర్తు చేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఘనత నాకు ఇవ్వాలని అడుగుతున్నా జగన్మోహన్ రెడ్డి 2019లో ఇచ్చిన జీవోని కావాలనే విస్మరించటం ఎవరో పుట్టిన బిడ్డకి నేను తండ్రి అని చెప్పుకున్న చందంగా ఉంది అన్నారు. విడ్డూరం ఏమిటంటే ఇప్పుడు గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో చేసుకున్న ఒప్పందం కూడా గతంలో తాను ఆదానితో చేసుకున్న ఒప్పందానికి కొనసాగింపు అని చెప్పటం హాస్యాస్పదం అన్నారు. అదే నిజమైతే ఇప్పుడు గూగుల్ డేటా సెంటర్ అని ఎందుకు అంటున్నారని మీ లెక్కన దాన్ని ఆదాని డేటా సెంటర్ అనాలి కదా అని రవికిరణ్ సూటి ప్రశ్న వేశారు. గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ఆదాని సంస్థకి కాంట్రాక్ట్ ఇచ్చినంత మాత్రాన ఆ కంపెనీ ఆదా నీది ఎలా అవుతుందని ఈ మాత్రం కూడా జగన్ కి తెలియదా అని రవికిరణ్ నిలదీశారు. ఇంత మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి గారు కనీసం ప్రభుత్వానికి గాని రాష్ట్ర ప్రజలకు గాని ఇంత పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావడానికి స్వాగతిస్తూ శుభాకాంక్షలు చెప్పలేదని గూగుల్ అంటే అంత గుబులు దేనికని రవి కిరణ్ అడిగారు. ఇప్పటికైనా జగన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలకి శుభాకాంక్షలు చెబుతూ తమ కార్యకర్తలు మీడియా సోషల్ మీడియా వైసిపి నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలకి ప్రజలకి బాహాటంగా క్షమాపణ చెప్పాలని రవికిరణ్ డిమాండ్ చేశారు.

# బాలింత మృతి ఘటన పై విచారణ

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సమగ్ర విచారణ
- బాలింత శ్రీ దుర్గ మృతి కేసులో కీలక విషయాలను సేకరించిన విచారణ కమిటీ..
- ఆసుపత్రి సూపరిండెంట్ పై పలువురు బాధితులు నేరుగా విచారణ కమిటీకి ఫిర్యాదు చేసిన వైనం.





**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 23..** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన దొండపాటి శ్రీ దుర్గా అనే గర్భిణీ స్త్రీ పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో శిశువుకి జన్మనిచ్చిన అనంతరం తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితికి చేరుకోవడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలింత శ్రీ దుర్గ 15 వ తేదీ బుధవారం మృతి చెందిందిని ఆమె సోదరి సత్యలత తెలిపారు, పిఠాపురం ప్రభుత్వాసుపత్రి స్త్రీ ప్రసూతి నిపుణురాలు డాక్టర్ సుజాత మరియు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా శ్రీ దుర్గా ప్రసవ సమయంలో తీవ్ర ఒత్తిడికి లోనై మరణించిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులంతా పెద్ద ఎత్తున ఆసుపత్రిలో 21వ తేదీ మంగళవారం నాడు ఆందోళన చేపట్టారు, అనంతరం పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిణి కి బాలింత శ్రీ దుర్గ మృతి పై విచారణ జరిపి పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరియు వైద్యుల నిర్లక్ష్యం వల్లనే బాలింత మృతి చెందిందిని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

22వ తారీకు బుధవారం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి బాలింత మృతి పై సమగ్ర విచారణకు ఆదేశించారు, జిల్లాలో ప్రసూతి మరణాల నివేదికను అందించాలని కలెక్టర్ ను ఆదేశిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బందికి పవన్ కళ్యాణ్ పలు సూచనలు అందించారు, ప్రసూతి సమయంలో వైద్యులు నిర్లక్ష్యం చూపరాదని హితవు పలికారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో 23వ తేదీ గురువారం నాడు పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో బాలింత శ్రీ దుర్గ మృతిపై విచారణ జరిపారు, శ్రీ దుర్గ ప్రసవం సమయంలో విధులలో ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది సహా పారామెడికల్ సిబ్బందిని విడివిడిగా విచారించారు, బాధిత కుటుంబ సభ్యుల నుండి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు ఈ సందర్భంగా కాకినాడ జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ ఇరు పక్షాల నుండి సేకరించమని, బాలింత శ్రీ దుర్గ ఆసుపత్రిలో చేరినప్పటి నుండి చేసిన వైద్య వివరాలన్నింటినీ సేకరించామన్నారు, ఈ నివేదికను జిల్లా కలెక్టర్ వారికి ఉన్నత అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. విచారణ కమిటీకి పలువురు బాధితులు సూపరింటెండెంట్ పై ఫిర్యాదు చేసిన వైనం. గతంలో ఇలాంటి పలు ఘటనలు జరిగాయి అంటూ పలువురు బాధితులు విచారణ కమిటీకి స్వయంగా తెలియజేశారు. విరవ గ్రామానికి చెందిన అల్లు ఉమాదేవి అనే గర్భిణీ మహిళ జూన్ 24వ తేదీ 2025 నాడు పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా రెండు రోజులు పాటు ఆసుపత్రిలోనే వైద్యం అందించి 26వ తేదీ తెల్లవారుజామున గర్భంలో ఉన్న శిశువు పరిస్థితి విషమంగా ఉందని హుటాహుటిన కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించాలని అంబులెన్సు పై తీసుకువెళ్లాలని డాక్టర్ సుజాత సూచించారని డాక్టర్ సూచనలు మేరకు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే గర్భంలో శిశు మృతి చెంది మూడు గంటలు పైగా అవుతుందని నిర్ధారించారని గర్భిణీ మహిళ భర్త ఈరోజు అల్లు వీరబాబు విచారణ కమిటీకి తెలియజేశారు, పలువురు బాధితులు పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ప్రసూతి నిపుణురాలు డాక్టర్ సుజాత వైద్య సేవలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రసవ సమయంలో బాలింతల కుట్లు సక్రమంగా వేయకపోవడంతో ఇన్ఫెక్షన్ కి గురై తీవ్ర ఇబ్బందులు పడ్డామని పలువురు తెలుపుతూ అలాగే వైద్య సేవలలో అనేక లోటుపాట్లు ఉన్నాయంటూ పలువురు నేరుగా విచారణ కమిటీకి తమ యొక్క సమస్యలను విన్నవించుకున్నారు.. విచారణ అనంతరం ప్రభుత్వం మరియు వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారులు తీసుకునే చర్యలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాలి.. పలువురు రోగులు ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులు, సిబ్బంది యొక్క పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు, ఇప్పటికైనా తమ ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రక్షాళన చేయాలని కోరుతున్నారు. ఆసుపత్రిలో జరిగిన విచారణలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరిండెంట్ లావణ్య కుమారి తో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శేషేంద్ర శర్మ, శ్రీ ప్రసూతి నిపుణుల విభాగం హెచ్ ఓ డి అనురాగమయి పాడాపీడి చైత్ర వర్షిని తదితరులు పాల్గొన్నారు.

నా పేరు అల్లు వీరబాబు పిఠాపురం మండలం విరవ గ్రామ నివాసిని, నా భార్య అయిన అల్లు ఉమాదేవిని జూన్ 24 తేదీన పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం కోసం చేర్పించగా రెండు రోజులు నిరీక్షణ అనంతరం గర్భంలో ఉన్న శిశువు పరిస్థితి విషమంగా ఉందని కాకినాడ తరలించారు కాకినాడలో అప్పటికే శిశువు మృతి చెంది మూడు గంటల పైగా అవుతుందని తెలియజేశారు ఈరోజు విచారణ కమిటీకి స్వయంగా ఫిర్యాదు చేశాను ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ ఆసుపత్రి యొక్క వైద్యులు సిబ్బందిపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను..

**- అల్లు వీరబాబు, విరవాడ గ్రామం.**





## అక్రమ ఇసుక లారీలను అడ్డుకున్న

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** స్థానిక ఐఎల్టీడీ రైతు బజార్ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుకు లారీలను వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ ఆ పార్టీ శ్రేణులతో కలిసి అడ్డుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కి, ఆర్టీఓ సురేష్ కి ఫోన్ చేసి మాట్లాడారు. 25 యూనిట్ల సమర్ధత కలిగిన లారీలో 45 యూనిట్లు ఇసుకు లోడ్ చేసి రోడ్డు నిండా వంపుకుంటూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ అనేక మంది రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీని వల్ల ఎన్నో కుటుంబాలు నిరాశ్రాయులు అవుతున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు ఇసుకతో కోట్లు గడిస్తూ, ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. రాజమండ్రి రూరల్ ప్రధాన రహదారులకు రెండు వైపులా ఇసుక దారి పొడవునా కనిపిస్తుందని, ఇసుక లారీల కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. సామర్థ్యానికి మించి లారీలలో ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే పాలకులు, ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ ప్రశ్నించారు.






## వసతి గృహంలో బాలికలకు

# రక్షణ కల్పించారూ?

### మహిళా కమిషన్ సభ్యురాలు కర్రి జయశ్రీ



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 23 :** బాలికల వసతి గృహంలో ఉన్న బాలికలకు రక్షణ కల్పించారూ అంటూ మహిళా కమిషన్ సభ్యురాలు కర్రి జయశ్రీ ప్రశ్నించారు. కాకినాడ జిల్లా తునిలో గురుకుల పాఠశాలకు చెందిన మైనర్ విద్యార్థిని పై జరిగిన అత్యాచారం, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ఒక బాలికల వసతి గృహంలో ఉన్న బాలికను ఇద్దరు యువకులు అవహరించి అత్యాచారానికి పాల్పడిన వ్యవహారం మీద జయశ్రీ స్పందించారు. నిందితులను అరెస్టు చేసేందుకు, వారిని న్యాయస్థానం లో నిలబెట్టి చట్టపరంగా కఠినంగా శిక్షించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రాజమండ్రి ఎస్పీని జయశ్రీ కోరారు.

తుని, రాజమండ్రి ఘటనల్లో హాస్టల్లో చదువుతున్న పిల్లలు టార్గెట్ కావటాన్ని జిల్లా యంత్రాంగం పరిగణనలోకి తీసుకుని, వారి రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని జయశ్రీ కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే శిక్ష వడేలా పోలీసు యంత్రాంగం, ప్రభుత్వ యంత్రాంగం గట్టిగా కృషి చేయాలని ఆమె అన్నారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చిన్నపిల్లల మీద దాడులు విపరీతంగా పెరిగాయని వాటి పై కూడా ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని జిల్లా ఎస్పీ లతో మాట్లాడినట్లు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు కర్రి జయశ్రీ రెడ్డి తెలిపారు

## హాస్టల్ బాలికపై అత్యాచార ఘటనపై

# కదం తొక్కిన సీపీఐ

- కలెక్టరేట్ ముందు సీపీఐ - మహిళ సమాఖ్య ధర్నా
- ప్రభుత్వ బాలికల వసతి గృహ బాలికపై జరిగిన అత్యాచారం ఘటనపై ఏఎస్డబ్ల్యూఓ ను సస్పెండ్ చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండు
- సంక్షేమ హాస్టళ్ల బాలికలకు పటిష్ట భద్రత కల్పించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23:** సంక్షేమ హాస్టల్ లో విద్యను అభ్యసిస్తున్న బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని, కిడ్నాప్ కేసు కూడా పెట్టాలని, విద్యార్థినులకు భద్రత కల్పించాలని కోరుతూ సీపీఐ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద గంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ నగరంలో సంక్షేమ హాస్టల్ బాలికపై అత్యాచారం చేసిన ఘటన చాలా సిగ్గు చేటు అన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో బాలికలకు రక్షణ కొరవడిందని అన్నారు. బాలిక ఫిర్యాదు చేసేంతవరకు హాస్టల్ హెచ్డబ్ల్యూఓ, ఏఎస్డబ్ల్యూఓ కనీస విచారణ చేపట్టకపోవడం దారుణం అన్నారు. ఘటన పరిశీలిస్తే అనేక అనుమానలు కలుగుతున్నా యని, కాబట్టి ఘటన పై సమగ్ర విచారణ జరపాలని డిమాండు చేశారు. ఇప్పటికైనా సంక్షేమ హాస్టల్స్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండు చేశారు. సంక్షేమ హాస్టల్స్ పై అధికారాల నిఘా కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజమండ్రి ఏఎస్డబ్ల్యూఓ స్థానికంగా వుండరని, సోమవారం ఎస్డబ్ల్యూఓ ను సస్పెండు చేయాలని మరొక సారి ధర్నా నిర్వహిస్తామని, మా పోరాటం ఆగదని హెచ్చరించారు. మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పీ లావణ్య మాట్లాడుతూ ప్రతి మహిళా సంక్షేమ హాస్టల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. ఈ ఘటనలో హెచ్డబ్ల్యూఓ, ఏఎస్డబ్ల్యూఓ నిర్లక్ష్యం కనపడుతోందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు, నగర కార్యదర్శి వీ కొండలరావు, ఏఐటీయూసీ నాయకులు రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరావు, జట్ల లేబర్ యూనియన్ కార్యదర్శి సప్ప రమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పీ త్రిమూర్తులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యురాలు సేపని రమణమ్మ, టీ నాగేశ్వరావు, ఎస్ నాగమణి, జట్ల సంఘం అధికార బాడీ నల్ల రామారావు, పీ దేముడు బాబు, రెడ్డి వెంకటరావు, బాలకృష్ణ, ప్రజానాట్య మండలి ఉమ, మున్సిపల్ నాయకులు డీ దుర్గమ్మ, కాకి శారద, పోలమ్మ, గురి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడల్లో మొక్కలు నాటే కార్యక్రమం

### - పర్యావరణ పరిరక్షణపై కలెక్టర్ పిలుపు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23 :** విశాఖపట్నంలో నవంబరు 14, 15 తేదీలలో నిర్వహించనున్న భాగస్వామ్య పారిశ్రామిక సదస్సు నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక వాడల్లో స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం సాయంత్రం ధవళేశ్వరం ఇండస్ట్రియల్ ఏరియాలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ అక్టోబరు 15 నుంచి నాలుగు వారాల పాటు పారిశ్రామిక వాడల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మొదటి వారం పారిశుధ్య కార్యక్రమాలు, రెండవ వారం పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి పరిశ్రమ, పారిశ్రామిక వాడ పరిసరాల్లో పచ్చదనం పెంపొందిం చడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యే దిశలో సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేయాలని, స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రజలను కోరారు. "పర్యావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పరిశ్రమలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. పర్యావరణాన్ని కాపాడడం ద్వారా కార్మికుల ఆరోగ్య భద్రతను నిర్ధారించవచ్చు" అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బీ రమణ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, విశాఖపట్నం సదస్సు నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు కూడా ప్రారంభించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం ఎస్టేట్ అధ్యక్షుడు మార్ని వాసుదేవ్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, జోనల్ మేనేజర్ ఆదిరెడ్డి రమణా రెడ్డి, డీఐసీ జనరల్ మేనేజర్ వానిధర్ రామన్, ఏపీఐఐసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బీ రాధామూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, పలువురు అధికారులు సూర్య ప్రకాష్, భాస్కర్, ప్రభాకర్, శ్రీహరి, పారిశ్రామిక వేత్తలు ఏ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ధాన్యం సేకరణలో టార్గెట్లు వద్దు

- ప్రతి గింజ కొనుగోలు చేయాలి
- కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు

**మండపేట (మనసులో మాట), అక్టోబరు 23:** రాష్ట్రంలో ఈ సీజన్లో పండిన ధాన్యం సేకరణకు ఎలాంటి టార్గెట్లు విధించకుండా రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం మద్దతు ధరకు సేకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు. విజయవాడలోని రాష్ట్ర పౌర సరఫరా శాఖ కార్యాలయంలో గురువారం పౌర సరఫరా సంస్థ వైస్ చైర్మన్ మేనేజంగ్ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు. మండపేటలోనీ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఖరీఫ్ 2025లో పండిన వరి పంటకు ఏ విధమైన టార్గెట్ లేకుండా ప్రతి గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 2025 కు సంబంధించి ఖరీఫ్ లో వచ్చిన వరి దిగుబడి ఆధారంగా ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖచే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి జిల్లాలోని అన్ని ఆర్బీఎస్ కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లాలో రైతు భరోసా కేంద్రంలో జిల్లా అంతటా ఒక యూనిట్ గా చేసి రైతులు ధాన్యం తమకు నచ్చిన రైస్ మిల్లులో అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి జిల్లాలో పడిన పంటకు టార్గెట్లు నిర్ణయించినట్లు తెలిసిందన్నారు. రైతు పండించిన పంట కొంత మేరకు ప్రభుత్వం కొనుగోలు చేసి, మిగిలింది కొనుగోలు చేయకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఏ విధమైన టార్గెట్లు లేకుండా రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు విధించిన టార్గెట్లను పెంచి రైతు దగ్గర ఉన్న మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తూ ప్రతి జిల్లాను ఒక యూనిట్ గా పరిగణించాలన్నారు. అన్ని రైస్ మిల్లులు ఆ జిల్లాలోని ఆర్ బి ఎస్ లో కనబడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తక్షణం రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ ప్రతినిధి వడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ పై విద్యార్థులకు అవగాహన



**ఏలూరు జిల్లా, నూజివీడు టౌన్, అక్టోబర్ 23 (మనసులో మాట)..** పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగముగా నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్, ఎస్ఐ నాగేశ్వర రావు మరియు సిబ్బంది తో కలిసి నూజివీడు స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమము ను గురువారం నిర్వహించినారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాలపై పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని నూజివీడు టౌన్‌లోని పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించమన్నారు. నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ సత్య శ్రీనివాస్,ఎస్ఐ నాగేశ్వర రావు మరియు ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినా పోలీస్ అధికారులు, పోలీస్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత మరియు అమర వీరుల త్యాగాలను వివరించారు.ప్రాణ త్యాగం యొక్క విలువ పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించడం వలనే ప్రజలు శాంతి భద్రతలతో ప్రశాంతంగా జీవించగలుగుతున్నారు. అమర వీరుల త్యాగం యొక్క విలువను విద్యార్థులు గుర్తించాలని తెలిపారు. పోలీసులు కేవలం నేరాలను నియంత్రించడమే కాకుండా, ప్రజల భద్రత కోసం 24 గంటలు శ్రమిస్తున్నారని, ప్రతి కష్టంలోనూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. భవిష్యత్తు పౌరులుగా విద్యార్థులు చట్టాన్ని గౌరవించాలని, పోలీసులకు సహకరించి, శాంతి భద్రతల పరిరక్షణలో తమ సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. పోలీసు అమర వీరుల సేవలను స్మరించుకోవడం తో పాటు, వారికి గౌరవం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో దేశభక్తి, నిబద్ధత పట్ల అవగాహన పెరుగుతుందని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కాటికి చేరిన కథ....

- హత్యా లేక ఆత్మహత్యా?!
- కోమటి చెరువులోకి దూకిన నిందితుడు నారాయణరావు..
- మూత్రం పోసుకునే నెపంతో తప్పించుకునేందుకు ప్రయత్నించాడని తెలుపుతున్న పోలీసులు
- నాన్న మృతిపై అనుమానం ఉందంటున్న కుటుంబ సభ్యులు
- పంచనామా పూర్తయిన తర్వాత మార్చురీ రూమ్ లోనే నారాయణరావు మృతదేహం..







**కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 23 :** క్షమించరాని తప్పు జరిగింది.. ముసలి తాత కామ దాహానికి ఓ బాలిక బతుకు, ఆమె నూరేళ్ల గౌరవం మంటకలిసిపోయింది. శిక్ష బాధ్యుడికి పడాలి కానీ బాధితురాలికి పడకూడదు. కానీ దురదృష్టవశాత్తు తెలియకుండానే ఆ బాలికను కూడా సోషల్ మీడియా సాక్షిగా శిక్షించేశారు. రెండు రోజులుగా తుని ప్రాంతంలో జరిగిన మైనర్ బాలిక హత్యాచార ఘటనలో నిందితుడు నారాయణరావు చనిపోయినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే నిందితుడు తాటిక నారాయణరావు ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రి జిల్లా మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి తీసుకు వెళుతుండగా.. మార్గ మధ్యలో తనకి మూత్రం వస్తోందని ఆపమని నిందితుడు నారాయణరావు కోరి.. తుని పట్టణ శివారులోని కోమటి చెరువు లోకి దూకేయడంతో ఒక్కసారిగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి సమయం కావడంతో పాటుగా వాతావరణం కూడా అనుకూలించక పోవడంతో రాత్రి సమయంలో నిందితుని గాలింపు చర్యలు నిలిపివేశారు. అయితే తెల్లవారుజాము నుంచి గజ ఈతగాళ్ళను రప్పించి తెల్లవారుజాము నుంచి గాలింపు చర్యలు చేపట్టగా ఉదయం 9 గంటల ప్రాంతంలో నిందితుడి మృతదేహం లభించింది.

**నిందితుడు నారాయణరావు కుటుంబ సభ్యుల ఆవేదన ఇది...**

నిందితుడు నారాయణరావు చనిపోయాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు.. నిందితుడు చనిపోయిన ప్రదేశానికి చేరుకుని తన తండ్రి చావుకు న్యాయం చేయాలంటూ డిమాండు చేశారు. తన తండ్రిని కావాలనే చంపేశారని కుటుంబ సభ్యుల ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో సంతకాలు పెట్టించుకోవడానికి ఇంటికి నలుగురు పోలీసులు వచ్చారని, సంతకం పెట్టేంత వరకు మా వద్దనే ఉన్నారని, రాత్రి సమయంలో దూకేశాడని పోలీసులు చెబుతున్నారని ఇదంతా అవాస్తవం అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా మరోవైపు పోలీసులు మాత్రం నిందితుడు కావాలని దూకేశాడని ఆరోపిస్తున్నారు. మృత దేహాన్ని పంచనామా నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పంచనామా పూర్తయిన తర్వాత మృతదేహాన్ని తీసుకువెళ్లేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించారు. దీనితో పోలీసులు నిందితుడు నారాయణరావు మృతదేహాన్ని తుని ఏరియా మార్చురీ రూములో భద్రపరిచారు. తునిలో బాలికపై వృద్ధుడి అత్యాచారయత్నానికి సంబంధించిన వీడియోను ఎటువంటి గోప్యతా జాగ్రత్తలు తీసుకోకుండా సోషల్ మీడియాలో అప్లోడ్ చేసిన కొంత మందిపై కేసులు నమోదు అవుతున్నాయని తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు తెలిపారు. వారందరినీ సాయంత్రం లోపు అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే తమ బృందాలు సోషల్ మీడియా ఎకౌంట్లను తనిఖీ చేస్తున్నాయని, ఎవరైనా అసభ్యంగా వీడియోలు పెట్టినా, నిందితుడి కుటుంబ సభ్యుల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టులు పెట్టినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యామన్నారు. తుని పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. తొలుత బాలిక తో పాటు నిందితుడు నారాయణరావు ఉన్న వీడియోను ఒకరు చిత్రీకరించారని వారు మంచి ఉద్దేశంతో చిత్రీకరించినా అది వేరొకరికి ఫార్వర్డ్ అయిందని తెలిపారు. హంసవరం కేంద్రంగా ఈ వీడియోలన్నీ వివిధ గ్రూపుల్లో అప్ లోడ్ అయినట్లు నిర్ధారించుకున్నామన్నారు. దీనికి బాధ్యులైన కొందరిని ఇప్పటికే గుర్తించామని, వారిలో మహిళా నాయకులు కూడా ఉన్నారన్నారు. కొంతమందిని అదుపులోకి తీసుకోవడం కూడా మొదలైందని సీఐ తెలిపారు. తుని పట్టణంలో కూడా కొంతమందిని గుర్తించామని చెప్పారు. ఇలాంటి వీడియోలు ఎవరైనా సోషల్ మీడియాలో అప్ లోడ్ చేసి ఉంటే సాయంత్రం ఐదు గంటల లోపు వాటిని తక్షణమే డిలీట్ చేయాలని సీఐ కోరారు. తమ గౌరవానికి భంగం కలిగేలా సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారని, దీని వల్ల తాము తీవ్ర మనస్థాపానికి గురవుతున్నామని నిందితుడు నారాయణరావు కుటుంబ సభ్యులు తమకు ఫిర్యాదు చేశారని సీఐ చెప్పారు. ఇకపై ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# నేడు మావోయిస్టులు భారత్ బంద్ కి పిలుపు

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు
- సరిహద్దుల్లో పోలీసులు పట్టిష్టమైన భద్రత
- అనుమానితులపై నిఘా - రాత్రివేళ వాహనాలు దారి మళ్లింపు




**ఎటపాక( మనసులో మాట), అక్టోబరు 23:** అల్లూరి సీతారామ జిల్లా చింతూరు ఏజెన్సీలో నేడు మావోయిస్టులు అభయ్ పేరుతో భారత్ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యం చింతూరు డివిజన్ పరిధిలోనిలో పోలీసులు ప్రజలకు కానీ వాహనదారులకు కానీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మూడు రాష్ట్రాలు సరిహద్దు ప్రాంతమైన చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు చేసి ప్రతి ఒక్క వాహనదారున్ని వారి గుర్తింపు కార్డులను పరిశీలించి పంపుతున్నారు. అడవి ప్రాంతాల్లో ఉండే రహదారులను దారి మళ్లించి రాత్రి వేళలో కట్టుదిటమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలీసులు మారుమూల ప్రాంతాలలో ప్రతి ఒక్క వాహనాన్ని పరిశీలించి అనుమానితులను గుర్తించే ప్రక్రియలో ఉన్నారు.







### పోలీసుల నిర్లక్ష్యానికి నిరసనగా

## 26న చలో కోరుకొండ

### పిలుపునిచ్చిన దళిత నాయకులు

**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 23 :** 23రోజులు క్రితం మధురపూడి గ్రామానికి చెందిన దళిత యువకుడు పాముల శ్రీను పై గాడాల గ్రామానికి చెందిన అగ్రవర్ణానికి చెందిన కొంతమంది యువకులు బాను పబ్లిక్ స్కూల్ మెయిన్ రోడ్డు సెంటర్ డివైడర్ మధ్యలో ఉన్న కరెంట్ ఇనుప స్తంబానికి బైండింగ్ వైరులతో కాళ్ళు, చేతులు కట్టేసి కొట్టడం చాలా బాధాకారమని దళిత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు దళిత నాయకులు మాట్లాడుతూ ఈ ఘటనలో ప్రధాన నిందితులుగా 9మందిని గుర్తించిన పోలీసులు 4గురు నిందితుల్ని మాత్రమే అరెస్ట్ చేశారన్నారు. ఘటన జరిగి 23 రోజులు గడుస్తున్న మిగతా 5గురు నిందితుల్ని ఇప్పటి వరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు. రాజానగరం నియోజకవర్గ జిల్లా, రాష్ట్ర దళిత నాయకులను ఆందోళన కలిగించే విధంగా పోలీసుల తీరు కనిపిస్తుందని, అందుకే రాజానగరం నియోజకవర్గ దళిత నాయకులు, పెద్దలు తీసుకున్నటువంటి నిర్ణయం ప్రకారం ఈ నెల 26 ఆదివారం మధ్యాహ్నం 2గంటలకి చలో కోరుకొండ పిలుపు నివ్వడం జరిగిందన్నారు. దళితలు ప్రతి ఒక్కరు తమ సంఘీభావం తెలియజేసి ఈ ధర్నాలో పాల్గొని పాముల శ్రీనుకి న్యాయం జరగడంతో పాటు ఇలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా దళిత గలాన్ని కోరుకొండలో మారు మ్రోగేలా జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి దళిత నాయకులు పాల్గొంటున్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న దళిత సంఘాల నాయకులు, దళిత యువకులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దళిత యువకుడు పై అమానుషంగా ప్రవర్తించిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని బాధితుడికి న్యాయం జరిగేలా పోలీసు ఉన్నతాధికారులు కృషి చేయాలని , ఆదివారం చేపట్టిన చలో కోరుకొండ కార్యక్రమంలో దళిత సోదరులు, దళిత నాయకులు బాధ్యతగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళిత నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నక్క రాంబాబు రమాదేవి, పిట్టా కృష్ణ, గొల్లపల్లి ప్రవీణ్, కొండేటి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- రూ 2.50 కోట్లు నిధులు వెంటనే విడుదల చేయాలి
- ఈనెల 23న విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవల బకాయిల చెల్లించాలని కోరుతూ ఆందోళన
- ఐఎంఏ, ఆశ ఆధ్వర్యంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు ఆందోళన




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 23 :** తొమ్మిది నెలలుగా పెండింగ్లో ఉన్న ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఐఎంఏ, (ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ) ఆశ (ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. బుధవారం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు,వైద్య సిబ్బంది ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య శ్రీ బకాయిలు తొమ్మిది నెలలు ఆగిపోయాయని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లు అప్పులు చేసి పేద ప్రజలకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ 3 వేల కోట్లు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలకు ఇబ్బంది కలగకూడదని సదుద్దేశంతో ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లు వైద్య సేవలు కొనసాగిస్తున్నామని, గత పది రోజులుగా ఎన్టీఆర్ వైద్య సేవలను ప్రైవేట్ హాస్పిటల్స్ లో నిలిపివేశామని వివరించారు. వెంటిలేటర్ పై ఉన్న వైద్య రంగాన్ని ఆదుకోవాలంటే రూ 6. 70 వందల కోట్లు రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పిడుగు విజయభాస్కర్ మాట్లాడుతూ కూడు, గూడు, ఆరోగ్యం ప్రజలకు అవసరమని తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వహణ ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఇల్లు, పొలాలు, బంగారు నగలు తాకట్లు పెట్టి హాస్పిటల్స్ నిర్వహణ చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవల కు రూ 3 వేల కోట్లు రూపాయలు చెల్లించాల్సి ఉందని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ మనుగడ సాగించాలంటే వెంటనే రూ 6. 70 వందల కోట్లు రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైద్యరంగంపై నిర్లక్ష్యం వీడి ఎన్టీఆర్ వైద్య ఆరోగ్యశ్రీకి చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23వ తేదీ న విజయవాడలో ధర్నా చౌక్ వద్ద ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవల బకాయిల చెల్లించాలని కోరుతూ ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శుక్రవారం 24 అక్టోబర్ 2025


# మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపికి ఎదురుగాలి వీస్తోందా

**టిడిపి కార్యకర్తల్లో సన్నగిల్లుతున్న ఆశలు**
**మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీల మారిన వ్యక్తులు సీట్ల కోసం ఆరాటం**
**కూటమి నాయకుల్లో సందిగ**



**ధర్మవరం, అక్టోబరు 23 (మనసులో మాట)**:తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ధర్మవరం అంటే టిడిపికి పెట్టని కోట, అయితే ప్రస్తుతం ధర్మవరంలో టిడిపికి ఎదురుగాలి వీస్తోందని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. పార్టీ ఆవిర్భవం నుంచి పార్టీకి జెండా మోసిన కార్యకర్తలను నాయకుల పట్ల ఇటీవల పార్టీలకు వచ్చిన నాయకులు గుర్తించడం లేదని ఎద్దేవ చేస్తున్నారు. ప్రస్తుతం రానున్న మున్సిపాలిటీ స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీలు మారిన నాయకులు కార్యకర్తలు సీట్ల కోసం నాయకుల వద్ద ఇప్పటినుంచే తంటాలు పడుతున్నట్లు గుసగుసలు కూడా వినపడుతున్నాయి. అంతేకాకుండా మున్సిపాలిటీ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏమి చేయాలో పాలు పోక కూటమి నాయకులు సందిగ్గం చెందుతున్నట్లు వినపడుతోంది. 2014 శాసనసభ ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీపడి గెలిచిన వ్యక్తులు 2019లో వైసీపీ పార్టీ వీచిన గాలికి ఎగిరిపోయి, తాము సంపాదించిన ఆస్తులను కాపాడుకోవడము కోసం ఇతర పార్టీలోకి వెళ్లడం జరిగింది. అయితే అటు తరువాత 2022 వరకు ధర్మవరంలో టిడిపికి సరైన నాయకత్వం లేక కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రస్తుతం ఉన్న నాయకుడు అండగా ఉండడం జరిగింది. 2024 శాసనసభ ఎన్నికల్లో ధర్మవరం టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేసిన ఎన్డీఏ తో జతకట్టడంతో ధర్మవరం టికెట్ ప్రస్తుతం టిడిపిలో ఉన్న నాయకునికి దక్కలేదు. దీంతో బిజెపి తరఫున 2014 లో టిడిపి నుంచి గెలిచిన వ్యక్తి కూడా ఇక్కడ టికెట్ రక్షించుకోవాలని చూశారు. అయితే ఇక్కడ మూడు పార్టీల నాయకుల లోలోపల ఎమ్మెల్యే టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేసిన అనూహ్యంగా బీసీ వ్యక్తికి ఎన్డీఏ కుటుంబం తరఫున ధర్మవరం శాసనసభ టికెట్టు ఇవ్వడం జరిగింది. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న పార్టీ పట్ల ప్రజలు అసంతృప్తి చెందారు. దీంతో అనూహ్యంగా ప్రజలు తమ ఓటు ద్వారా మలుపు తిప్పారు. 2024 మేలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి ఇక్కడి నుంచి అతి తక్కువ మెజార్టీతో గెలిచారు. గెలిచిన ఆరు నెలలకు వరకు కూటమి నాయకులు ఒకరికొకరు కలిసి పని చేశారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రజల్లో మేమంతా ఒకటే అన్నట్టు ఉంటూ ఎవరికి వారే యమునా తీరే అయినట్లు ప్రవర్తిస్తు వచ్చారు. దీనిపై అధిష్టానం కూడా వీరి ప్రవర్తన సరళి సరిగా లేకపోవడం వలన పిలిపించి మందలించడం కూడా జరిగినట్లు తెలుస్తోంది. అయితే రానున్న మున్సిపాలిటీ స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఇండియా తో జతకట్టిన పార్టీల నాయకులు కార్యకర్తలు కూడా ఎన్నికల్లో పోటీ పడాలని ఉద్దేశాలు కనబడుతున్నాయి. దీంతో మున్సిపాలిటీలో గల 40 వార్డులో పార్టీలు మారిన కార్యకర్తలు నాయకులు తాము కూడా పోటీ చేయాలని కూటమి నాయకులతో చర్చ ల్లో కొనసాగిస్తున్నారాన్న విషయం వినబడుతోంది. మరి కూటమి నాయకులు మున్సిపాలిటీ ఎన్నికల్లో వారి యొక్క ప్రతిభ ఏ విధంగా కనబరుస్తారో వేచి చూడాల్సిన అవసరం కూడా ఉంది. గత ప్రభుత్వంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఆసరాగా చేసుకుని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపికి దీటుగా పనిచేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపికి కలిసి వస్తుందా 2024 జూన్ 4 కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వార్డుల్లో ఉన్న బిజెపి, జనసేన, టిడిపి, నాయకులు సామాన్య ప్రజలు అక్కడక్కడ ఇబ్బందులు గురి చేశారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన తీర్పును మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి పార్టీకి ఇవ్వాలని ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ నాయకత్వం లోపం అన్న ప్రధాన కారణం అని కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ కోసం పనిచేయని వారిని ప్రోత్సహించి పార్టీ కోసం కష్టపడ్డ వారిని దూరం పెట్టి తమ కమ్యూనిటీకి ఎక్కువ సంశిత స్థానం ఇస్తున్నట్లు గుసగుసలు కూడా వినపడుతున్నాయి. అంతేకాకుండా చౌక ధాన్య డిపోలో తమ వర్గాలకే కేటాయించడం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు చౌక ధాన్య డిపో డీలర్లు అన్యాయానికి పాల్పడుతున్నారని విమర్శలు కూడా వినపడుతుంది. వీరి పట్ల కూటమి నాయకులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం కూడా ఒక కారణంగా ప్రజలు భావిస్తున్నారు.నాయకుడు మారితే న్యాయం జరుగుతుందని ఓటు వేశాం2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్నటువంటి అప్పటి ప్రభుత్వం లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు నాయకుడు మారితే న్యాయం జరుగుతుందని భావించారు. అయితే నాయకుడు మారిన కష్టాలు తీరలేదని ప్రజలు భావిస్తున్నారు. గతంలో




భూ కబ్జాలు, భూ వివాదాలు, స్థలాలు కబ్జాలు, అప్పులు ఇచ్చిన వారిపైన దాడులు, ఇవే కాకుండా ప్రభుత్వ పథకాలు మున్సిపాలిటీ పొదుపు సంఘాల్లో, అవినీతి అక్రమాలు, పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలంటేనే అప్పట్లో



భయభ్రాంతులను కలిగేవని, ఇలా అనేకమంది అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టిన వారిని నుంచి విముక్తి లభించే న్యాయం జరుగుతుందని అనుకున్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వమును కూడా అదే తీరు కనబడడం వలన ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వంలో కూడా సేమ్ టు సేమ్ అన్నట్లు ఉందని ప్రజలు మండిపడుతున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే చేనేతలకు సముచిత స్థానం ఇస్తారని ఆశపడ్డారు. అయితే బీసీలకు మరియు ఇంత అన్యాయం జరిగి పోయింది చేనేతలను గుర్తించే పరిస్థితుల్లో లేరని చేనేతలు ఎన్నికల్లో బీసీ నాయకులు గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తే పదవులు పొందిన తర్వాత స్థానిక నాయకులు పక్కన పెట్టి, ఎక్కడి నుంచో వచ్చిన వారిని సముచిత స్థానం ఇచ్చి ఇక్కడ నాయకులకు అవహేళన కలిగే చెట్టు పక్కన పెట్టారని విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి 480 నుంచి 500 రోజులు కావస్తున్న కార్యకర్తలకు పార్టీని నమ్ముకున్న వారికి మొండిచేయి తప్ప ఏమీ లేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. సూపర్ సిక్స్ పథకాలను చూపించి టిడిపి ఎన్నికల్లో గెలుపొందుతుందా

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో సూపర్ సెక్స్ పథకాలను చూపించి ఎన్నికల్లో గెలిచిన విధంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా సూపర్ సిక్స్ పథకాలను చూపించి మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్సిపాలిటీ చైర్మన్ పదవితో పాటు మున్సిపాలిటీ పరిపాలన వి ధానాన్ని చేజిక్కి చ్చు కుంటుందా అన్నదే హాస్యాస్పదంగా మారుతుంది. ఏది ఏమైనా మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి నాయకుల పనితీరు ఎలా ఉంటుందోనని వారి యొక్క విధివిధానాలతోనే టిడిపి పార్టీ మున్సిపాలిటీ కైవసం చేసుకుంటున్నా లేదా అన్నది వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా వుంది. టిడిపి పార్టీలో వైట్ అండ్ వైట్ కే సముచితస్థానం తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడని నాయకులు వైట్ అండ్ వైట్ వేసుకుని నాయకుని ముందర బాహాటాలు ప్రదర్శించే వారికే ఎక్కువ సముచిత స్థానం ఉందని, పార్టీ అంటే కార్యకర్తనే కార్యకర్త అంటే పార్టీ అని నాయకులు గుర్తించడం లేదనీ తమ వ్యక్తిగత భావాలు అక్కడక్కడ వినిపిస్తున్నారు. అంతేగాకుండా కమ్యూనిటీకి కూడా ఎక్కువ సముచిత స్థానం ఉన్నట్లు కూడా తెలుస్తోంది. దీనివల్ల పార్టీకి నష్టమే తప్ప లాభం లేదనేది కూడా కార్యకర్తల్లో నాయకుల్లో ఆశలు సన్నగిల్లు తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ నాయకుల యొక్క విధివిధానాలతోనే పార్టీ గెలుపు ఉంటుంది తప్ప, ఎవరు ఏమి చేయలేని పరిస్థితి ఇక్కడ కనబడుతుందని తెలుస్తుంది.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు కృషి చేద్దాం

**పెనుమూరు, అక్టోబర్ 23 (మనసులో మాట)**:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు ప్రతి కార్యకర్త, నాయకులు కలిసికట్టుగా కృషి చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహాసముద్రం దయాసాగర రెడ్డి కోరారు. గురువారం ఉదయం పులిగుండు టూరిజం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధరనెల్లూరు నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. ముఖ్యంగా పెనుమూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిపించు కుంటామన్నారు. పార్టీ అధిష్టానం మేరకు గ్రామ, పంచాయితీ, మండల కమిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి కార్యకర్త, నాయకులు వర్గాలు పక్కనపెట్టి పార్టీ విజయానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దొరస్వామి యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాసముద్రం సురేష్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గోవిందరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకరరెడ్డి, సర్పంచులు జయ చంద్రారెడ్డి, కోదండరామిరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, దూది శంకర్, లోకేష్ రెడ్డి, దేవరాజులు రెడ్డి, రాజారెడ్డి, దాము రెడ్డి, రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు జీవనజ్యోతి పాఠశాల విద్యార్థులు



**ధర్మవరం అక్టోబర్ 23 (మనసులో మాట):** ఈనెల 7వ తేదీన అనంతపురం లోని అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీల్లో ధర్మవరం లోని జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులలో అండర్ 17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎస్. ఐశ్వర్య ఎస్. అతికా అలాగేఅండర్ 19 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎస్ అక్షిత ఎస్. జుహా తబుసుమ్ ఎంపిక కావడం జరిగింది అని హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు ఎంపికైన విద్యార్థులు ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు ఎంపికైన విద్యార్థులను సిస్టర్ సుజాత మరియు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు తోటి విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఒకేషనల్ కోర్స్ విద్యార్థినీలకు ఎంతో ఉపయోగం ఇన్చార్జి ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి.

**ధర్మవరం అక్టోబర్ 23 (మనసులో మాట)**:ఒకేషనల్ కోర్స్ విద్యార్థినిలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మోడల్ స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వోకేషనల్ టీచర్స్ చైతన్య లక్ష్మి ,రంగనాథ్లు పాఠశాలలోని నోరు మంది ఒకేషనల్ విద్యార్థులను నాలుగు దపాలుగా కొత్తపేటలోని దుర్గా ఎంబ్రాయిడరీ సెంటర్ కు వెళ్లి అక్కడ చేస్తున్న విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అక్కడ గల వర్క్ షాప్ లో కంప్యూటర్ ద్వారా చేసే విధానాన్ని అక్కడి నిర్వాహకులు విద్యార్థినీలకు తెలియజేశారు. మోడల్ స్కూల్లో చదువుతోపాటు ఒకేషనల్ కోర్సులో విద్యార్థినీలను మరింత




ప్రతిభావంతులుగా చేయుటకు కృషి చేస్తున్నామని ట్రైనర్స్ తెలిపారు. ఈ ఒకేషనల్ కోర్స్ పూర్తి చేసుకున్న వారు ఇంటి వద్దనే స్వయం ఉపాధి కల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనివల్ల మహిళలు స్వయం ఉపాధితో జీవితాన్ని గడిపే అవకాశం ఉందని తెలిపారు.

## ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోకి గ్రామాల విలీన ప్రక్రియను వెంటనే ఆపాలి



**ధర్మవరం అక్టోబర్ 23 ,(మనసులో మాట)**:ఒకరాజకీయ పార్టీ లబ్దికోసం గ్రామాల ప్రజలను ఆర్థికంగా బలి చేయవద్దని ధర్మవరం రూరల్ మండలంలో గల పలు గ్రామాలు ప్రజలు మున్సిపల్ కమిషనర్ వద్ద మొరపెట్టుకున్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోగల పోతులనాగేపల్లి గ్రామపంచాయతీ, తుంపర్తి కాలనీ, రేగాటిపల్లి గ్రామ పంచాయతీ,రేగాటిపల్లి కాలనీ,కునుతూరు కాలనీ,పోతుకుంట గ్రామ పంచాయతీ,పోతుకుంట బీసీ కాలనీ ఆయా గ్రామ పంచాయతీలను కాలనీలను ధర్మవరం పట్టణ మున్సిపల్ పరిధిలోకి విలీనం చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోమని ఆయా గ్రామ పంచాయతీ, కాలనీల ప్రజలు ధర్మవరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి మాట్లాడుతూ, ధర్మవరం పట్టణ మున్సిపల్ పరిధిలోకి రూరల్ మండల గ్రామాలను విలీనం చేయడాన్ని ఆయా గ్రామా ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారని తక్షణమే మున్సిపాలిటీ లోకి గ్రామాల విలీన ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని మహేష్ చౌదరి డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాలలో వ్యవసాయం పైన దిన కూలీలపై ఆధారపడి జీవిస్తున్న ఆయా గ్రామ ప్రజలు మున్సిపల్ పరిధిలోకి విలీనం అయిన తర్వాత ఇంటిపన్ను,నీటి పన్ను, తదితర ఇతరత్రా అధిక పన్నులను చెల్లించలేరని అదేవిధంగా విలీన ప్రక్రియకు సంబంధించిన గ్రామాల విలీన ప్రక్రియకు హేతుబద్ధత కూడా లేదని తక్షణమే విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలనితెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ గారి ముందుచూపుతో రాష్ట్రంలో వెనుకబడిన గ్రామాలు ఇప్పుడిప్పుడే మౌలిక సదుపాయాల రూపకల్పన,అభివృద్ధి జరుగుతోందని ఈ సమయంలో గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టడం గ్రామాల అభివృద్ధికి తీవ్రవిఘాతం కలుగుతుందని గ్రామ ప్రజలు స్పష్టం చేశారూ.

**అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం**

# ధర్మవరం మండల అధ్యక్షుడిగా బైసాని హరి కుమార్

**ధర్మవరం అక్టోబర్ 23 (మనసులో మాట)**:అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం సత్య సాయి జిల్లా ధర్మవరం మండల శాఖ అధ్యక్షుడిగా బైసాని హరి కుమార్ ను నియమించినట్లు అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాంద్రాసి పెంచలయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా ధర్మవరం మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన బైసాని హరి కుమార్ మాట్లాడుతూ నిత్యం అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనను మండల శాఖ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్



వాంద్రాసి పెంచలయ్య కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మౌలిక వసతులకు నోచుకొని కురప్పల్లె

**వర్షాలకు వంతెన కూడా కూల్పోయే ప్రమాదం**
**కుర్రపల్లిలో రోడ్లు ఏర్పాటు చేయాలి**
**సిపిఎం పర్యటనలో జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్**



**పలమనేరు అక్టోబర్ 23( మనసులో మాట):** పలమనేరు మండలంలో ఎడతెరపలేని వర్షం కారణంగా సిపిఎం బృందం ఉదయం పలమనేరు 14వ వార్డు కురపల్లిలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటన సందర్భంగా వారు మాట్లాడుతూ... కాలనీ ఏర్పడి ఏడు సంవత్సరాలవుతున్న కనీసం మౌలికవసతులు ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు. కాలనీలో రోడ్లు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.500 కుటుంబాలకు గతంలో ప్రభుత్వాలు కాలనీ ఏర్పాటు చేసినప్పటికీ కాలవలు రోడ్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల వర్షం పడితే నడవలేని పరిస్థితి ఉందన్నారు. పేదల నివసిస్తున్న కాలనీపై ఎందుకు వివక్షత అని ప్రశ్నించారు.వీధిలైట్లు కూడా వెలగకుండా రాత్రుల్లో చీకటమయంగా మారడంతో అడవి ప్రాంతంగా మారింది. అదేవిధంగా ఈ కాలనీకి వచ్చే రహదారిలో మొరం పంచాయతీ వద్ద వంతెన వర్షాలకు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఉపాధి కోసం పేదలు బయటి వెళ్ళినప్పుడు దొంగతనాలు జరుగుతున్న పరిస్థితి ఉంది పట్టపగలే తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారు. సింథటిక్ వాటర్ ట్యాంకులు కూడా దొంగతనానికి పాల్పడుతున్నారు. దీనివలన ప్రజలకు త్రాగే నీరు కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ పర్యటనలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా కాలనీ ప్రజలు టైలర్ రామమూర్తి యాషుబ్, బాబు కళావతి మహమ్మద్ బాషా భారతి తదితరులు పాల్గొన్నారు

## కంది పంటల్లో రైతులు జాగ్రత్తలు వహించాలి



**ధర్మవరం అక్టోబర్ 23 (మనసులో మాట):** కంది పంటల్లో రైతులు జాగ్రత్తలు వహించాలని డాక్టర్ కే రామసుబ్బయ్య కోఆర్డినేటర్ ఏరువాక కేంద్రం పుట్టపర్తి, లక్ష్మణ్ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు, ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి, ధర్మవరం గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు చిగిచెర్ల గ్రామంలో కంది పంటను పరిశీలించారు. అనంతరం రామసుబ్బయ్య, లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ కంది పంట ప్రస్తుతము సాకీయదశ పూత కాయ అభివృద్ధి దశలో ఉన్నది అని తెలిపారు. ఆలస్యంగా విత్తిన పంట సాకియా దశలో ఉన్నది అని, జూన్, జూలై మాసంలో విత్తిన పంట మొగ్గ దశ నుంచి కాయ వరకు ఉన్నది అని తెలిపారు. మొగ్గ దిశలో వేప నూనె 5.0 మిల్లీమీటర్లు నీటిలో కలిపి పిచికారి చేయవలెను అని తెలిపారు. పూత దశలో క్లోరోపైరిపాస్ 2.5 మిల్లీలీటర్లు నీటి కలిపి పిచికారి చేయాలన్నారు. కాయ దశలో క్వినాల్ పాస్ 2.0 మిల్లీమీటర్లు లీటర్ నీటిలో కలిపి పిచ కారి చేయాలన్నారు. మారుకా మచ్చల పురుగు గమనించినట్లయితే ఇమామెట్టిన్ బెంజేట్ 0.3 గ్రామ్స్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. వెర్రి తెగులు కనిపించినట్లయితే చెట్లను తొలగించాలన్నారు. తర్వాత ఓ మైట్ 1.0 ఎం.ఎల్. లెటర్ కలిపి కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత వర్షాలకు పూత రాలిపోయినట్లయితే పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు లీటర్ కలిపి పిచికారి చేయాలన్నారు. అధిక వర్షాలకు నీళు నిలబడిన చోట 24 గంటల లోపల తొలగించాలన్నారు. లేనియెడల మొక్కలు చనిపోవడం జరుగుతుందన్నారు. అధిక తేమకు తట్టుకోవడానికి పొటాషియం నైట్రేట్ 5.0 గ్రాములు లేదా 19: 19: 19 5.0 గ్రాములు లీటర్ అన్నిటి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ పంట నమోదు గడువు ఈ నెలాఖరు వరకు పొడిగించడం జరిగింది అని,కావున పంట సాగు చేసింది అందరు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి ముస్తఫా , సేవ రైతు సేవ కేంద్ర సిబ్బంది శిరీష, మీనా, గ్రామ రైతులు చిగిచర్ల ఓబిరెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొనడం జరిగింది అన్నారు.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో కాంస్య పతకం సాధించిన రూపా రాజా పి సి ఎం ఆర్ విద్యార్థి

**ధర్మవరం అక్టోబర్ 23 (మనసులో మాట):** మండల పరిధిలోనినాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పి సీ ఎంఆర్ పాఠశాల విద్యార్థి అరుణ్ కుమార్ రెడ్డి విజయవాడ నున్నలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 19 రెజ్లింగ్ చాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో( రెజ్లింగ్ ) కాంస్య పతకం సాధించి సత్తా చాటాడని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి కుస్తీ పోటీలలో రాణించి, రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికై రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించిన అరుణ్ కుమార్ రెడ్డి ప్రతిభను కొనియాడారు. రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో రాణించి కాంస్య పతకం సాధించడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్



కుమార్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థి అయిన అరుణ్ కుమార్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**అక్టోబర్ 27న పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై అవగాహనా కార్యక్రమం**



**పాడేరు, అక్టోబర్ 23 ( మనసులో మాట)**: జిల్లా కేంద్రమైన పాడేరు కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఉదయం 11.00 గంటలకు అరకువాలీ మరియు హుకుంపేట మండలాల్లో పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై లిమిటెడ్ తాడేపల్లి ఎమ్ డి, టెక్నికల్ బృందం పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించనున్నారు. కావునా సంబంధిత అధికారులు, ప్రజలు ఈ అవకాశం వినియోగించుకో వలసినదిగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

# తడిసిపోయిన మొక్కజొన్న



ఆళ్లగడ్డ **అక్టోబర్ 23 ( మనసులో మాట)**: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో గురువారం కురిసిన భారీ వర్షంతో మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. రహదారులపై ఆరబోసిన మొక్కజొన్న వర్షానికి తడిసిపోయింది. ఓవైపు వర్షపు నీరు మరోవైపు తెలుగుగంగ కాలువ నీరు.. రెండూ కలిసి మొక్కజొన్నను ముంచెత్తాయి. ఆరబోసిన మొక్కజొన్న తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 20 కిలోమీటర్ల పొడుగునా ఉన్న రహదారుల వెంట ఈ దృశ్యాలు కనిపించాయి.

## జిల్లా ఎస్పీని కలిసిన జైల్ సింగ్



**పలమనేరు అక్టోబర్ 23( మనసులో మాట):** చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడిని పలమనేరు పట్టణానికి చెందిన జైల్ సింగ్ సేట్ దీపావళి సందర్భాన్ని పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిసి పండ్లు, స్వీట్స్ అందించడం జరిగిందన్నారు. తాను పౌల్ట్రీ ఫార్మ్ కు సంబంధించి మెటీరియల్ ప్రజలకు సరఫరా చేస్తున్నానన్నారు. ఇంకను పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని తెలిపారు.

# మహిళల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

**రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫాక్ట్చర్ డవలెప్మంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ**



**అనకాపల్లి, అక్టోబర్ 23 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం లోని వేల్పులవీధి శ్రీ సీతారామ కళ్యాణ మండప ప్రాంగణం లో గురువారం జివిఎంసి, మెప్మా ఆధ్వర్యంలో సుఖీ సురక్ష కార్యక్రమం లో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు, స్క్రీనింగ్ టెస్టులు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సుఖీ సురక్ష మహిళల ఆరోగ్య శిబిరాన్ని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ సందర్శించారు. అలాగే సుఖీ సురక్ష ఉచిత మహిళల ఆరోగ్య శిబిరాన్ని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర ,84 వ వార్డు కార్పొరేటర్ మాధంశెట్టి చినతల్లి నీలబాబు ,జోనల్ కమిషనర్ చక్రవర్తి తదితరులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ని, మహిళలను అడిగి వారు తెలుసుకున్నారు. అనకాపల్లి పట్టణంలోని మహిళలందరు ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలను వినియోగించు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మంగా ఈశ్వర్, తాడి రామకృష్ణ, కార్యకర్తలు,జీవీఎంసీ ఎపిడి, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలు డాక్టర్లు కావాలన్నదే వైసీపీ లక్ష్యం

**కోటి సంతకాల కార్యక్రమంలో వాసుపల్లి**
**ప్రజల నుండి సంతకాలు సేకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే**



**విశాఖపట్నం (మనసులోమాట )అక్టోబర్ 23:** పేద విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం నిర్మించిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కానివ్వకుండా వైయస్ఆర్సీపీ చేపడుతున్న సంతకాల సేకరణ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజల నుండి నేరుగా సంతకాల సేకరణ చేపట్టారు. జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద గురువారం కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి హాజరై వాహనదారులతో మాట్లాడి సంతకాలు సేకరించారు. సంతకాల సేకరణ ఉద్యమ కరపత్రాలను అందజేసి కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ఆనాడు జగన్మోహన్ రెడ్డి పేదలు డాక్టర్లు కావాలన్న సంకల్పంతో, పేదలకు మెరుగైన వైద్యం అందివ్వడం కోసం నిర్మాణం చేపట్టిన 17 కాలేజీలను చంద్రబాబు తొత్తులకు ధారాధత్తం చేసేందుకు కుట్ర పన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి మంచి ఉద్దేశాన్ని అబద్దాలుగా చూపిస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని గుర్తుంచుకోవాలన్నారు. జగనన్న చేసిన అభివృద్ధిని నేలమట్టం చేస్తే సహించేది లేదన్నారు. బీసీ సంఘం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని, ప్రతి వార్డులో క్షేత్రస్థాయిలో ప్రజల నుండి సంతకాల సేకరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిపిన్ జైన్, వార్డు అధ్యక్షులు బాపు ఆనంద్, ముత్తబత్తల రమేష్, గనగల్ల రామరాజు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శిలు కంటుముచ్చు శాగర్, లండా రమణ, నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు బొండాడ వెంకటరమణ, బెవర మహేష్, సూర్య,వీటి కృష్ణ, బిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వళ్ళి శ్రీను, కిషోర్ కుమార్, సంతోష్, చోడిపల్లి శివ, చాపల రాజు (బుడ్డా),సతీష్, మోహన్ శిరీష్ దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నార కోటి సంతకాల కార్యక్రమంలో వాసుపల్లి ప్రజల నుండి సంతకాలు సేకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశివ, చాపల రాజు (బుడ్డా),సతీష్, మోహన్ శిరీష్



దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జగన్ పాలనలో మద్యం దోపిడి విపరీత స్థాయికి చేరింది

**కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్న పులివెందుల ఎమ్మెల్యే.... మంత్రి కొల్లు రవీంద్ర**



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 23(మనసులో మాట):** అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర గురువారం సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అవినీతి, మద్యం దోపిడి, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై జగన్మోహన్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎంపీ రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో మద్యం వ్యాపారాన్ని విచ్చలవిడిగా దోపిడి చేసినట్లు ఎంపీ సి.ఎం. రమేష్ ఆరోపించారు. డిస్టిలరీలను స్వాధీనంలో ఉంచుకొని నాణ్యతలేని మద్యం సరఫరా చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టారని మండిపడ్డారు. మల్టీ లెవెల్ బ్రాండ్లను రాష్ట్రం నుండి తరిమికొట్టి తన అనుచరుల చేత సొంతంగా నకిలీ మద్యం తయారు చేయించి, గవర్నమెంట్ షాపుల పేరుతో లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారని తీవ్రంగా విమర్శించారు.లి ఈ అవినీతి పాలనను ప్రజలు తట్టుకోలేక గత ఎన్నికల్లో జగన్‌కు గట్టి బుద్ధి చెప్పారని తెలిపారు. “ఇప్పుడు జగన్ హైటెక్ సిటీ గురించి మాట్లాడడం హాస్యాస్పదం” అని వ్యాఖ్యానించారు. హైటెక్ సిటీని సృష్టించి తెలంగాణా అభివృద్ధికి బాటలు వేసినది చంద్రబాబు నాయుడు అని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఐటీ ఉద్యోగులు నిరసన తెలిపారని, అది చంద్రబాబు ఐటీ రంగానికి చేసిన కృషికి నిదర్శనమని చెప్పారు. 2018లో ఆదాని పరిశ్రమకు చంద్రబాబు భూమి కేటాయిస్తే, జగన్ ప్రభుత్వం వచ్చాక దానిని రద్దు చేయడం అభివృద్ధి పట్ల ద్వేషాన్ని చూపిస్తుందని అన్నారు. “విశాఖను ఆర్థిక రాజధానిగా, ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దడమే చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన ధ్యేయం” అని పేర్కొన్నారు. భవిష్యత్తులో విశాఖ మరో హైదరాబాద్‌గా రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గూగుల్ విశాఖలో సెంటర్ ఏర్పాటు చేస్తే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో ప్రజలకు తెలుసని, జగన్ అబద్ధపు మాటలు ప్రజలు ఇక నమ్మరని స్పష్టం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ. “జగన్ అంటేనే అసత్య ప్రచారాలకు, శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్” అని అన్నారు. మద్యం విధానంపై మాట్లాడే నైతిక అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదని అన్నారు. సంపూర్ణ మద్య నిషేధం పేరుతో ప్రజలను మోసం చేసి, చివరికి నకిలీ బ్రాండ్లతో లక్ష కోట్ల రూపాయల దోపిడి చేసిన ఘనుడు జగన్ అని ఆరోపించారు. జగన్ పాలనలో నకిలీ మద్యం తాగి 30 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. జగన్ హయాంలో మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా నగదు ఆధారిత అవినీతి వ్యవస్థ నడిచిందని అన్నారు. సిట్ విచారణలో అనేక వాస్తవాలు బయటపడుతున్నాయని, ఇప్పటికే అరెస్టులు కూడా జరిగాయని తెలిపారు. దేశంలో జరిగిన బోఫోర్స్ కుంభకోణం కన్నా జగన్ మద్యం స్కాం పెద్దది” అని రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ హయాంలో ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేసి పేరుతో అవినీతి కేంద్రంగా మార్చారని ఆరోపించారు.లి టీచర్ల చేత మద్యం పంపిణీ చేసిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని కొత్త ఎక్సైజ్ విధానాన్ని అమలు చేస్తోందని, “ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్” ద్వారా ప్రజలే మద్యం నాణ్యతను తనిఖీ చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. జగన్ తన బాబాయిని హత్య చేసి గుండెపోటుగా మలచిన ఘనుడు అని రవీంద్ర వ్యాఖ్యానించారు. “ఆకుకి ఒక్కకి తేడా తెలియని జగన్ అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం” అని అన్నారు. 13 దేశాలకు చెందిన డేటాను నిల్వ చేసేందుకు గూగుల్ 15 మిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖలో సెంటర్ స్థాపిస్తోంది అని తెలిపారు. దీన్ని ఆధారంగా తీసుకుని అనేక ఐటీ కంపెనీలు విశాఖలో పెట్టుబడులు పెట్టనున్నాయని చెప్పారు. ప్రస్తుతం కడప, కర్నూలు, ఓర్వకల్లు, నెల్లూరు, తిరుపతి, విశాఖ జిల్లాల్లో పరిశ్రమలు స్థాపించి 20 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం జగన్ చేస్తున్నారని, ప్రజలు ఆ తప్పుడు ప్రచారాలకు లోను కాకుండా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# హుల్తి లింగేశ్వర, కారుమంచేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**పత్తికొండ అక్టోబర్ 23(మనసులో మాట):** పత్తికొండ మండలం పెద్దహుల్తిలో వెలసిన హుల్తిలింగేశ్వర, కారుమంచేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గంగపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బీరప్ప డోలు



ప్రదర్శన, గురవయ్యల నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

## వార్డులో పార్క్ లను అభివృద్ధి చేయిస్తా



**గాజువాక (మనసులోమాట) అక్టోబర్ 23:** హార్టికల్చర్ ఏ డి హెచ్ తో వార్డులో పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్) గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో అభివృద్ధికి నోచుకోని కొన్ని పార్కులను హార్టికల్చర్ ఏ డి హెచ్ తో పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్). ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ మా నిర్వశితుల కాలనీలు ఏర్పడి సుమారు 35 సంవత్సరాల పైబడిందని నేటికీ మాకు పార్కులకు కేటాయించిన స్థలంలో అభివృద్ధి చెందక చుట్టుపక్కన ఉన్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ పార్కుల్లో పిల్లల ఆటల పరికరాలు, వృద్ధులు పెద్దలు వ్యాయామం చేసుకునేందుకు పరికరాలు, మరియు వాకింగ్ ట్రాక్ నిర్మాణం కొరకు జీవీఎంసీ నిధులు మంజూరు చేయించి పనులు పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. తక్షణమే ఏ డి హెచ్ సంబంధిత అధికారులకు ఈ పార్కులకు ఎస్టిమేషన్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాజన్ రాజు, విశ్వేశ్వరరావు,సన్యాసిరాజు, బి వి ఆర్ రాజు, ఎస్ రామరాజు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సి ఐటియూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలి

**సి ఐటియు రాష్ట్ర కార్యదర్శి జి. కోటీశ్వరరావు పిలువు**




**నర్సీపట్నం, అక్టోబర్ 23 (మనసులో మాట ):** విశాఖపట్నం లో జరగనున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం ముఠా కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి గా హాజరైన జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో సిఐటియు అఖిల భారత మహాసభలు జరుగుతున్నా యన్నారు. అలాగే జనవరి 4 న ఆర్కే బీచ్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. కాగా ఈ బహిరంగ సభకు కార్మిక లోకమంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులైన ముఠా కార్మికులను గాలికి వదిలేసాయని దుయ్యబట్టారు. దేశంలో రాష్ట్రంలో అమలీల వల్ల కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుందని. దీనితో రవాణా మరియు వివిధ రూపాల్లో ప్రభుత్వాలకు ఆదాయం వస్తుందన్నారు. వచ్చిన ఆదాయంలో సంక్షేమ నిధి ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా ముఠా కార్మికులకు ప్రమాద బీమా, పిల్లలు స్కాలర్షిప్లు, వివిధ రకాల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుంది. ఈ సమస్యను పరిష్కారానికి భవిష్యత్తులో దేశ వ్యాప్త ఉద్యమ నిర్మాణాన్ని చేయడానికి విశాఖపట్నంలో జరుగు మహాసభలు వేదిక కానున్నాయన్నారు. అందువల్ల ఈ జిల్లాలో ఉన్న కార్మికులోకం ఈ మహాసభలు ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఈర్లె చిరంజీవి, ముఠా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి. అప్పారావు, కే. నానాజీ,ఎం. గోవిందు,ఎం.రమణ,రాము, సాంబా తదితరులు పాల్గొన్నారు.

### ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్‌లో బంగారు ప్రదర్శన



**అచ్యుతాపురం,అక్టోబర్ 23 ( మనసులో మాట):** అచ్యుత జూనియర్ కళాశాల, అచ్యుతపురం విద్యార్థిని బి. మేఘనా బ్లెస్సీ ప్రతిష్ఠాత్మక ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో) సబ్బవరంలో నిర్వహించబడిన పోటీలలో మార్షల్ ఆర్ట్స్ విభాగంలో బంగారు పతకం సాధించి కళాశాలకు పేరు ప్రతిష్ఠలు తెచ్చింది. ఆమె అద్భుత ప్రదర్శనను కొనియాడుతూ డీఐఈఓ అనకాపల్లి మద్దిలి వినోద్ బాబు, కరస్పాండెంట్ పల్లి శేషగిరి రావు, ప్రిన్సిపాల్ రాజన సత్యనారాయణ, మేఘనా బ్లెస్సీని అభినందించారు. ఆమె విజయంతో ప్రేరణ పొందిన విద్యార్థులు క్రీడా రంగంలో మరింత రాణించాలని వారు ఆకాంక్షించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు మేఘనా బ్లెస్సీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## తప్పిపోయిన అమ్మాయి తల్లిదండ్రులకు అప్పగింత

**మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 23:** మండలంలోని గణపర్తి గ్రామానికి చెందిన సదరం తులసి లక్ష్మి కుమార్తె హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతూ ఈనెల 20న తప్పిపోయిందని తల్లి ఇచ్చిన రిపోర్టు మేరకు ఫిర్యాదు చేసి స్థానిక పోలీసులు దర్యాప్తు జలపారు. తప్పిపోయిన అమ్మాయిని పోలీసులు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించాం అని ఎస్సై ప్రసాదరావు తెలిపారు. తల్లిదండ్రులు మందలించారనే కారణంతో అలిగి బంధువులు ఇంటికి వెళ్లిపోగా కౌన్సిలింగ్ చేసి ఆ అమ్మాయిని వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందని ప్రసాదరావు తెలిపారు

# హరిపాలెం రైతులకు వరి పంట కీలక దశలపై నైపుణ్య శిక్షణ

**అచ్యుతాపురం, ( మనసులో మాట) అక్టోబర్ 23:** ప్రాజెక్టు ఆధ్వర్యంలో డ్రోన్ స్ప్రేయింగ్, నానో యూరియా, వంటి ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన హరిపాలెం గ్రామంలో ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతుల కోసం వరి పంట కీలక దశలపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు డ్రోన్ స్ప్రేయింగ్, నానో యూరియా స్ప్రేయింగ్, సమగ్ర పురుగుమందుల నిర్వహణ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులపై ప్రాయోగిక పరిజ్ఞానం అందించారు. శిక్షణలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పీ.డి.వి. రత్నకుమార్, ట్రైనర్ సిహెచ్ పవన్‌కుమార్, సిఎల్ఓ ఏ. హేమంత్, పరశురామ్ పాల్గొన్నారు. రైతులు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా స్వీకరించి, ఆధునిక పద్ధతులు తమ వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో సహకరిస్తాయని




అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఖర్చులను తగ్గించి, పంట నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించబడింది.

# కేజీహెచ్ లో ఖాళీగా ఉన్న నర్సు పోస్టులను భర్తీ చేయాలి



**విశాఖపట్నం (మనసులో మాట )అక్టోబర్23:** ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధానిగా రోగులకు సేవలు అందజేస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 108 నర్సింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సూపర్నెంట్ డాక్టర్ ఐ. వానిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.రాజశేఖర్ రెడ్డి, ఏపీ జిఈఏ నర్సింగ్ వింగ్ ప్రతినిధులు వి. ఉషాకుమారి, జైతు రవీంద్రనాథ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీహెచ్ లో 34 హెడ్ నర్సు, పది రెగ్యులర్ స్టాఫ్ లు, 43 కాంటాక్ట్ నర్సింగ్ స్టాఫ్ లు అలాగే ట్రామా కేర్ లో 21 కాంటాక్ట్ నర్సింగ్ స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిని తక్షణమే భర్తీ చేసే విధంగా రాష్ట్రస్థాయి అధికారులతో పాటు ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇంత పెద్ద సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఉద్యోగులపై విపరీతమైన పని భారం పడుతుందని, రోగులకు అందించాల్సిన సేవల నాణ్యత తగ్గుతుందని వారు అన్నారు. సిబ్బంది కూడా తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడి గురవుతున్నారని, ఒక్కొక్క హెడ్ నర్స్ మూడు నుంచి నాలుగు వార్డులు పర్యవేక్షణ చేయాల్సి వస్తుందన్నారు. తక్షణమే ఈ పోస్టులు భర్తీకి సంబంధించిన విషయంపై డిఎంఈ,డైరెక్టర్ అఫ్ హెల్త్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపట్టాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. దీనిపై సూపర్డెంట్ సానుకూలంగా స్పందించారు.

# నాలుగు రోజుల తర్వాత పారిశుధ్య పనులు

**రావికమతం అక్టోబర్ 23 (మనసులో మాట) :** మండల కేంద్రంలో వీధుల్లో పేరుకుపోయిన చెత్తను గురువారం సాయంత్రం స్మశాన వాటిక వద్ద ఉన్న ఖాళీ స్థలానికి తరలించారు. మండల కేంద్రానికి శాశ్వత డంపింగ్ యార్డ్ స్థలం లేక వీధుల్లో తుడుస్తున్న చెత్తను ఎస్సీ కాలనీ, స్మశాన వాటిక వద్ద గత కొంత కాలంగా పోస్తున్నారు . ఈ ప్రాంతాలలో చెత్త పోయడంపై అభ్యంతరం వ్యక్తం కావడంతో గ్రామంలో సేకరించిన చెత్తను తరలించేందుకు స్థలం లేక సోమవారం నుంచి పారిశుధ్యపనులు సిబ్బంది నిలిపివేశారు. గత నాలుగు రోజులుగా వర్షాలుకు ఈ చెత్త కుళ్ళి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. దీనివల్ల అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున తక్షణం గ్రామంలోని పోగులుగా ఉన్న చెత్తను తరలించాలని డిపిఓ సందీప్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎండిఓ మహేష్ డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వామి పోగులుగా ఉన్న చెత్తను తాత్కాలికంగా స్మశాన వాటిక వద్ద ఖాళీ స్థలంలోనికి తరలించారు. అంతకుముందు డంపింగ్ యార్డ్



కు శాశ్వత స్థలం కేటాయించాలని సూపర్ సర్పంచ్ గంజి మోది నాయుడు డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వామి తాసిల్దార్ అంబేద్కర్ ను కోరారు. ఈ మేరకు గుడివాడ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 339లో ప్రభుత్వ స్థలాన్ని డంపింగ్ యార్డ్ కు కేటాయించేందుకు సాధ్య అసాధ్యాలను పరిశీలించారు. ఈ స్థలం కేటాయించేందుకు పంచాయతీ తీర్మానం, సబ్ డివిజన్ తదితర పనులు చేయాల్సిందని దీనికి కొంత సమయం పడుతుందని తాసిల్దార్ తెలిపారు.

# దేశంలోనే కల్తీ మధ్యానికి బ్రాండ్ అంబాసీడర్ జగన్ రెడ్డి

**వైకాపా ప్రభుత్వంలో కల్తీ మద్యం డబ్బులన్నీ జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ కే చేరాయి**
**మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 23 (మనసులో మాట):** స్థానిక టీడీపీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే టిడిపి అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ , రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర , ఉమ్మడి విశాఖ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీలతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవైకాపా ప్రభుత్వంలో కల్తీ మద్యం కుంభకోణంలోని వేళ్ళు అన్ని జగన్ రెడ్డి వైపే చూపిస్తున్నాయని అన్నారు. కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి అన్నారు. కల్తీ మద్యం అమ్మకాల్లో లాభాలన్నీ జగన్ కే చేరే అన్నారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి 35 వేల మంది చనిపోవడం ప్రజలందరికీ తెలిసిన విషయం అన్నారు. ఎక్కడికక్కడ బెల్ట్ షాపులు పెట్టి ప్రజల ప్రాణాలతో ఆడుకున్నది వైకాపా ప్రభుత్వమే కదా అన్నారు. నేడు బెల్ట్ షాపులకి స్వస్తిపలికేమని చెప్పారు. మద్యం కల్తీ లేదని ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ పద్ధతిలో మద్యం విక్రయిస్తున్నామన్నారు. ఒక్క బాటిల్ అయినా స్కాన్ చేయించే తీసుకోవాలన్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తే పీడి తప్పకుండా విధంగా మా ప్రభుత్వం ఎన్ఫోర్స్మెంట్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పచ్చి కూర రాము,అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు కర్రీ వెంకట సన్యాసి నాయుడు (బాబి),కశింకోట మండల పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, 84వ వార్డు కార్పొరేటర్ మాధంశెట్టి నీలబాబు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పిఎసిఎస్ చైర్మన్లు,పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన పిఎసిఎస్ చైర్మన్ లను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే పీల

**అనకాపల్లి, రూరల్ అక్టోబర్ 23 (మనసులో మాట):** స్థానిక టీడీపీ కార్యాలయంలో ఇటీవల అనకాపల్లి నియోజకవర్గంలో నియమించిన 5 పి ఏ సి ఎస్ ల చైర్మన్ లు డైరెక్టర్లు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి తమను నియమించినందుకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా తుమ్మపాల అన్నపూర్ణ బ్యాంకు పిఎసిఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ , కశింకోట చైర్మన్ సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, నర్సింగబిల్లి చైర్మన్ మజ్జి నిరంజన్ కుమార్, డైరెక్టర్ సారిపల్లి నాని బాబు,పట్టణంలోని శ్రీ గౌరీ పిఎసిఎస్ డైరెక్టర్



కాండ్రేగుల చిన్నా, చెత్త నిప్పుల అగ్రహారం పిఎసిఎస్ డైరెక్టర్ జెర్రి పోతుల రమణ లను ఆయన సత్కరించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు బ్యాంకుల అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర గ, టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రముఖ పర్యటక కేంద్రం బొజ్జన్నకొండ జంక్షన్ లో ఆర్టీసీ బస్ లు నిలపాలి

**అనకాపల్లి డిపో మేనేజర్ కె. హనుమశ్రీ కి సిద్దార్థ అసోసియేషన్ వినతి**



**అనకాపల్లి, అక్టోబర్ 23 (మనసులో మాట ):** ప్రముఖ పర్యాటక కేంద్రం బొజ్జన్న కొండ జంక్షన్ లో ఆర్టీసీ బస్ లను నిలపాలని సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం అనకాపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కె. హనుమశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ప్రముఖ పర్యాటక బౌద్ధక్షేత్రం బొజ్జన్నకొండ కు కార్తీకమాసం, సంక్రాంతి పర్వదినాలలో వేలమంది బొజ్జన్నకొండ కు నిత్యం వేలాదిమంది ప్రజలు, విద్యార్థులు, బౌద్ధ సంఘాల ప్రతినిధులు, దేశ విదేశీ పర్యాటకులు, బౌద్ధ బిక్షువులు తదితర పర్యాటక సందర్శకులు రావడం జరుగుతుంది. ఈ పరిస్థితుల దృష్టిలో పెట్టుకుని బొజ్జన్న కొండ జంక్షన్ రహదారి మీదుగా రాకపోకలు సాగించే అన్ని ఆర్.టి.సి..బస్సులకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ అసోసియేషన్,కార్యదర్శి వినకోట నీలేషగుప్తా, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, ఊడా నాగేశ్వరరావు, బుద్దిస్ట్ సొసైటీ సహాయకార్యదర్శి బండి అప్పారావు, సభ్యులు సాపల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శుక్రవారం 24 అక్టోబర్ 2025


### పోలీసులు చేయలేని పనిని

## 'భజరంగ్ దళ్' చేస్తే తప్పా?

**ఎంఐఎం నేత ఇబ్రహీంకు రివాల్వర్ ఎట్లా వచ్చింది?**

- కాంగ్రెస్ పాలనలో గూండాలు, రౌడీలకు కొమ్ముకాస్తున్నారా?
- గోమాతలను రక్షిస్తున్న ప్రశాంత్ సింగ్ పై పోలీసులే అభాండాలు వేస్తారా?
- మా సహనాన్ని పిరికితనంగా భావిస్తే ఖబడ్దార్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, అక్టోబర్ 23 (మనసులో మాట):** గోవులను రక్షించిన ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన ఎంఐఎం నేత ఇబ్రహీంకు రివాల్వర్ ఎట్లా వచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. గోవధ చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమైతే ఆ పని చేస్తున్న ప్రశాంత్ సింగ్ పై పోలీసులే అభాండాలు మోపడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పాలనలో గూండాలు, రౌడీలకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు చేయలేని పనిని భజరంగ్ దళ్ కార్యకర్తలు చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. తక్షణమే డీజీపీ క్షమాపణ చెప్పడంతోపాటు ఆ వ్యాఖ్యలను ఉ ఫసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బీజేఎల్పీ ఉప నాయకుడు పాయల శంకర్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, జె.సంగప్ప తదితరులతో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్.. గోవులను రక్షిస్తూ కాల్పులకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్ సింగ్ (సోనూ సింగ్) ను పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సోనూ సింగ్ వైద్యానికి అయ్యే ఖర్చును పార్టీ భరిస్తుందని, అతనికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయా నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

#### గోమాతలు రక్షిస్తే చంపాలని చూస్తున్నారు

'గోవులను చట్టానికి విరుద్ధంగా కబేళాకు తరలిస్తున్నారు. గోవులను రక్షించే ధర్మ కార్యం కోసం నిరంతరం పాటుపడుతున్న ప్రశాంత్ సింగ్ పై ఎంఐఎం పార్టీ గూండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. ఇది దుర్మార్గమైన చర్య' అని బండి సంజయ్ అన్నారు. ప్రభుత్వం, పోలీసులు చేయాల్సిన పనిని చేతులెత్తేస్తే... ఆ పనిని భజరంగ్ దళ్ కార్యకర్తలు చట్టానికి లోబడి నెరవేరుస్తున్నారన్నారు. గోమాతలను రక్షిస్తుంటే దాడులు చేసి చంపాలని చూస్తున్నారని ఆరోపించారు గతంలో సంజయ్ అనే వ్యక్తిపై కార్లు పైకి ఎక్కించి చంపాలని చూశారని పేర్కొన్నారు. 'గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేస్తే ముస్లిం ఓట్లు పోతాయని కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయి. ఆనాడు బీఆర్ఎస్ పాలనలో ఎంఐఎం గూండాలు గోవులను వధించారు. అడ్డుకున్న వాళ్లపై కాల్పులు జరుపుతున్నరు. దాడులు చేస్తున్నారు. భారతీయులందరూ గోమాతను తల్లిగా, దైవంగా భావించే సంస్కృతి ఉంది. ఇస్లాంలో ఎక్కడైనా గోవులను వధించాలని ఉందా? లేనేలేదు. ఇకనైనా గోవులను మాతగా భావించండి. అట్లా కాకుండా గోవులను వధిస్తే కన్న తల్లిని వధించినట్లే. అయినా చేస్తామంటే మీ విజతకు వదిలేస్తాం. అని పేర్కొన్నారు.

#### సహనానికీ ఒక హద్దు

'మా సహనానికి ఒక హద్దు ఉంటుంది. పిరికితనంగా భావిస్తే ఖబడ్దార్. గోవులను గోశాలకు తరలిస్తామని సీఎం చెప్పడం కాదు.. గోవధ చట్టాన్ని అమలు చేసి చేతల్లో చూపాలి. గోవులను రక్షించే వాళ్లను దోషులుగా, దాడులు చేసే వాళ్లను రక్షించడం దుర్మార్గం. దయచేసి మీడియా యాజమాన్యాలు ఇలాంటి దుష్ప్రచారాన్ని ఆపాల్సిన అవసరం ఉంది' అని పేర్కొన్నారు. 'సోనూ సింగ్ (ప్రశాంత్ సింగ్) రూ.5 లక్షలు డిమాండ్ చేశారని చెప్పడం దుర్మార్గం. ఇబ్రహీం వ్యాపారానికి రూ.కోటి నష్టం వాటిల్లిందని చెప్పడం సిగ్గు చేటు. గోవులను వధించడం తప్పని చెప్పకుండా, గన్ ఎక్కడి నుండి వచ్చిందో చెప్పకుండా నిందితుడికి వత్తాసు పలకడం దుర్మార్గం. థూ.. ఇదేనా ప్రభుత్వమంటే. అని ప్రశ్నించారు. 'హిందువుల మనోభావాలను, హిందూ ధర్మాన్ని హేళన చేస్తే, గోరక్షకులను అవమానిస్తే కేసీఆర్ ఎట్లాంటి గతి పట్టిందో తెలుసుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వానికి అంతకంటే ఘోరమైన పరిస్థితి పడుతుందని తెలుసుకోండి. అందుకే మంత్రులు ఒకరికొకరు కొట్టుకుంటున్నరు. ఇకనైనా గోవులను వధించే వాళ్లను పట్టుకోకుంటే భజరంగ్ దళ్ కార్యకర్తలు చేతులు ముడుచుకుని కూర్చోరు. వాళ్లే పట్టుకుని తగిన గుణ-పాఠం చెబుతారు. సహనాన్ని పిరికితనంగా భావిస్తే... ఏం చేసే వాళ్లమో మీరే చూస్తారు. అని పేర్కొన్నారు.

#### రివాల్వర్ ఎక్కడి నుంచి వచ్చింది..

'అసలు రివాల్వర్ ఎక్కడి నుండి వచ్చింది? పోలీసుల వైఫల్యం కాదా? గోవుల దందా చేసేటోడి వద్ద రివాల్వర్ ఉందంటే పోలీసులు, ప్రభుత్వం అట్లాంటి వాళ్లను ఎట్లా పెంచి పోషిస్తుందో అర్థం చేసుకోవాలి.' అని ప్రశ్నించారు. 'ఇదే అంశంపై డీజీపీకి వినతి పత్రం అందించేందుకు వెళ్తుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకుని అరెస్ట్ చేయడం దుర్మార్గం ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల దుర్మార్గాలవల్లే గోవధ యథేచ్ఛగా జరుగుతోంది. గోమాతను రక్షించేందుకు ప్రాణాలకు తెగించి కొట్లాడుతున్న భజరంగ్ దళ్ కార్యకర్త కాల్పుల్లో గాయపడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నడు. తినడానికి తిండి లేక పేదరికంలో కొట్టు మిట్టాడుతున్న ప్రశాంత్ సింగ్ ధర్మం కోసం పనిచేస్తున్నడు. ఎన్నోసార్లు గోవులు కబేళాకు తరలించకుండా కాపాడారు. అట్లాంటి వ్యక్తిపై డబ్బుల కోసం బెదిరించాడని పోలీసులు చెప్పడం నీచం. కొంచెమైనా సిగ్గుండాలి. తక్షణమే ప్రభుత్వం, డీజీపీ క్షమాపణ చెప్పాలి.' అని డిమాండ్ చేశారు. ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని, పోలీసులు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. తప్పుడు ప్రచారం చేస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

#### రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా?: డాక్టర్ కె. లక్ష్మణ్



రాష్ట్రంలో అసలు శాంతి భద్రతలు ఉన్నాయా అని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రశ్నించారు. ఇప్పటికే 500 కు పైగా హత్యలు జరిగాయని, యధేచ్ఛగా గన్ కల్చర్ పెరిగిపోయిందని పేర్కొన్నారు. 'పోలీసులు కూడా దాడులకు గురవుతున్నారు. హోంశాఖ సీఎం వద్దే ఉంది. రియల్ ఎస్టేట్ గొడవల్లో కాల్పులు, ఎక్కడపడితే అక్కడ కాల్పులు జరుగుతున్నాయి. సీఎంకు ఆర్థిక లావాదేవీలు, ఢిల్లీ యాత్రలు తప్ప పాలన పట్టడం లేదు. రాష్ట్రంలో పాలన పడకేసింది. మంత్రులంతా వివాదాల్లో, విమర్శల్లో కూరుకుపోయారు. శాంతి భద్రతలను గాలికి వదిలేశారు. గోవద నిషేధ చట్టం అమలులో ప్రభుత్వం విపలమైతే వాల్మీకీ యువకుడైన ప్రశాంత్ సింగ్ గోమాతలను రక్షిస్తే కాల్పులు జరుపుతారా? పోలీసులు చేయాల్సిన పనిని ప్రశాంత్ చేస్తే అతనిపైనే కాల్పులు జరిపి ఆరోపణలు చేయడం సిగ్గు చేటు' అని పేర్కొన్నారు.

### ఎన్నికల ఫిర్యాదులపై

## వెంటనే స్పందించాలి



- ఎంసీసీ ఉల్లంఘన బాధ్యులపై సత్వర చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి
- ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్

**హైదరాబాద్, అక్టోబర్ 23 (మనసులో మాట):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కంట్రోల్ రూం కు వచ్చే ఎన్నికల ఫిర్యాదులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలపై వెంటనే స్పందిస్తూ.... ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా చూడాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసీసీ కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల కేంద్ర ను గురువారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకులు ఓం ప్రకాశ్ త్రిపాఠి, వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ లు జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ ల నిర్వహణ, నమోదులను పరిశీలించారు. కేంద్రాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలకు సంబంధించి ఎంసీసీ, ఎసీఎంసీ కంట్రోల్ రూంకు , సి %-% విజిల్, 24ఐ7 కంట్రోల్ రూం కు వచ్చే ఫిర్యాదులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కంట్రోల్ ఉ ల్లంఘనలపై వెంటనే స్పందిస్తూ క్షేత్రస్థాయి బృందాలకు సమాచారం అందిస్తూ సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ పరిశీలకులకు తెలిపారు. షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ఇప్పటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న రూ.2 కోట్ల 75 లక్షలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ ఎసీసీ ఉల్లంఘనలకు పాల్పడిన వ్యక్తులపై పదికి పైగా కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎంసీసీ ఉల్లంఘనలపై బాధ్యులపై సత్వర చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్నికలలో అభ్యర్థులు చేసే ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలనీ పరిశీలకులు ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ అధికారులకు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక "స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా" జరిగేలా ఎన్నికల అధికారులు కలిసికట్టుగా పని చేయాలని సాధారణ పరిశీలకులు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎన్నికల విభాగం అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎంసీసీ నోడల్ అధికారి నరసింహారెడ్డి, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ పి. వెంకటేశ్వర్ రెడ్డి , మీడియా నోడల్ అధికారి, మామిండ్ల దశరథం, కంట్రోల్ రూమ్ ఓఎస్డి అనురాధ ,తదితరులు ఉన్నారు.

### సౌత్ సెంట్రల్ రైల్వే

## ప్రత్యేక రైళ్లు



**సికింద్రాబాద్, అక్టోబర్ 23 (మనసులో మాట):** పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ ని తగ్గించేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. గత రెండు రోజులు నుండి ప్రత్యేక రైళ్లు ను ఏర్పాటు చేసింది. ఈ నెల 23 నుండి 27 వ తేదీ వరకు చర్లపల్లి నుండి ధనుర్ వరకు ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. తెలంగాణలో కాజీపేట పెద్దపల్లి, రామగుండం మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, నాగపూర్, ఇటార్షి, జబల్ పూర్, రాయపూర్, బిలాస్ పూర్, రాంచీ, రూర్కేల, స్టీల్ సిటీ, ధన్బాద్, చిత్తరంజన్ ఆగనున్నది. తిరుగు ప్రయాణంలో కూడా ఈ స్టేషన్ లో ఆగనున్నది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కంపార్ట్మెంట్ లు ఉ ంటాయని తెలిపారు. అదేవిధంగా చర్లపల్లి నుండి మచిలీపట్నం వరకు ఈ నెల 24 న మచిలీపట్నం నుండి బయలు దేరే ప్రత్యేక ట్రైన్ గుడివాడ, విజయ వాడ, సత్తెనపల్లి నడి కూడా, మిర్యాలగూడ, నల్గొండ మీదుగా చర్లపెల్లి వెళ్లనుంది. తిరుగు ప్రయాణంలో నెల 26న చర్లపల్లి నుండి మచిలీపట్నం బయలుదేరనుంది. ఈ ట్రైన్ లో సెకండ్ ఏసీ థర్డ్ ఏసితోపాటు సెకండ్ క్లాస్ స్లీపర్ జనరల్ బోగీలు ఉంటాయని రైల్వే సిపిఆర్ఓ పేర్కొన్నారు.

## లైఫ్ సైన్సెస్‌లో 5 లక్షల మందికి ఉపాధి

- 2030 నాటికి కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు
- త్వరలోనే అందుబాటులోకి "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ"
- "బయో-డిజిటల్" యుగానికి అనుగుణంగా రెడీ టూ వర్క్ ఫోర్స్
- తెలంగాణ అంటే భవిష్యత్తు... అవకాశాల ఖని
- "ఆస్‌బయోటెక్-2025" సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మెల్బోర్న్ / హైదరాబాద్ అక్టోబర్ 23 (మనసులో మాట):** లైఫ్ సైన్సెస్ లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్‌బయోటెక్', విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో నిర్వహిస్తున్న 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ "గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు.

#### 250 బిలియన్ డాలర్లకు చేర్చేలా...

భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2024-2025లో తెలంగాణ జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63వేల కోట్లు అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26వేల కోట్ల మార్కును దాటాయన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ" ని అందుబాటులోకి తెస్తామన్నారు.

#### భారత్ నుంచి హైదరాబాద్ మాత్రమే...

ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ రూపొందించిన 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025'లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్ కు చోటు దక్కిందన్నారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన మన నగరం నిలిచిందన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా...2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాబోయే "బయో-డిజిటల్" యుగానికి కావాల్సిన అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు.

#### ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్ , హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్ , గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్,అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సదస్సు "విక్టోరియా%-%తెలంగాణ ఇన్నోవేషన్ కారిడార్" కు నాంది పలకాలని ఆకాంక్షించారు. రాబోయే ఫిబ్రవరిలో హైదరాబాద్ లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని దిగ్గజ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలను ఆహ్వానించారు. కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్ ఎంపీ, ఆస్ బయోటెక్ ఛైర్మన్ డా. జేమ్స్ క్యాంప్‌బెల్, తెలంగాణ ఇన్వెస్ట్మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ పాల్గొన్నారు.

#### మా నినాదం "ఇన్వెంట్ ఇన్ తెలంగాణ"...

మా నినాదం మేడిన్ ఇండియా కాదు... ఇన్వెంట్ ఇన్ తెలంగాణ అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన "ఎకో సిస్టం" తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, బీ హబ్, భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల, ప్రోత్సాహకర విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్లగ్-అండ్-ప్లే పారిశ్రామిక పార్కులు, అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్ , దేశంలోనే సాటి లేని స్టెమ్ టాలెంట్, స్థిరమైన ప్రభుత్వం, రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రేపు హుజూర్ నగర్ లో మెగా జాబ్ మేళా

- యువత సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్



**సూర్యాపేట, అక్టోబర్ 23 (మనసులో మాట):** హుజూర్ నగర్ పట్టణంలోని ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ లో ఈ నెల 25న నిర్వహించే జాబ్ మేళా ను విజయవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ కోరారు. జాబ్ మేళాకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయని యువత భారీ సంఖ్యలో పాల్గొని ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గురువారం ఏర్పాట్లను జిల్లా ఎస్పి కే .నరసింహ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. కంపెనీల వారీగా స్టాల్స్ కేటాయింపుల వివరాలను అందజేయాలనీ సింగరేణి ప్రతినిధి చందర్ ను కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద అభ్యర్థులు ఎక్కువగా నిలబడకుండా రంగాల వారీగా ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ , స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న వెంచర్ లను పరిశీలించి పార్కింగ్ ఏర్పాటు చేసి కుర్చీలు ఏర్పాటు చేయాలని, రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద, భోజనాల వద్ద ఎవరికీ అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చూసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు సూచించారు. జాబ్ మేళా ప్రాంగణానికి అప్రోచ్ రోడ్లను వేయాలని, మొబైల్ టాయిలెట్స్, అభ్యర్థుల సౌక్యార్థం జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ని, వర్షం కురిసిన వాటర్ ప్రూఫ్ టెంట్ లను జాబ్ మేళా ప్రాంగణం,స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి , ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ,డి ఎస్ పి ప్రసన్న కుమార్,సింగరేణి ప్రతినిధి చందర్,జిల్లా ఉపాధి కల్పనాధికారి శంకర్, జి ఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,సరోత్తం రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, చింతల లక్ష్మి నారాయణ రెడ్డి దొంగరి వెంకటేశ్వర్లు,గెల్లి రవి,తన్నీరు మల్లిఖార్జున్, పోతు భాస్కర్,కలెక్టర్ వెంట ఉన్నారు.

# తొగుట రైతు వేదికలో పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ



**తొగుట, అక్టోబర్ 23 (మనసులో మాట):** తొగుట రైతు వేదికలో దుబ్బాక ఆత్మ కమిటీ ఛైర్మెన్ గాంధారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు జాతీయ నూనె గింజల పథకంలో భాగంగా పొద్దు తిరుగుడు విత్తనాలు రాయితీ పై పంపిణీ చేసారు. ఆత్మ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నూనె పంటలకు డిమాండు అధికంగా ఉంది కావున, సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చుని తెలిపారు. అదేవిధముగా జాతీయ ఆహార భద్రత పోషక మిషన్ పథకంలో భాగంగా రైతులకు మక్క జొన్న విత్తనాలు పంపిణి చేసారు .రైతులు తమ యొక్క పట్టాదార్ పాస్ బుక్, మరియు ఆధార్ కార్డుతో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, అక్టోబర్ 23 (మనసులో మాట):** నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడిం. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్



వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏ1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్ / గంజాయి ట్రాన్స్‌పోర్టర్, ఏ2 షేక్ సోహైల్, ఏ3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాంపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

# ఉత్సాహంగా ఓపెన్ హౌస్

- వీక్షించిన 23 పాఠశాలల విద్యార్థులు
- పోలీసు విధులు, బాంబు, డాగ్స్ స్క్వాడ్‌ల పని తీరు, ఆయుధాలపై అవగాహన
- అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలి: ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, అక్టోబర్ 23(మనసులో మాట):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా గురువారం పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ వినియోగించే ఆయుధాలు పోలీసులు అత్యవసర సమయంలో ఉపయోగించే పనిముట్లపై ప్రత్యేకంగా స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించగా, ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వీక్షించారు. దాదాపు 23 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులకు పాల్గొని పోలీసు చేసే విధులపై, పోలీసుల వినియోగించే ఆయుధాలపై, పోలీసులు బాంబులను కనుగొని పనిముట్లపై, యంత్రాలపై అదేవిధంగా దొంగలను పట్టుకునేందుకు అనువుగా ఉండే వేలిముద్రలను కనుగొనే విధానాలపై, మాదకద్రవ్యాలను, బాంబులను, పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాల పనితీరును వివరించారు. జిల్లా ఎస్పీ స్వయంగా విద్యార్థులకు ఆయుధాల పనితీరు, వేలిముద్రలు కనుక్కునే విధానం, పోలీసు వ్యవస్థలో జాగిలాల పనితీరు పై విద్యార్థినులకు వివరించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారం రోజులు పాటుగా చేసే ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి పోలీసు అమరవీరులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితమేనని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు పోలీస్ స్టేషన్ విధులపై పూర్తి అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆయుధాలను వివరించే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆయుధాలు తయారీ కేంద్రాలు, తయారీ సంవత్సరం, తయారు చేసే సంస్థ, తయారు చేసిన దేశాల పేర్లు వివరాలను వెల్లడించారు. అదేవిధంగా బాంబు స్క్వాడ్ బృందం వారు విఐపి ల సందర్శన సమయంలో రోడ్డుకు ఇరువైపులా ప్రయాణించే దారులు కల్వర్టులు హెలికాప్టర్ నిలుపు ప్రదేశాలు బాంబులు తనిఖీ చేయడం వినియోగించే పరికరాలు డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్ హ్యాండ్ మెటల్ డిటెక్టర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లాంటివి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సీఐలు బి సునీల్, కె నాగరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు టి మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ సిబ్బంది, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, అక్టోబర్ 23(మనసులో మాట):** గోరక్ష సభ్యుడు సోనూసింగ్‌పై బుధవారం జరిగిన కాల్పులను నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు పిలుపునిచ్చారు. దీంతో డీజీపీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొం. జరిగిన సోనూ సింగ్ పై కాల్పులను నిరసిస్తూ ధర్నాకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొం. పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారు. దశలవారీగా వస్తున్న బీజేపీ సభ్యులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. డీజీపీ ఆఫీసులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్‌రావు చేరుకున్నారు. గోరక్షకు కాల్పుల అంశంపై డీజీపీకి మెమొరాండం ఇచ్చారు. అటు కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రవీంద్ర భారతి, అసెంబ్లీ ఏరియాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

# చిన్న గూడూరులో కలెక్టర్ అద్వైత్ ఆకస్మిక పర్యటన



**చిన్నగూడురు, అక్టోబర్ 23(మనసులో మాట):** చిన్న గూడూరు కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడీ సెంటర్, ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కె.జి.బి.వి, జిల్లా పరిషత్ పాఠశాలలను పరిశీలించి, విద్యార్థుల సంఖ్య, పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, కిచెన్ షెడ్, స్టోర్ రూంను పరిశీలించి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణం లో ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను, పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలని, విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. పాఠ్యాంశాలలోని పలు అంశాలపై ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు, నమోదు, గర్భిణీ, బాలింతల సంఖ్య వంటి వివరాలను అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించే భోజనం పరిశుభ్రంగా ఉండాలని, చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలు, నిలువ చేసే ఫ్రీజర్స్, వ్యాక్సిన్ నిల్వ పద్ధతులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మందుల రికార్డులను పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పాటశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, పి.హెచ్.సి వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోచారం కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించాం

సీపీ సుధీర్‌బాబు



**హైదరాబాద్, అక్టోబర్ 23 (మనసులో మాట):** పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేంచామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యమ్నంపేట్ వద్ద అక్టోబర్ 22న సాయంత్రం కాల్పుల్లో గో రక్షక్ కార్యకర్త బిడ్ల ప్రసాంత్ అలియాస్ సోను సింగ్ తీవ్రంగా గాయపడ్డారన్నారు. గో రక్షక్ దళ్ కార్యకర్త ప్రశాంత్‌పై కాల్పులు జరిపిన నింతులను అరెస్ట్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు ఏ1 మొహమ్మద్ ఇబ్రాహీం ఖురేషీని అరెస్టు చేశామని... అలాగే సహ నిందితులు ఏ3 కురువ శ్రీనివాస్, ఏ4 హసన్ బిన్ మోసిన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరో నిందితుడు ఏ2 హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నాడన్నారు. ఇబ్రాహీం.. పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. గోవుల అక్రమ రవాణా బయటపెట్టాడని ప్రశాంత్‌పై నిందితులు కక్ష పెట్టుకున్నారన్నారు. నిందితుడు ఇబ్రాహీం, బాధితుడు సోను సింగ్‌కు గతంలో పరిచయం ఉందని చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఇబ్రాహీం 12 సంవత్సరాలుగా పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. ప్రశాంత్ గతంలో 6 సార్లు పశువుల అక్రమ రవాణా అడ్డుకున్నాడని తెలిపారు. దాంతో ఇబ్రాహీంకు 1 కోటి రూపాయల నష్టం వచ్చిందన్నారు. ఈ క్రమంలో సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై ఇబ్రాహీం కక్ష పెంచుకున్నాడన్నారు సీపీ. పశువులను రవాణా చేసుకోవాలంటే 5 లక్షలు ఇవ్వాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడని నిందితులు చెబుతున్నారని.. దీనిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ తెలిపారు. నిందితుడు శ్రీనివాస్.. సెటిల్ చేసుకుందాం, మాట్లాడుకుందామని చెప్పి ప్రశాంత్‌ను స్పాట్‌కు రప్పించాడని... మాట్లాడుకుందామని పిలిచి ఫైరింగ్ చేసి పారిపోయారన్నారు. పిస్టల్‌ను ఛత్తీస్‌గఢ్‌లో కొనుగోలు చేసినట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు వాడిన వెహికల్ సీజ్ చేశామని... ఒక పిస్టల్, మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ ఏడా రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5110 పశువుల్ని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సంవత్సరం పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

# వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

**హైదరాబాద్, అక్టోబర్ 23(మనసులో మాట):** తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించిం. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసిం. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొం. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పిం. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిం. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్



మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపిం. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొం. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపిం. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించిం. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఫీజు బకాయిలపై బీజేపీ పోరుబాట

- ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలతో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ భేటీ
- విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, యాజమాన్యాల పక్షాన పోరాడాలని నిర్ణయం
- నవంబర్ తొలి వారంలో 'చలో హైదరాబాద్'



**హైదరాబాద్, అక్టోబర్ 23(మనసులో మాట):** ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితోపాటు విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. ఇప్పటికే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందితో నవంబర్ తొలి వారంలో 'చలో హైదరాబాద్' నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. దీంతోపాటు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించేదాకా ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేదుకు కసరత్తు చేస్తోంది. గత రెండ్రోజులుగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావును కలిసి మద్దతు కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని బండి సంజయ్ నివాసంలో పలువురు ఇంజనీరింగ్, బీఈడీ, ఇతర ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సమావేశమయ్యాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**గోడు వెల్లబోసుకున్న యాజమాన్యాలు**

ఈ సందర్భంగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తమ గోడును వెళ్లబోసుకున్నాయి. "తెలంగాణలో సుమారు 2500 ప్రైవేట్ విద్యా సంస్థలున్నాయి. ఇంజనీరింగ్, మెడిసిన్, బీఈడీ, డిగ్రీ సహా సహా 15 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ప్రైవేట్ కాలేజీల్లో చదువుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వడంలేదు. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. కాలేజీల్లో చదువు చెప్పే అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నాం. కాలేజీ అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా చెల్లించలేకపోతున్నం. జీతాలు రాకపోవడంతో అధ్యాపకులు సైతం నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. కాలేజీల నిర్వహణ పెనుభారంగా మారింది" అని ఆవేదన వ్యక్తం చేశాయి. "ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆయా విద్యార్థులు ఉన్నత కోర్సులకు వెళ్లలేక, ఉద్యోగాలు పొందలేక ఇబ్బంది పడుతున్నారు. అంతిమంగా 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోంది."అని వాపోయారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి చదివే విద్యార్థులంతా పేదరికం నుండి వచ్చినవాళ్లేనని, వాళ్లు సొంతంగా ఫీజులు కూడా చెల్లించే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

**అమలు కాని సీఎం, మంత్రుల హామీలు**

ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇస్తున్న హామీలేవీ అమలు కావడం లేదని కళాశాల యాజమాన్యాలు వాపోయాయి. "పోయిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇకపై ప్రతినెలా రూ.500 కోట్ల చొప్పున ఏడాదిలో రూ.6 వేల కోట్లు చెల్లిస్తానని, వీటితోపాటు మిగిలిన బకాయిలన్నీ చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అయినా నేటి వరకు ఒక్క నెల బకాయిలు కూడా చెల్లించలేదు. మాటను నిలబెట్టుకోనందుకు తాము సమ్మె నోటీసు ఇస్తే కాలేజీల్లో తనిఖీల పేరుతో విజిలెన్స్ టీంలను పంపి బెదిరిస్తున్నారు"అంటూ వాపోయారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లిస్తే తనిఖీలు చేసినా తమకు ఇబ్బంది లేదని, తాము పొరపాట్లు చేస్తే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

**మద్దతు గా పోరాడుతామని బండి సంజయ్ హామీ**

కాలేజీల యాజమాన్యాల ఆవేదన విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ లతో మాట్లాడారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించేలా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల పక్షాన బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ విషయంలో కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు భవిష్యత్తు కార్యాచరణపై కాలేజీ యాజమాన్యాలతో బండి సంజయ్, లక్ష్మణ్ చర్చించారు. రెండు, మూడు రోజుల్లో ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అందులో వివిధ రూపాల్లో నిరసనలు తెలపడంతోపాటు నవంబర్ మొదటి వారంలో రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో చదివే లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించే విషయంపై చర్చలు జరిపారు. ఒకటి, రెండ్రోజుల్లో బీజేపీ పక్షాన రాష్ట్ర నాయకత్వం యాక్షన్ ప్లాన్ ను ప్రకటించే అవకాశాలున్నాయి.

# గుండి గ్రామ సమస్యలు పరిష్కరించండి

**ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యేకు వినతి**



**ఆసిఫాబాద్ (మనసులో మాట):** ఆసిఫాబాద్ మండలము గుండి గ్రామ సమస్యలు పరిష్కరించాలని డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు ఆసిఫాబాద్ పాక్స్ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ శ్రీ సెండే దత్తు ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గుండి నుంచి కానర్ గాం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, గ్రామంలోని వివిధ వర్గాల వారికి కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మసదే చరణ్, ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షులు ఎండీ రఫీక్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ శ్రీ మేకర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై ఒత్తిడితోనే వీఆర్ఎస్‌లు

**ఎంపీ లక్ష్మణ్**



**హైదరాబాద్, అక్టోబర్ 23 (మనసులో మాట):** రేవంత్‌రెడ్డి పాలనలో ఐఏఎస్ అధికారులు భయపడుతూ ఉద్యోగాలు చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. వారి స్వార్థం కోసం అధికారులపై ఒత్తిడి తేస్తున్నారని మండిపడ్డారు. ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు లేవని పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ వీఆర్ఎస్ తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై అనుమానాలకు తావిస్తోందని అన్నారు. రిజ్వీ ఎందుకు వీఆర్ఎస్ తీసుకోవాల్సి వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలని డాక్టర్ లక్ష్మణ్ ప్రశ్నించారు. 'మంత్రులు ఒత్తిడికి లొంగకపోతే వాళ్లని బలి చేస్తారా..?' అని ఆయన దుయ్యబట్టారు. 'మీ స్వార్థం కోసం అధికారులని వేధిస్తారా..?' అని లక్ష్మణ్ ఘాటుగా విమర్శించారు. ఇంకా విచారణ పేరుతో సీనియర్ ఐఏఎస్ అధికారిని వేధించడం తగదని ఆయన హితవు పలికారు. ఒకవేళ తప్పుచేసి ఉంటే ఇన్నిరోజులు ఎందుకు మాట్లాడలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రులను ఆయన నిలదీశారు.

# విద్యానిధికి గెజిటెడ్ అధికారుల సంఘం విరాళం

- రూ.7.50 లక్షల చెక్కును కలెక్టర్ కు అందచేసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం



**మహబూబ్ నగర్, అక్టోబర్ 23 :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో విద్యా నిధికి 27 ప్రభుత్వ శాఖల అధికారులు నుండి సేకరించిన రూ.7.50 లక్షల విలువైన చెక్కును మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయికి అందజేశారు. అలాగే ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తన మొదటి నెల జీతం లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ కు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరిలో మంచి ఆలోచనతో ప్రారంభించిన మహబూబ్ నగర్ విద్యా నిధి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలువురిని ఆలోచింపజేస్తుంది అన్నారు. ఇప్పుడు రాష్ట్రం మొత్తం మన మహబూబ్ నగర్ వైపే చూస్తుందన్నారు. విద్యా నిధి వల్ల వచ్చే ప్రతి రూపాయి కూడా పేద విద్యార్థుల విద్య కోసం ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విద్యా నిధి కి వచ్చిన విరాళాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా డిజిటల్ లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా నియోజకవర్గంలో 25 డిజిటల్ లెర్నింగ్ సెంటర్లు ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల ఉంది కాబట్టి, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో, మా అందరి కృషి తోటి మూడు ఇంజనీరింగ్ కళాశాలలను మహబూబ్ నగర్ కు తీసుకు వచ్చామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి శతశాతం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, 32 మంది విద్యా వాలంటీర్లు ను నియమించి వారి ద్వారా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ లోని మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎప్సెట్, నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం శిక్షణ ఏర్పాటు చేశామని గత సంవత్సరం అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఆయన చెప్పారు. పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు పాలిటిక్నిక్ ఎంట్రెన్స్ టెస్ట్ కు శిక్షణ ఇప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా నిధికి విరాళాలు ఇచ్చిన టిజివో ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. టి.జి.ఓ ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ టి.జి.ఓ తరపున తమ వంతుగా మంచి సంకల్పం తో శాసన సభ్యులు విద్య అభివృద్ధికి ఏర్పాటు చేసిన విద్యానిధికి తమ వంతుగా 7,50,000 రూ.ల చెక్కును అంద చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, టి.జి.ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల రామకృష్ణ గౌడ్, ఉన్నారు.

# మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 23 (మనసులో మాట):** జిల్లాలో గల బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజార గ్రామంలో సమీకృత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆర్థికాభివృద్ధి దిశగా వ్యవసాయ ఆధారిత అనుబంధ రంగాలను సమీకరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రైతులు కూరగాయల సాగుతో పాటు బంతిపువ్వులు, కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం మరియు మేకల పెంపకం వంటి పలు రంగాలను ఒకే ఆవరణలో నిర్వహించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణం సమీకృత వ్యవసాయం యొక్క ప్రాతినిధ్య మోడల్‌గా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్‌ను ప్రతి మండలంలో అమలు చేయాలన్న లక్ష్యంతో మొరంపల్లి బంజార గ్రామంలో ప్రారంభించినట్లు కలెక్టర్ వివరించారు. నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రతి షెడ్‌లో చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం వంటి రంగాలను సమన్వయంగా అభివృద్ధి చేయడంతో పాటు షెడ్డు పరిసరాల్లో కూరగాయలు, పూలు సాగు చేసి రైతులు మరింత లాభదాయకమైన ఆదాయాన్ని పొందగలరని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలుగు చేతపట్టి షెడ్ నిర్మాణానికి గుంతను తవ్వి పనులను ప్రారంభించారు. అనంతరం మోడల్ ఫామ్‌లో ఇప్పటికే సాగులో ఉన్న కూరగాయలు, బంతిపువ్వుల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సమీకృత వ్యవసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని, ముఖ్యంగా యువ రైతులు ఈ పద్ధతులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి మోడల్ ఫామ్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వీటి గురించి అవగాహన పొంది, తమ గ్రామాల్లో కూడా ఈ విధానాలను అమలు చేయడం ద్వారా ఆదాయ వనరులను విస్తరించగలరని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం అవసరమైన అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డీ.ఏ ఈసీ రాజు, ఏపీఓ వెంకయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ, ఐకెపి ఏపీఎం, పంచాయతీ సెక్రటరీ, టెక్నికల్ అసిస్టెంట్, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజులలో దరఖాస్తులను పరిష్కరించాలి

**ఖమ్మం, అక్టోబర్ 23(మనసులో మాట):** పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదా బైనామా, భూ భారతి, సెక్షన్ 22 ఏ1, భూ సేకరణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, మీసేవ సర్టిఫికెట్లు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వంటి వివిధ అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ శాఖ పని తీరు ఆధారంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, రోజు వారి వ్యవహారాలలో పౌరులతో నేరుగా మనకు సంబంధాలు ఉంటాయని అన్నారు. రాబోయే 15 రోజులలో స్పష్టమైన మార్పు కనిపించాలని స్పష్టం చేశారు.

# ఖరీఫ్ నాటికి సీతారామ పాలేరు పూర్తి చేయాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, అక్టోబర్23 (మనసులో మాట):** వచ్చే ఖరీఫ్ సీజన్ కు సారునీరు అందించే విధంగా ప్రణాళికతో సీతారామ పాలేరు కెనాల్ టన్నెల్ పనులు పూర్తి చేయాలని జిల్లా అన్నారు. కలెక్టర్, తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు, దమ్మాయిగూడెం లలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ లోని పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2026 ఖరీఫ్ నాటికి గోదావరి, మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగించుకునే విధంగా చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 8.2 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24 మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన టన్నెల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా పోచారం వద్ద పెండింగ్ ఉన్న భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల తహసీల్దారు విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నేరేడ్మెట్ లో ధూమ్.. ధామ్ గా సదర్ మేళా



**నేరేడ్మెట్, అక్టోబర్ 23 (మనసులో మాట):** డప్పు చప్పుళ్ళు, డిజె సౌండ్లు రంగు రంగుల విద్యుత్ దీపాలు వెలుగుల్లో నేరేడ్మెట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. నేరేడ్మెట్ యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదర్ మేళాకు దున్నరాజాలను చూసేందుకు ప్రజలు తరలివచ్చారు. ఈ సదర్ మేళాకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ళు దున్నరాజాల విన్యాసాలు యాదవుల కేరింతల మధ్య సదర్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. అనంతరం వినాయక్ నగర్ లో జరుగుతున్న సదరు ఉత్సవాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రకృతి, పశువులు,ఇతర జీవరాశులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రాంత ప్రజలదన్నారు. సదర్ వేడుకలు యాదవుల ఐక్యతకు ప్రతీకని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంగం నాయకులు మండల రాధా, కుట్టి శ్రీనివాస్ యాదవ్, గొట్ల వెంకటేష్ యాదవ్, సుందర్ యాదవ్, జనిగ అశోక్ యాదవ్ మరియు ఇతర యాదవ సంఘం నాయకులుతదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి గోల్డ్ మెడల్ అందుకోవడం స్కూల్ కి గర్వకారణం



**వెల్దుర్తి, అక్టోబర్ 23 (మనసులో మాట):**వెల్దుర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ యందు ముంబై వారు సెప్టెంబర్ నెలలో నిర్వహించిన, జాతీయస్థాయి రంగోత్సవ సెలబ్రేషన్ ఆర్ట్ కాంపిటేషన్ యందు 18 గోల్డ్ మెడల్ సాధించిటం వెల్దుర్తి మండల జిల్లా పరిషత్ హై స్కూల్ కి గర్వ కారణమని స్కూల్ హెచ్ ఎం విక్రమ్ రెడ్డి తెలిపారు. అలాగే పది వెండి పతకాలు, పది కాంస్య పతకాలు సాధించారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు విక్రమ్ రెడ్డి, సాంబయ్యలు తెలియజేశారు. పతకాలు సాధించిన విద్యార్థులతో పాటు వీరిని తీర్చిదిద్దిన అధ్యాపకురాలు జయసుధను ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటస్వామి, నరసింహారెడ్డి,రాము, చార్లెస్, పద్మజ, శైలజ, నవనీత, అమూల్య మరియు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విష్ణు కెమికల్స్ కాలుష్యంతో ఇబ్బందులు

## తక్షణ చర్య కోరుతున్న కిష్టయ్యపల్లి ప్రజలు



**పటాన్ చెరు, జిన్నారం, అక్టోబర్ 23 (మనసులో మాట):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని గ్రామానికి సమీపంలో ఉన్న ఐడిఏ గడ్డపోతారం ప్రాంతంలోని విష్ణు కెమికల్స్ ఫ్యాక్టరీ నుండి గత కొన్ని రోజులుగా విపరీతమైన విషవాయువును నల్లటి బూడిదను గాలిలోకి వదిలేస్తున్నారని కిష్టయ్యపల్లి గ్రామ ప్రజలు గురువారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బూడిద ధూళి గ్రామం మొత్తం వ్యాపించి వాయువులతో కలిసి ఊపిరి తీసుకోవడమే కష్టంగా మారిందని, చిన్న పిల్లలతో పాటు వృద్ధులు కూడా శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ పక్కనుండి వెళ్లే రహదారి మీద ప్రయాణించే వారికి కూడా కళ్ళలో బూడిద పడటంతో కంటి ఎర్రదనం, మంట వంటి సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక వైద్యులు కూడా ఈ కాలుష్య ప్రభావం వల్ల ఏ వ్యాధులు వస్తున్నాయో అంచనా వేయలేని స్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో గ్రామ ప్రజలు ఆరోగ్య భయాందోళనతో ఊరు విడిచి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటూ, విష్ణు కెమికల్స్ ఫ్యాక్టరీపై తక్షణమే చర్యలు తీసుకుని కాలుష్య నియంత్రణ చర్యలు అమలు చేయాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణ అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. కార్యక్రమంలో కిష్టాయపల్లి, గడ్డపోతారం పాల్గొన్నారు.



# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

- 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి.
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం



**హైదరాబాద్, అక్టోబర్ 23 (మనసులో మాట):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ శానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు."కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైం.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లా. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముం. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగిం. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదు-ర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్.కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్.జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో గెలిస్తే.. స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని చెప్పారు.

# గ్రాండ్‌పేరెంట్స్ పాదపూజ

- విలువల పండుగగా మారిన ఆరోగ్య పాఠశాల
- జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 23 (మనసులో మాట):** వయోవృద్ధులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, పిల్లలు వారి పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. గురువారం ఇచ్చోడ మండలం బోరిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమంలో భాగంగా హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ, వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్రాండ్‌పేరెంట్స్ డే" పాదపూజ కార్యక్రమం కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి అమ్మమ్మ, తాతయ్యలకు పాదపూజ చేశారు. పూలు సమర్పించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థుల యోగా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "గ్రాండ్‌పేరెంట్స్ మన కుటుంబాల మూలస్థంభాలని, వారు సృష్టించిన విలువలే నేటి తరానికి మార్గదర్శనం అన్నారు. వయ-స్సు పెరిగినా వారి అనుభవం, ఆలోచనలు ఎప్పటికీ సమాజానికి దారి చూపిస్తాయని, యువతరం పెద్దల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. తరతరాల మధ్య బంధాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలు సమాజంలో విలువల పరిరక్షణకు దోహదం చేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధులు అనుభవజ్ఞులు, వారి సూచనలు, సలహాలు యువతకు మార్గదర్శకమని చెప్పారు. విద్యార్థులు పెద్దలను గౌరవించి, వారి జీవిత అనుభవాలను పాఠాలుగా తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్, వయోవృద్ధులను, అధికారులను శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, వృద్ధులతో కలిసి కలెక్టర్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అంతకుముందు పాఠశాలలో వయోవృద్ధుల సంక్షేమం, సేవలు, సమస్యల పరిష్కారం పై హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. వృద్ధుల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వృద్ధుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా సమాజం వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి మిల్కా, వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షులు దేవిదాస్ దేశ్ పాండే, ఉపాధ్యక్షులు ఎం గంగాధర్, సెక్రెటరీ రాం కులకర్ణి, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ విఫలం

- బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లు నేటికీ మరమ్మతుకు నోచుకోలేదు.
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**రాయపోల్, అక్టోబర్ 23 (మనసులో మాట):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన దుబ్బాక నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లను కూడా మరమ్మతు చేపట్టలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప, కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదన్నారు.రాయపోల్ మండలంలో రోడ్లు చాలా అద్వానంగా, గుంతల మయమై ఉన్నాయని మంత్రులకు, ముఖ్యమంత్రికి ఎన్నోసార్లు రోడ్లు మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని మొరపెట్టుకున్న నిధులు మంజూరు చేయడం లేదన్నారు. అహ్మద్ నగర్ నుంచి నాచారం వరకు రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిని గుంతల మాయమైందన్నారు. ఈ రోడ్డు గుండా ప్రయాణించిన వాహనదారులు ఎన్నో ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలను సైతం కోల్పోయారాన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలోనే ఉందన్నారు. ముఖ్యంగా దుబ్బాక నియోజకవర్గంలో రోడ్ల సమస్యలపై అసెంబ్లీలో పలుమార్లు ప్రస్తావించినా కానీ సంబంధిత రవాణా శాఖ మంత్రి కానీ ప్రభుత్వం గానీ స్పందించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణాలకు, మరమ్మతులకు నిధులు మంజూరు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని రద్దు చేసిందన్నారు. నియోజకవర్గంలో మంజూరైన రోడ్ల మరమ్మతులకు వెంటనే నిధులు విడుదల చేసి పనులు చేపట్టకపోతే నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల బాధిత కుటుంబాలు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతకుముందు అహ్మద్ నగర్ నుంచి నాచారం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి, బిజెపి నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు మున్నా, మాజీ సర్పంచులు ప్రవీణ్, యాదవ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరం



**కరీంనగర్, అక్టోబర్ 23 (మనసులో మాట):** కరీంనగర్ జిల్లా మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని డైస్ లో గురువారం రోజు 18 సంవత్సరాల లోపు పిల్లలందరికీ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి అపోలో హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత గుండె జబ్బుల వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. ఈ శిబిరానికి కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల నుండి ఆర్ బి ఎస్ కె టీముల ద్వారా 76 మంది పిల్లలు హాజరు అయ్యారని ఇందులో 29 మంది పిల్లలకు గుండె శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారని వారికి అపోలో హాస్పిటల్ హైదరాబాదులో ఉచితంగా గుండె శస్త్ర చికిత్స నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ వైద్య శిబిరం శుక్రవారం కూడా కరీంనగర్ మాత శిశు ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని, అందుకు ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 80 మంది పిల్లలు వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు జిల్లా పోషకాహారం నరావాసకేంద్రాన్ని, ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ని సందర్శించి అక్కడికి వచ్చిన చికిత్సకు వచ్చిన పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు.పలు రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిద, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రాజగోపాల్ రావు, జి జి హెచ్ సూపరెంటెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీన, డిపిఓ స్వామి, డైస్ పీడియాట్రిషన్ డాక్టర్ పవిత రెడ్డి, మేనేజర్ జ్యోతి మరియు అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అమూల్ గుప్త పీడియాట్రిక్-కార్డియాలజిస్ట్, డాక్టర్ సునీల్ కుమార్ సేన్ సిటి-సర్జన్ మరియు వారి బృందము డైస్ స్టాప్, ఆర్ బి ఎస్ కే మొబైల్ హెల్త్ టీమ్స్ స్టాప్,పాల్గొన్నారు.

# సిరీస్ కోల్పోయిన టీమిండియా

## భారత్‌పై ఆస్ట్రేలియా విజయం
## సిరీస్ వశం చేసుకున్న ఆసీస్
## ఆదుకున్న రోహిత్, అయ్యర్!
## మరోసారి విఫలమైన కోహ్లి



ఆస్ట్రేలియా పర్యటనలో భారత్?కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్?లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్?ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో? 1 వికెట్ పడగొట్టాడు. తాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్?ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్? మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్?లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్?కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ మ్యాచ్?లనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు చేసిన సూచనలు పట్టించుకోకుండా సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగిన గంభీర్ తగిన మూల్యం చెల్లించుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసిస్తే.. భారత స్పిన్ ఆల్‌రౌండర్లు మూడు వికెట్లు మాత్రమే పడగొట్టారు. కుల్దీప్ యాదవ్ ఉండి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోయాడు. ఇది కూడా భారత ఓటమికి కారణమైంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. విరాట్ కోహ్లీ(0) మరోసారి తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసి గెలుపొందింది. మాథ్యూ షార్ట్(78 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 74), కూపర్ కన్నోల్లీ(51 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వరుసగా రెండు పరాజయాలు ఎదుర్కోవడంతో పాటు తొలి సిరీస్‌ను కోల్పోయాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా 265 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది.ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన బ్యాటింగ్‌తో చెలరేగాడు. హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని జంపా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి(8) నిరాశపర్చగా.. అర్ష్‌దీప్ సింగ్ సాయంతో హర్షిత్ రాణా జట్టు స్కోర్‌ను 250 ధాటించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించాడు.మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డే సిరీస్‌లో భారత్ 264 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో భయంకరంగా కనిపించింది, ముఖ్యంగా ఈ పర్యటనకు చాలా విరామం తర్వాత రోహిత్ శర్మ మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాడు. రాణించాల్సిన విరాట్ కోహ్లీ, గిల్ ఫెయిల్ అయినా రోహిత్ శర్మ-శ్రేయస్ అయ్యర్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచిన తర్వాత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే స్కోరు బోర్డుపై పరుగులు లేవని కెప్టెన్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ పరుగులు చేయకుండానే వెనుదగిరిగాడు. కానీ రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. స్థిరమైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు, శ్రేయస్ 77 బంతుల్లో 61 పరుగులు చేశారు. అయితే వారు ఔటైన తర్వాత, వికెట్లు చాలా త్వరత్వరగా పడిపోయాయి. డెత్ ఓవర్లలో హర్షిత్ రాణా,అక్షర్ పటేల్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 264 పరుగులకు చేర్చారు. రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకోవాలనే కసి భారత బౌలర్లలో ఏ కోశాన కనిపించలేదు. ప్రారంభం నుంచి బ్యాటర్లను నియంత్రించలేకపోయారు. ఆఖరులో సత్తా చాటినా కానీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలా రెండేసి వికెట్లు తీయగా.. తెలంగాణ పోరడు మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌ను కోల్పోయిన భారత్‌ను సిరీస్‌ను కూడా చేజార్చుకుంది. ఎల్లుండి జరగనున్న మూడో వన్డేలో విజయం సాధిస్తే పరువు నిలబెట్టుకున్నట్టు ఉంటుంది. మరి టీమిండయా ఏం చేస్తుందో వేచి చూడాలి.

## కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమి
### టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా వైఫల్యం కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టీమిండియా ఓటమిపాలైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆసీస్ 2 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. అయితే కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమిపాలయ్యామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. మ్యాచ్ అనంతరం అధికార బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. టాస్ ఓడిపోవడం పెద్దగా ప్రభావం చూపలేదన్నాడు.మేం పోరాడే లక్ష్యాన్నే నమోదు చేశాం. కానీ కీలక క్యాచ్‌లు వదిలేస్తే ఎంత పెద్ద లక్ష్యం ఉన్నా కాపాడుకోలేం. తొలి మ్యాచ్‌లో టాస్ గెలవడం కీలకం. కానీ ఈ మ్యాచ్‌లో టాస్ అంత కీలకం కాదు. ఎందుకంటే ఇరు జట్లు 50 ఓవర్లు ఆడాయి. 15-20 ఓవర్ల తర్వాత వికెట్ సెటిల్ అయ్యింది. రోహిత్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. సుదీర్ఘ విరామం తర్వాత వచ్చి ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం అంత సులువు కాదు. మ్యాచ్ ఆరంభంలో పిచ్ బ్యాటింగ్‌కు సవాలుగా ఉంది. కానీ రోహిత్ అద్భుతంగా ఆడాడు. నా అభిప్రాయం ప్రకారం అతను పెద్ద ఇన్నింగ్స్‌ను చేజార్చుకున్నాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో టీమిండియా మూడు కీలక క్యాచ్‌లు నేలపాలు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో 24 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మాథ్యూ షార్ట్ ఇచ్చిన క్యాచ్‌ను అక్షర్ పటేల్ నేలపాలు చేశాడు. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో సిరాజ్ క్యాచ్ నేలపాలు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను నితీష్ కుమార్ రెడ్డి వదిలేసాడు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఫలితం మరోలా ఉండేది. రెండు అవకాశాలతో మాథ్యూ షార్ట్ చెలరేగాడు. 74 పరుగులతో భారత్ పతనాన్ని శాసించాడు.



## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ!



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టుపై 1000లి పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ తర్వాత విరాట్ కోహ్లీ(802), సచిన్ టెండూల్కర్ (740), మహేంద్ర సింగ్ ధోనీ(684), శిఖర్ ధావన్(517) ఉన్నారు. కాగా రోహిత్ ఇప్పటి వరకు 275 వన్డేల్లో 11,184లి పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలతో పాటు 59 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 264. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఒకే ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(9)తో పాటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(0) వెనుదిరిగాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న కండిషన్స్‌పై ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తడబడ్డారు. ఆచితూచి ఆసీస్ బౌలర్లను ఎదుర్కొన్నారు. 7వ ఓవర్ తొలి బంతికి శుభ్‌మన్ గిల్(9)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన గ్జేవియర్ బార్ట్‌లెట్.. ఐదో బంతికి విరాట్ కోహ్లీని వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో 17 పరుగులకే టీమిండియా రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 118 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఇక తన 17 ఏళ్ల వన్డే క్రికెట్‌లోనే విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం ఇదే తొలిసారి. సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ కోహ్లీ డకౌట్ అయిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో క్యాచ్ ఔట్ అయిన కోహ్లీ.. తాజా మ్యాచ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు.

## విరాట్ ఖాతాలోకి చెత్త రికార్డ్




ఆస్ట్రేలియా సిరీస్‌లో భారీ అంచనాల నడుమ రీ ఎంట్రీ ఇచ్చిన టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి విఫలమయ్యాడు. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 17 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో విరాట్ తన సుదీర్ఘ కెరీర్?లో అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అదేంటంటే ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన విరాట్ పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఫెయిల్ అయ్యాడు. ఆ మ్యాచ్‌లో 8 బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే ఔట్ అయ్యాడు. ఇక రెండో వన్డేలోనైనా ఆకట్టుకుంటాడని అందరూ ఆశించారు. కానీ ఆడిలైడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో విరాట్ నిరాశ పర్చాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9) స్వల్ప స్కోరుకే వెనుదిరగడంతో, జట్టు స్కోర్ 17 పరుగుల వద్ద బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆసీస్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్ వేసిన ఆరో ఓవర్లోనే భారత్?కు రెండు షాక్‌లు తగిలాయి. తొలి బంతికి గిల్ ఔట్ కాగా, ఆరో బాల్‌కు విరాట్ పెవిలియన్‌కు చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన నిమిషాల్లోనే కోహ్లీ ఔట్ అయ్యాడు. జేవియర్ వేసిన ఆరో ఓవర్ ఐదో బంతికి విరాట్ పరుగులేమీ చేయకుండానే ూదీఔగా విరాట్ ఔట్ అయ్యాడు. దీంతో అభిమానులు మరోసారి నిరాశ చెందారు. కాగా, విరాట్ 2008లో అరంగేట్రం చేశాడు. 17ఏళ్ల కెరీర్‌లో ఇప్పటిదాకా 304 వన్డే మ్యాచ్‌ల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సుదీర్ఘ వన్డే కెరీర్‌లో వరుసగా డకౌట్ అవ్వడం మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇంతకుముందు 2021లో అహ్మదాబాద్?లో జరిగిన టెస్టులో, ు20లో విరాట్ వరుసగా రెండుసార్లు డకౌట్‌గా నిలిచాడు. అయితే ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో డకౌట్ అవ్వడం ఇది విరాట్‌కు రెండోసారి. ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్‌కు ఇది 40వ డకౌట్. ఈ లిస్ట్‌లో భారత మాజీ బౌలర్ జహీర్ ఖాన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు అన్ని ఫార్మాట్లలో కలిపి 43సార్లు డకౌట్ అయ్యాడు.ఆస్ట్రేలియాలో అడిలైడ్ మైదానం విరాట్?కు అచ్చొచ్చిన గ్రౌండ్. ఈ గ్రౌండ్‌లో కోహ్లీ ఇప్పటిదాకా అత్యంత విజయవంతమైన విదేశీ బ్యాటర్‌గా ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ అడిలైడ్?లో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉండడం విశేషం. కానీ, ఈ మ్యాచ్‌తో అడిలైడ్ గ్రౌండ్?లో తొలి డకౌట్ నమోదు చేశాడు.



## శతక్కొట్టిన స్మృతి మంధాన, ప్రతికా రావల్

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు దుమ్మురేపారు. ఓపెనర్లు ప్రతికా రావల్(134 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 122), స్మృతి మంధాన(95 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 109) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి 48 ఓవర్లలో 2 వికెట్లకు 329 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్(51 బంతుల్లో 10 ఫోర్లతో 69 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించింది. న్యూజిలాండ్ బౌలర్లలో అమెలియా కేర్, సుజీ బేట్స్ చెరో వికెట్ తీసారు. సెమీ ఫైనల్ చేరాలంటే తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు దుమ్మురేపారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతికా రావల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. 49 బంతుల్లో స్మృతి మంధాన హాఫ్ సెంచరీ సాధించగా.. ప్రతికా రావల్ 75 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకుంది. అనంతరం మరింత ధాటిగా ఆడిన జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా మంధాన భారీ సిక్సర్లతో విరుచుకుపడింది. 88 బంతుల్లో మంధాన శతకం సాధించగా.. ప్రతికా రావల్ 122 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. తొలి వికెట్‌కు 212 పరుగులు జోడించిన అనంతరం మంధానను సుజీ బేట్స్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చింది. క్రీజులోకి వచ్చిన జెమీమా కూడా నిలకడగా ఆడగా.. ప్రతికా రావల్‌ను అమెలియా కేర్ ఔట్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 76 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి జెమీమా చెలరేగింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్‌కమ్



టాలీవుడ్ దర్శకుడు మారుతి–గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రాజాసాబ్. హార్రర్ కామెడీ జోనర్‌లో పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజాసాబ్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. కారు రూఫ్‌టాప్‌పై స్టైలిష్‌గా కూర్చున్న రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్ కమ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇప్పటికే రాజాసాబ్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా.. కామెడీ, లవ్, రొమాన్స్, హార్రర్ లాంటి ఎలిమెంట్స్‌తో మారుతి మార్క్ కామెడీ టచ్‌తో సినిమా ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. మేకర్స్ చాలా రోజుల క్రితం రాజాసాబ్ గ్లింప్స్ లాంచ్ చేశారని తెలిసిందే. గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

## బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్ అందాల ఆరబోత


ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయ మైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.





## గ్రీన్ శారీలో మెహరీన్ మెరుపులు

టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయి-ఏపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆపర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



## రాశీఖన్నా భర్త ఏడాదికి ఎంత సంపాదిస్తాడో తెలుసా?

తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాశీ ఖన్నా. తెలుగులో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాశీ.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఢిల్లీకి చెందిన ఈ అమ్మడు.. చిన్నప్పటి నుంచి ఆఫీసర్ కావాలనుకుంది. అందుకే చదువుల్లో ముందుండేది. అయితే అనుకోకుండా సినీరంగం వైపు అడుగులు వేసింది. మొదట్లో చిన్న చిన్న ప్రకటనలు చేసిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. 2013లో మద్రాస్ కేఫ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళంలో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్ మారిపోయింది. జిల్, మనం, జోరు, శివమ్, బెంగాల్ టైగర్, సుప్రీమ్, జై లవ కుశ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా వరుస సినిమాలతో దక్షిణాదిలో చక్రం తిప్పిన ఈ బ్యూటీ.. ఇప్పుడు హిందీ సినిమాలపై ఫోకస్ పెట్టింది. కొన్నాళ్లుగా హిందీలో వరుస సినిమాల్లో నటిస్తుంది. చాలా కాలం తర్వాత ఇటీవలే తెలుసు కదా సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. దీపావళి పండగ సందర్భంగా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా బుల్లితెరపై ఓ షోలో పాల్గొన్న రాశీ ఖన్నా.. తనకు కాబోయే భర్త గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తెలుసు కదా సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ షోలో శ్రీనిధి శెట్టితో కలిసి పాల్గొంది రాశీ ఖన్నా. ఈ క్రమంలోనే మీకు కాబోయే భర్త ఎలా ఉండాలి ? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అని అడగ్గా.. ఇద్దరు హీరోయిన్స్ బోర్డు పై రాసి చూపించారు. ఇందులో రాశీ తన కాబోయే భర్త గురించి రాసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. తన కాబోయే భర్త వయసు 35 నుంచి 38 ఏళ్ల మధ్య ఉండాలని.. హైట్ 5 అడుగుల 9 అంగుళాల నుంచి 6 అడుగుల 3 అంగుళాల మధ్య ఉండాలని రాసింది. అలాగే బరువు 85 కేజీలు ఉండాలని..ఆస్తులు పెద్దగా ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది. యాక్టర్ కానీ, డాక్టర్ గానీ అయితే ఓకే అని.. ముఖ్యంగా ఏడాదికి కోటి రూపాయల శాలరీ ఉండాలని చెప్పడంతో అందరూ షాకయ్యారు. ప్రస్తుతం రాశీ రాసిన కామెంట్స్ చక్కర్లు కొడుతున్నాయి.



## రెడ్‌కలర్ డ్రెస్‌లో మెరిసిన శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమా హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సంద%ఇ% తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా సినిమాలు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా సినిమాలు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 సినిమాలో కిసక్కీ డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

